




సమాజ హితం – మా అభిమతం

www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

RNI NO. TEL TEL/2023/89778








రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 184, పేజీలు : 12, వెల రూ. 5/- బుధవారం -26 - ఆగష్టు - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD
CHITTOOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA


## సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తాం

కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ
భేటీలో ఎవరి వాదన వారిదే
అక్టోబరు 31 వరకు అవసరమైన
47 టీఎంసీలు కేటాయించాలన్న ఏపీ ఈఎన్‌సీ
అంతే స్థాయిలో తమకూ కేటాయించాలన్న తెలంగాణ ఈఎన్‌సీ
దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం
మళ్లీ సెప్టెంబరు 4న చర్చించాలని నిర్ణయం మిగతా 2 లో



ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ..


## కులగణనపై కీలక సూచన

### కులగణన విధానంపై ఖర్గే, రాహుల్ అభ్యంతరం



- ప్రధాని మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ
- ఓపెన్ ఎండెడ్ విధానంతో కులాల వివరాలు తప్పుగా నమోదయ్యే ప్రమాదం
- కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని డిమాండ్
- తెలంగాణ, బిహార్ సర్వేల తరహాలో జాబితా రూపొందించాలని సూచన

ఢిల్లీ: కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ మిగతా 2 లో




## ట్రాఫిక్ చలాన్లకు కొత్త విధానం.. ఫాస్టాగ్ ఖాతా నుంచి నేరుగా వసూలుకు ప్లాన్

- ట్రాఫిక్ చలాన్లను ఫాస్టాగ్ నుంచి నేరుగా కట్ చేసే ప్రతిపాదన
- ఈ ఆలోచనపై హెచ్‌ఎండీఏతో చర్చిస్తున్నట్టు తెలిపిన పోలీసులు
- టెక్నాలజీతో ట్రాఫిక్ నిబంధనల అమలును పటిష్ఠం చేసేందుకు యోచన
- మెరుగైన ప్రజా రవాణా, పార్కింగ్ సౌకర్యాలు అవసరమని వెల్లడి

సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

## ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

### 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం

- ఎన్నికల్లో పోటీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలని తీర్మానం చేసే అవకాశం
- తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్న రేవంత్ ప్రభుత్వం
- నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని శాసనసభ్యులకు సూచన



హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల మిగతా 2 లో

## రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు.. ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు



- దేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్
- దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తున్నారని వ్యాఖ్య
- కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్య
- ఇకపై రేవంత్ ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వెల్లడి

## ఏపీ, కర్ణాటక కలిసి పనిచేసి దక్షిణ భారత్‌ను అభివృద్ధి చేయాలి



- కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్లారిలో లోకేశ్ భావోద్వేగం
- బళ్లారిలో మంత్రి నారా లోకేశ్ కు ఘన స్వాగతం
- కష్టకాలంలో అండగా నిలిచారంటూ బళ్లారి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్
- ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి సంక్షేమమే టీడీపీ ధ్యేయం అని స్పష్టీకరణ
- అన్న క్యాంటీన్, ఎన్టీఆర్ సర్కిల్ ఏర్పాటుపై స్థానిక తెలుగు ప్రజలకు అభినందనలు మిగతా 2 లో

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం

### పోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదు

- ★ స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావు
- ★ క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయం
- ★ కుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపు
- ★ పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్య



అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం మిగతా 2 లో

## 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది



- తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్
- తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి

అమరావతి: రాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు

## 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం

### ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- ★ 30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
- ★ నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
- ★ పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ



అమరావతి: ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. మిగతా 2 లో

## అమెరికా చదువుపై భారత విద్యార్థుల్లో తగ్గుతున్న ఆసక్తి



అమెరికాలో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులకు భారత విద్యార్థుల విముఖత
గత ఏడాదితో పోలిస్తే 15 శాతం తగ్గిన దరఖాస్తులు
ట్రంప్ ప్రభుత్వ కఠిన వలస విధానాలే ప్రధాన కారణం
చదువు తర్వాత ఉద్యోగ మిగతా 2 లో

సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది...

## మనం చెక్ పెట్టకపోతే ఎలా?

### ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి... అంతా ఇన్‌స్టాగ్రామ్‌లో నడుస్తోంది

- సాంకేతికతను ఉపయోగించుకోకపోతే అవుట్‌డేట్ అవుతారు
- రూ.100 కోట్లకు ఎకరం అమ్మి సంకలు గుద్దుకున్నారు... నేను రూ.260 కోట్లకు అమ్మా



హైదరాబాద్: ఇది జెన్‌జీ యుగమని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టుకుని వినియోగించుకోకపోతే కాలం చెల్లినవారవుతారని (అవుట్‌డేట్) ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 'సోషల్ మీడియా విస్తృతంగా వ్యాపిస్తోంది. ఫేస్‌బుక్, ట్విట్టర్‌లు పాతవైపోయాయి. ఇప్పుడు యువత ఇన్‌స్టాగ్రాంలో హల్‌చల్ చేస్తోంది. మనం కూడా ఆ బాట పట్టాలి. ఇన్‌స్టాగ్రాం ఖాతాలు తెరిచి ప్రభుత్వ, పార్టీ కార్యక్రమాలను ప్రచారం చేయాలి' అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మిగతా 2 లో

# 30 ఏళ్ల సంకల్పం సాకారం.. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం

మొదటి పేజి తరువాయి

ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ చారిత్రక ఘట్టానికి మార్కాపురం జిల్లా వేదిక కానుందని, ఈ సందర్భంగా నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల కృష్ణా జలాలను విడుదల చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందిస్తున్నామని తెలిపారు. మూడు దశాబ్దాల క్రితం తాను తీసుకున్న సంకల్పం నేడు సాకారమైందని, తీవ్ర కరవు ప్రాంతమైన ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాల్లో ఇది గొప్ప మార్పు తీసుకువస్తుందని అన్నారు. ఈ మేరకు 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన నాటి ఫొటోను ప్రస్తుత ట్వీట్‌కు జత చేశారు. ఈ ప్రాజెక్టుతో తరతరాలుగా కరవుతో పోరాడుతున్న ప్రజలకు శాశ్వత ఉపశమనం



కలుగుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఫేజ్-1తో 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 పూర్తయితే మరో 3.28 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని వివరించారు. కేవలం సాగునీరే కాకుండా, ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి, పశ్చిమ ప్రకాశం ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని భరోసా ఇచ్చారు. "దుర్భిక్ష ప్రాంతమైన మార్కాపురానికి వెలిగొండ ఒక వెలుగుల దండ అవుతుంది" అని ఆయన అభివర్ణించారు. ప్రాజెక్టుతో పాటు ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్లతో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. బెంగళూరు-అమరావతి హైవే, రామాయపట్నం పోర్టులతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి కొత్త ద్వారాలు తెరుస్తామని చెప్పారు. "ప్రతి రైతు పొలానికి నీరు, ప్రతి యువకుడికి ఉపాధి, ప్రతి కుటుంబానికి భరోసా... ఇదే 'సీబీఎన్ అనే నేను' సంకల్పం" అని చంద్రబాబు తన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ 'నేను...' అనే స్ఫూర్తితో పనిచేసి జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# సోషల్ మీడియాను బీఆర్ఎస్ బాగా ఉపయోగిస్తోంది... మనం చెక్ పెట్టకపోతే ఎలా?

మొదటి పేజి తరువాయి

అని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. రేవంత్ సోమవారం విలేకరుల సమావేశం అనంతరం కాసేపు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాను బీఆర్ఎస్ విస్తృతంగా వినియోగిస్తోందని, దీనికి చెక్ పెట్టేలా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పనిచేయాలన్నారు. 'నాడు ఎకరం రూ.100 కోట్లకు అమ్మితేనే సంకలు గుద్దుకున్నారు. కానీ నేను ఎకరం రూ.260 కోట్లకు అమ్మా. రాష్ట్రంలో రియల్ఎస్టేట్ రంగం ఊపందుకుంటోంది. ఇటీవలి కాలంలో రియల్ కార్యకలాపాలు 18 శాతం పెరిగాయని నివేదికలు చెపుతున్నాయి. ఇవేవీ సోషల్‌మీడియాలో కనిపించవు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ కోసం స్మార్ట్ కార్డులు తెచ్చాం.

కానీ సంగారెడ్డిలో పంపిణీ చేసిన ఆ ఒక్క రోజే ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత అందరూ మర్చిపోయారు' అని చెప్పారు. ఎమ్మెల్యేలందరూ వారి కార్యక్రమాలతోపాటు రాష్ట్ర పార్టీ, ఏఐసీసీ కార్యక్రమాలను కూడా సోషల్ మీడియాలో పెట్టాలని, ఇందుకోసం ఎమ్మెల్యేల దగ్గర పనిచేసే సిబ్బందికి ఐ అండ్ పీఆర్ శాఖతో ఓరియంటేషన్ క్లాస్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జూబ్లీహిల్స్





ఎన్నికల సందర్భంగా మనందరం కలిసి పనిచేసినట్లే వచ్చే ఎన్నికల్లో కూడా పనిచేస్తే 100కు పైగా సీట్లు గెలుస్తామన్నారు. అలాగే, 22ఏ భూముల గురించి ఎవరూ మాట్లాడొద్దని. ఇది మన హయాంలోనే వచ్?చంది కాదని, ఈ సమస్య బీఆర్ఎస్ హయాంలో కూడా ఉందని చెప్పారు. ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలందరూ వివాదాల జోలికి వెళ్లకుండా నియోజకవర్గాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ సూచించారు. తమ తమ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న నిధులను గ్రీన్ చానల్ ద్వారా విడుదల చేస్తామని, వెంటనే ఆ పనుల మీద దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే నెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తామని, కార్యక్రమ నిర్వహణకు సంబంధించి విప్‌లు సభ్యులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.

ఏ ఒక్కరి కోసమో కాదు: భట్టి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ల పాటు అధికారం లేకపోతే ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నామో అందరికీ తెలుసునని డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యానించారు. అధికారం వచ్?చన తర్వాత కష్టపడుతున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, ఒకరిద్దరి ప్రయోజనాల కోసం పార్?టని, ప్రభుత్వాన్ని ఫణంగా పెట్టుకోలేమని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టేలా అందరూ పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## అమెరికా చదువుపై భారత విద్యార్థుల్లో తగ్గుతున్న ఆసక్తి

ఢిల్లీ: అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సులు చేసేందుకు భారతీయ విద్యార్థులు విముఖత చూపుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్యలో 15 శాతం తగ్గుదల నమోదైంది. 2024-25 విద్యా సంవత్సరంలో సుమారు 3.63 లక్షల మంది భారతీయ విద్యార్థులు అమెరికాలోని వివిధ యూజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశాలు పొందారు. అయితే, తదుపరి విద్యా సంవత్సరంలో ఈ సంఖ్య గణనీయంగా తగ్గింది. కేవలం భారతీయ విద్యార్థులే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య కూడా సుమారు 1.1 లక్షల మేర క్షీణించింది. అంచనాల ప్రకారం 11.69 లక్షలుగా ఉండాల్సిన ఈ సంఖ్య, ప్రస్తుతం 10.57 లక్షలకు పరిమితమైంది. భారత విద్యార్థుల్లో కనిపిస్తున్న ఈ విముఖతకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వ కఠిన వలస విధానాలే ప్రధాన కారణంగా విశ్లేషకులు భావిస్తున్నారు. వీసాల జారీలో కఠిన నిబంధనలు, సామూహిక అరెస్టులు, బహిష్కరణలు, సోషల్ మీడియా ఖాతాల పరిశీలన వంటి అంశాలు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దీనికి తోడు చదువు పూర్తయ్యాక ఉపాధి అవకాశాలపై నెలకొన్న అనిశ్చితి కూడా వారిని పునరాలోచనలో పడేస్తోంది. ఇదే తరుణంలో, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ హెచ్-1బీ వీసాపై విధించిన కొత్త రుసుములను సమర్థించారు. విదేశీ ఉద్యోగులపై ఆధారపడకుండా, అమెరికన్ కంపెనీలు స్థానికులకే శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని ఆయన వ్యాఖ్యానించారు.

## ట్రాఫిక్ చలాన్లకు కొత్త విధానం..

## ఫాస్టాగ్ ఖాతా నుంచి నేరుగా వసూలుకు ప్లాన్

హైదరాబాద్: హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి నుంచి జరిమానాలను నేరుగా వారి ఫాస్టాగ్ ఖాతా ద్వారా మినహాయించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సున్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. ఈ వినూత్న విధానం అమలు చేసే విషయమై హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్‌ఎండీఏ) అధికారులతో చర్చిస్తున్నామని, దీనిపై వారి నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉందని ఆయన తెలిపారు. ఇటీవల సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) 20వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో సున్‌ప్రీత్ సింగ్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "ప్రజలు, భాగస్వామ్యం, సాంకేతికత ద్వారా సురక్షితమైన రహదారుల నిర్మాణం" అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన ప్యానలిస్ట్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతికతను వినియోగించుకుని ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత పటిష్టం చేయడమే ఈ ప్రతిపాదన ప్రధాన ఉద్దేశమని వివరించారు. కేవలం జరిమానాలు విధించడం వల్ల మాత్రమే వాహనదారుల ప్రవర్తనలో శాశ్వత మార్పు రాకపోవచ్చని, బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహించడానికి టెక్నాలజీ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. గడిచిన రెండు దశాబ్దాల్లో హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు ప్రాణాంతక ప్రమాదాలు కూడా పెరిగాయని సున్‌ప్రీత్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి భద్రత విషయంలో ప్రభుత్వంతో పాటు పౌరులకూ సమాన బాధ్యత ఉంటుందన్నారు. మెరుగైన ప్రజా రవాణా వ్యవస్థ, లాస్ట్-మైల్ కనెక్టివిటీ, మల్టీ-లెవల్ పార్కింగ్ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని ఆయన సూచించారు. ప్రభుత్వ సంస్థలు, పోలీసులు, టెక్నాలజీ ప్రొవైడర్లు, పౌరుల మధ్య సమన్వయం, భాగస్వామ్యం పెరిగితేనే రహదారి భద్రత మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏపీ, కర్ణాటక కలిసి పనిచేస

## దక్షిణ భారత్‌ను అభివృద్ధి చేయాలి

### కష్టకాలంలో అండగా నిలిచారు: చంద్రబాబు అరెస్టును గుర్తు చేసుకుని బళ్లారిలో లోకేశ్ భావోద్వేగం

అమరావతి: చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేసిన సమయంలో బళ్లారి తెలుగు ప్రజలు ప్రదర్శించిన ధైర్యసాహసాలను జీవితాంతం గుర్తుంచుకుంటానని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో తమ కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన బళ్లారి తెలుగు వారి రుణం తీర్చుకుంటానని ఆయన ఉద్ఘాటించారు. బళ్లారి జిల్లా కుడితినిలో పర్యటించిన లోకేశ్‌కు స్థానిక తెలుగు ప్రజలు, యువత, టీడీపీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. భారీ గజమాలతో ఆయనను సత్కరించి, బాణసంచా కాలుస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బళ్లారిలో తెలుగు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ, 2023 సెప్టెంబర్‌లో చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేసిన సమయంలో తమ కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైందని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఆ క్లిష్ట పరిస్థితుల్లో బళ్లారి గడ్డపై మీరు చేపట్టిన నిరసన కార్యక్రమాలు మాకు కొండంత ధైర్యాన్ని ఇచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిలో నూతనోత్తేజాన్ని నింపాయి. ఆ పోరాట స్ఫూర్తిని ఎప్పటికీ మరువలేను, జీవితాంతం మీకు అండగా నిలుస్తాను" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారి సంక్షేమమే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, గతంలో ఉత్తరాఖండ్ విపత్తులో చిక్కుకున్న వారిని చంద్రబాబు స్వయంగా చొరవ తీసుకుని కాపాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటూ దక్షిణ భారతదేశ అభివృద్ధికి కృషి చేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు, ఎస్.ఎం. కృష్ణల మధ్య ఉన్న ఆరోగ్యకరమైన పోటీతత్వమే హైదరాబాద్, బెంగళూరు నగరాల శరవేగ అభివృద్ధికి మూలకారణమైందని ఆయన అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రుల సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, ఏపీ సీఎం చంద్రబాబు ఇరు రాష్ట్రాల మధ్య సహకారం, నదుల అనుసంధానం ఆవశ్యకతపై చర్చించారని తెలిపారు. దీనికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా సానుకూలంగా స్పందించారని వివరించారు. బళ్లారిలో తెలుగు ప్రజలు తమ సొంత నిధులతో 'అన్న క్యాంటీన్' నిర్వహించడం, ఎన్టీఆర్ సర్కిల్ కోసం జీవో సాధించడం పట్ల లోకేశ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బళ్లారి తెలుగు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారని, వారంతా ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు రాము, అనూప్ కుమార్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తాం

అమరావతి: ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు నీటి కేటాయింపులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే త్రిసభ్య కమిటీ సమావేశం ముగిసింది. రెండు రాష్ట్రాల ఈఎన్‌సీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో నీటి కేటాయింపులపై చర్చించేందుకు సెప్టెంబరు 4న మళ్లీ సమావేశం నిర్వహిస్తామని త్రిసభ్య కమిటీ కన్వీనర్ అయిన కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్ చెప్పారు. ఉమ్మడి ప్రాజెక్టుల్లో నీటి లభ్యత, రెండు రాష్ట్రాల అవసరాలపై చర్చించి.. నీటి కేటాయింపులపై కృష్ణా బోర్డు ట్రైబ్యునల్‌కు సిఫార్సు చేసేందుకు హైదరాబాద్‌లోని బోర్డు కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశమైంది. కృష్ణా బోర్డు సభ్యకార్యదర్శి సతీష్ కాంబోజ్, ఏపీ ఈఎన్‌సీ కె. నరసింహమూర్తి, తెలంగాణ ఈఎన్‌సీ రమేష్ బాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అక్టోబరు 31 వరకు తమ రాష్ట్ర అవసరాలకు 47 టీఎంసీలు కేటాయించాలని ఏపీ ఈఎన్‌సీ కోరారు. అలాగే, వచ్చే ఏడాది జూన్ వరకు 112 టీఎంసీలు కేటాయించాలని తెలంగాణ ఈఎన్‌సీ కోరారు. దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. వచ్చే ఏడాది జూన్ వరకు గంపగుత్తగా కాకుండా శ్రీశైలం, నాగార్జున సాగర్‌ల నుంచి ఎంతమేరకు నీటి అవసరమో చెప్పాలని కోరారు. దాంతో అక్టోబరు 31 వరకు తమకు కూడా 47 టీఎంసీలు కేటాయించాలని, ఉమ్మడి ప్రాజెక్టుల్లో లభ్యతగా ఉండే జలాల్లో తమకు 50 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు. దీనిపై ఏపీ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఉమ్మడి ప్రాజెక్టుల్లో లభ్యతగా ఉండే జలాల్లో 70 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 30 శాతం వాటా తెలంగాణకు కేటాయిస్తూ గతంలో బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని గుర్తుచేశారు. దీనిపై తెలంగాణ ఈఎన్‌సీ అభ్యంతరం వ్యక్తంచేశారు. తమకు 50 శాతం వాటా కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బోర్డు సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్ జోక్యం చేసుకుంటూ.. త్రిసభ్య కమిటీ సమావేశాన్ని సెప్టెంబరు 4న మళ్లీ నిర్వహిస్తామని.. అప్పుడు నీటి లభ్యత, అవసరాలు, కేటాయింపులపై చర్చించి, నిర్ణయం తీసుకుందామన్నారు. ఇందుకు రెండు రాష్ట్రాల ఈఎన్‌సీలు అంగీకరించారు.

## రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు..

## ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలు

### దేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్



హైదరాబాద్: అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని ఆరోపించారు. విదేశీ పర్యటనల్లో రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని అర్వింద్ విమర్శించారు. విదేశాల్లో దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడటం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని, ఇకపై ఆయన ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వ్యాఖ్యానించారు. మరోవైపు రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై కూడా అర్వింద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. బకాయిలను క్లియర్ చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలను పట్టించుకోకుండా విదేశాల నుంచి కొత్త విద్యాసంస్థలను తీసుకొస్తామని చెప్పడం ఏంటని అర్వింద్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు.

## స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం: జగన్

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు కేవలం గెలుపోటములకు సంబంధించినవి మాత్రమే కావని... క్షేత్రస్థాయిలో పార్టీ కోసం శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన కీలక సమయమని జగన్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు చూశామన్న ఆయన.. ఈసారి ప్రతి స్థానంలోనూ సమర్థులైన, బలమైన అభ్యర్థులను పోటీకి దింపాలని సూచించారు. అవసరమైతే నాయకులు తమ కుటుంబ సభ్యులను సైతం బరిలోకి దించేందుకు వెనకాడకూడదని పిలుపునిచ్చారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూడదని... ఒకవేళ ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే అక్కడి కో-ఆర్డినేటర్లు భవిష్యత్తులో అసెంబ్లీ అభ్యర్థులుగా కొనసాగలేరని హెచ్చరించారు. పార్టీ కేడర్ బలోపేతం కోసం 14 నుంచి 15 లక్షల క్యూఆర్ కోడ్ ఆధారిత గుర్తింపు కార్డులు సిద్ధమయ్యాయని... సెప్టెంబరు 5 నుంచి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి వీటిని పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 'వెన్నుపోటు పార్టీ -- వెన్నుపోటు పాలన' అనే నినాదంతో గ్రామ స్థాయిలో వైసీపీ - కూటమి పాలన మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వివరిస్తూ ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలను రక్షించుకోవడానికి నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు లీగల్, మీడియా సెల్స్‌ను బలోపేతం చేయాలని... అవసరమైతే కేసులు హైకోర్టు వరకు తీసుకెళ్లేలా సమన్వయ వ్యవస్థ ఉండాలని తెలిపారు. అలాగే సోషల్ మీడియాను పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని, 'జగన్ 2.0 సూపర్ యాప్', యూట్యూబ్, ఎక్స్ వంటి వేదికల ద్వారా నిజాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతూ, రాజకీయ ఒత్తిళ్లతో చట్టవిరుద్ధంగా వ్యవహరించే అధికారుల పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి, భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాయకులు తమ ఈగోలను పక్కనపెట్టి, రాబోయే 60-70 రోజులు నియోజకవర్గాల్లోనే ఉంటూ స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రధాని మోదీకి రాహుల్, ఖర్గే లేఖ..


## కులగణనపై కీలక సూచన

ఢిల్లీ: కులగణనలో వివరాల సేకరణ విధానంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి ఇద్దరూ సంయుక్తంగా లేఖ రాశారు. ప్రస్తుతం ప్రతిపాదించిన 'ఓపెన్ ఎండెడ్' విధానాన్ని మార్చి.. కులాల పేర్లతో కూడిన డ్రాప్‌డౌన్ జాబితాను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రస్తుత విధానంలో వ్యక్తులు తమ కులం పేరును ఎలా చెబితే అలా నమోదు చేస్తారని ఖర్గే, రాహుల్ పేర్కొన్నారు. ఒకే కులానికి ప్రాంతాలను బట్టి వేర్వేరు పేర్లు, ఉపకులాలు, భాషా రూపాలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. దీంతో ఒకే కులానికి చెందినవారి వివరాలు వేర్వేరు పేర్లతో నమోదైతే.. ఆ కులం వేలాది ఎంట్రీలుగా విడిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలా జరిగితే కులాల జనాభాపై కచ్చితమైన సమాచారం లభించదని తెలిపారు. ఫలితంగా వెనుకబడిన, అత్యంత వెనుకబడిన, ఇతర అణగారిన వర్గాల స్థితిగతులపై సరైన అంచనా సాధ్యం కాదన్నారు. విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి సంబంధించిన నిర్ణయాలపై దీని ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఓబీసీల వాస్తవ జనాభా ఎంత అన్నది కూడా తేలకపోవచ్చని కాంగ్రెస్ నేతలు అన్నారు. కులగణనలో 'బ్యాక్‌వర్డ్ క్లాస్' అనే పదం చేర్చలేదని లేఖలో ప్రస్తావించారు. కులాల పేర్లతో డ్రాప్‌డౌన్ జాబితా రూపొందించాలని వారు సూచించారు. ఎస్సీ, ఎస్టీల గణనలో ఇదే విధానాన్ని అనుసరిస్తున్నారని తెలిపారు. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల ప్రభుత్వ జాబితాలు, ఆంత్రోపాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వివరాల ఆధారంగా ఈ జాబితాను రూపొందించవచ్చన్నారు. తెలంగాణ, బీహార్ కుల సర్వేల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ప్రశ్నావళిని రద్దు చేసి.. రాజకీయ పార్టీలు, నిపుణులు, ప్రజలతో సంప్రదింపులు జరిపిన తర్వాత కొత్త ప్రశ్నావళిని రూపొందించాలని ఖర్గే, రాహుల్ కోరారు.

## 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా

## తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది

మొదటి పేజి తరువాయి



తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో ఈ తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రస్తుతం తాటికాయల సీజన్ నడుస్తుండటంతో, అటవీశాఖ ద్వారా తాటి గింజలను సేకరించి తీరప్రాంతాల్లో నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రకృతి విపత్తులు, తుపాన్లు సంభవించినప్పుడు ఉగ్రరూపం దాల్చే ఈదురుగాలుల నుంచి తీరప్రాంత గ్రామాలకు ఈ తాటివనాలు ఒక సహజ రక్షణ గోడలా పనిచేస్తాయని పవన్ కల్యాణ్ తెలిపారు. తీరప్రాంతాల్లో ప్రత్యేకంగా తాటిచెట్లనే ఎంచుకోవడానికి గల కారణాలను వివరిస్తూ... ఉప్పునీరు, హోరు గాలులు ఉండే కఠినమైన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకుని నిలబడే శక్తి తాటిచెట్లకు మాత్రమే ఉంటుందన్నారు. ఇసుక, బుసక, ఉప్పు నేలలతో పాటు ఒండ్రు నేలల్లో సైతం ఇవి పెరుగుతాయని పేర్కొన్నారు. తాటిచెట్లు బాగా ఎత్తుగా పెరిగే లక్షణం కలిగి ఉండటం వల్ల సముద్ర గాలులను సమర్థవంతంగా అడ్డుకుంటాయని, అంతేకాకుండా వీటి వేర్లు నేలను బలంగా పట్టి ఉంచడం ద్వారా తీరం కోతకు గురికాకుండా కాపాడుతాయని ఉపముఖ్యమంత్రి వివరించారు.

## సెప్టెంబర్ 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..

## ఎన్నికల వయసు తగ్గింపుపై కీలక తీర్మానం!

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు సెప్టెంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయాన్ని శాసనసభ్యులకు వెల్లడించారు. అయితే, ఈ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయి, సభా అజెండా ఏమిటన్న అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఈ సమావేశాల్లో ప్రభుత్వం ఒక కీలక తీర్మానాన్ని ఆమోదించే అవకాశం ఉంది. లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల కనీస వయసును 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని కోరుతూ సభలో తీర్మానం చేయనున్నారు. అనంతరం దీనిని కేంద్ర ప్రభుత్వానికి పంపి, పార్లమెంటులో సంబంధిత బిల్లును ప్రవేశపెట్టాలని కోరనున్నారు. చట్టసభల్లో యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ మార్పును ప్రతిపాదిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలోనే పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి పనులపై కూడా ముఖ్యమంత్రి ఈ సమావేశంలో సమీక్ష జరిపారు. పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆయన ఎమ్మెల్యేలను ఆదేశించారు. భూసేకరణలో జాప్యం జరిగితే ప్రాజెక్టుల నిర్మాణం నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. భూసేకరణ, పునరావాసం, అటవీ శాఖ అనుమతులకు అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్యే తమ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## దేశంలో విభిన్న వాతావరణం.. ఉత్తరాదిన

## భారీ వర్షాలు, దక్షిణాదిన పొడి వాతావరణం

ఢిల్లీ: దేశంలోని వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) కీలక అంచనాలను వెల్లడించింది. రానున్న రోజుల్లో ఉత్తర, తూర్పు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అదే సమయంలో పశ్చిమ, దక్షిణ భారత రాష్ట్రాల్లో పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొంది. ఝార్ఖండ్, దాని పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఈ వాతావరణ మార్పులు సంభవిస్తున్నట్లు తెలిపింది. ఐఎండీ నివేదిక ప్రకారం, అల్పపీడన ప్రభావంతో తూర్పు ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రానున్న మూడు రోజుల పాటు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మరోవైపు, దక్షిణాది రాష్ట్రాల్లో రానున్న వారం రోజుల పాటు వర్షపాతం గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేసింది. మధ్య భారతదేశంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో ఆగస్టు 29 వరకు, ఉత్తరాఖండ్‌లో ఆగస్టు 31 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఈ అల్పపీడనం రేపటి ఉదయానికి పశ్చిమ-వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని పేర్కొంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం కురిసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించగా, పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రానున్న మూడు రోజుల పాటు ఢిల్లీలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వివరించింది.

## రాజకీయ 'రిటైర్మెంట్'పై గడ్కరీ వ్యాఖ్యలు?

## క్లారిటీ ఇచ్చిన కార్యాలయం

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారంటూ సాగుతున్న ప్రచారాన్ని ఆయన కార్యాలయం ఖండించింది. "కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాలి" అంటూ గడ్కరీ చేసిన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు వక్రీకరించాయని, వాటికి ఆయన రాజకీయ భవిష్యత్తుతో ఎటువంటి సంబంధం లేదని మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. నాగ్‌పూర్ జిల్లా కటోల్‌లో లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకలవ్య ఏకల్ విద్యాలయ" ఉపాధ్యాయ శిక్షణా తరగతులకు గడ్కరీ హాజరయ్యారు. గిరిజన ప్రాంతాల్లో ఏక ఉపాధ్యాయ పాఠశాలలను నిర్వహిస్తూ వారి అభ్యున్నతికి ఈ ట్రస్ట్ కృషి చేస్తోంది. ఈ కార్యక్రమంలో గడ్కరీ ప్రసంగిస్తూ, "గతంలో పనిచేసినంత వేగంగా ఇప్పుడు నేను పనిచేయలేకపోతున్నాను. అందుకే కొత్త తరానికి బాధ్యతలు అప్పగించాలని సూచిస్తున్నాను. పాత తరం మార్గదర్శకత్వంలో కొత్తవారు బాధ్యతలు స్వీకరిస్తే సంస్థ పురోగమిస్తుంది" అని పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలను కొన్ని మీడియా ఛానెళ్లు ఆయన రాజకీయ సన్యాసానికి సంకేతాలుగా అభివర్ణిస్తూ కథనాలను ప్రసారం చేశాయి. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరగవచ్చన్న ఊహాగానాల మధ్య ఈ వార్తలకు మరింత ప్రాధాన్యత లభించింది. దీనిపై గడ్కరీ కార్యాలయం తక్షణమే స్పందిస్తూ వివరణ ఇచ్చింది. ఆ వ్యాఖ్యలు కేవలం మాన్కర్ ట్రస్ట్ భవిష్యత్ నాయకత్వం, దాని కార్యకలాపాలకు సంబంధించినవి మాత్రమేనని, వాటిని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని స్పష్టం చేసింది. నితిన్ గడ్కరీ రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఎటువంటి ప్రకటన వెలువడలేదని, ఆయన యథావిధిగా నరేంద్ర మోదీ మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొంది.

## టీఎంసీ రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీకి చెందిన 20 మంది రెబల్ ఎంపీలకు సుప్రీంకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఈ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. స్పీకర్ తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అనర్హత పిటిషన్లపై స్పీకర్ ఇప్పటికే నోటీసులు జారీ చేశారని కోర్టుకు వివరించారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ, "కేవలం నోటీసులు జారీ చేయడం మాత్రమే సరిపోదు, నిర్దిష్ట కాలపరిమితిలోగా విచారణ ప్రక్రియను పూర్తి చేయడం ముఖ్యం" అని వ్యాఖ్యానించింది. స్పీకర్‌కు కూడా నోటీసులు జారీ చేస్తామని ధర్మాసనం తొలుత పేర్కొన్నప్పటికీ, తుషార్ మెహతా అభ్యర్థన మేరకు ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. టీఎంసీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు ఇటీవల త్రిపురకు చెందిన నేషనల్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ప్రకటించి, ఎన్డీయే కూటమిలో చేరారు. ఈ నేపథ్యంలో పార్లమెంటులో ప్రస్తుతం వారిని ప్రత్యేక వర్గంగా పరిగణిస్తున్నారు. అయితే, టీఎంసీ గుర్తుపై గెలుపొందిన ఈ ఎంపీలు మరో పార్టీలో చేరడం ద్వారా స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వాన్ని వదులుకున్నారని, తద్వారా వారిపై ఫిరాయింపుల నిరోధక చట్టం కింద అనర్హత వేటు వేయాలని టీఎంసీ వాదిస్తోంది. మరోవైపు, తమది నిబంధనల ప్రకారం చెల్లుబాటు అయ్యే విలీనమేనని రెబల్ ఎంపీల వర్గం స్పష్టం చేస్తోంది.

# జుట్టు రాలడం తగ్గాలంటే
# ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..

అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు.

**జుట్టు రాలడం తగ్గాలంటే ఈ పోషకాలు అవసరం.. వీటిని రోజూ తీసుకోవాలి..**

ఝఅతీ ఖీఖఙశ్రీశ్రీ । అందమైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరు కోరుకుంటారు. అందుకోసం ఎంతో ఖర్చు చేస్తూ ఉంటారు. అనేక రకాల హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడుతూ ఉంటారు. అయినప్పటికీ చాలా మందికి అందమైన జుట్టును సొంతం చేసుకోవడం ఒక కల లాగానే ఉంటుందని చెప్పవచ్చు. ఒత్తైన, ఆరోగ్యవంతమైన జుట్టు కావాలనుకునే వారు హెయిర్ ప్రొడక్ట్స్ ను వాడడంతో పాటు జుట్టు పెరుగుదలకు అవసరమయ్యే సప్లిమెంట్స్ ను కూడా తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఈ సప్లిమెంట్స్ జుట్టు పెరుగుదలలో గణణీయమైన మార్పును తీసుకు వస్తాయని వారు సూచిస్తున్నారు. జుట్టు కుదుళ్లను బలోపేతం చేయడం, జుట్టును మందంగా, ఒత్తుగా చేయడం, జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడం వంటి పనులను సప్లిమెంట్స్ నిర్వహిస్తాయని చెప్పవచ్చు. కనుక జుట్టు పెరుగుదలకు అవసరమైన వివిధ రకాల సహజ సప్లిమెంట్స్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**బయోటిన్..**

జుట్టు పెరుగుదలకు మద్దతు ఇచ్చే వాటిల్లో బయోటిన్ ఒకటి. జుట్టు నిర్మాణానికి అవసరమయ్యే కెరాటిన్ అనే ప్రోటీన్ ను సంశ్లేషణ చేయడంలో ఈ బి విటమిన్ సహాయపడుతుంది. చాలా మంది బయోటిన్ లోపంతో బాధపడుతూ ఉంటారు. దీంతో జుట్టు రాలడం, పలుచగా తయారవ్వడం, జుట్టు విరిగిపోవడం వంటివి జరుగుతాయి. జుట్టు సంబంధిత సమస్యలతో బాధపడే వారు ఆహారంలో గుడ్లు, గింజలు, తృణ ధాన్యాలు, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ఈ విటమిన్ లోపంతో మరింత ఎక్కువగా బాధపడే వారు బయోటిన్ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల జుట్టు సమస్యల నుండి సులభంగా బయటపడవచ్చు. సా పాల్మెట్టో అనే సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా బట్టతలతో బాధపడే వారు ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఈ సప్లిమెంట్ జుట్టు రాలడాన్ని తగ్గించడంతో పాటు జుట్టు తిరిగి పెరిగేలా ప్రోత్సహిస్తుంది. బట్టతలతో బాధపడే వారు ఎక్కువగా సింథటిక్ చికిత్సలను తీసుకుంటూ ఉంటారు. అలాంటి వారు సా పాల్మెట్టో సప్లిమెంట్ ను తీసుకోవడం ద్వారా చికిత్స అవసరం లేకుండా సహజంగా తిరిగి జుట్టును పొందవచ్చు.



**అశ్వగంధ..**

జిన్సెంగ్ ( అశ్వగంధ) ను సాంప్రదాయ వైద్యంలో చాలా కాలంగా వాడుతున్నారు. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలకు రక్తప్రసరణ పెరుగుతుంది. జుట్టు కుదుళ్లు బలంగా తయారవుతాయి. జుట్టు తెల్లగా మారడాన్ని అకాల బూడిద రంగును నివారించడంలో జిన్సెంగ్ ఎంతో సహాయపడుతుంది. ఈ సప్లిమెంట్స్ ను తీసుకోవడం ద్వారా లేదా జుట్టుకు అప్లై చేయడం ద్వారా ఒత్తుగా, ఆరోగ్యవంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు. సాధారణంగా వయసు పెరిగే కొద్ది కొల్లాజెన్ ఉత్పత్తి తగ్గుతుంది. దీని వల్ల జుట్టు కుదుళ్లు బలహీనపడతాయి. జుట్టు రాలడం ఎక్కువగా ఉంటుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచే సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల తలచర్మం ఆరోగ్యం మెరుగుపడడంతో పాటు జుట్టు బలంగా తయారవుతుంది.

**రోజ్‌మేరీ ఆయిల్..**


జుట్టు రాలడాన్ని తగ్గించడంలో రోజ్‌మేరీ ఆయిల్ కూడా చక్కగా పని చేస్తుంది. జుట్టు సాంద్రతను గణనీయంగా పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, చుండ్రు సమస్యను తగ్గించడంలో, మొత్తం జుట్టు ఆరోగ్యాన్ని కాపాడడంలో రోజ్‌మేరీ ఎంతో సహాయపడుతుంది. ఈ మధ్యకాలంలో జుట్టు సమస్యలతో చాలా మంది బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతుల్యత, రసాయనాలు కలిగిన ప్రొడక్ట్స్ ను వాడడం, ఒత్తిడి వంటి వివిధ కారణాల వల్ల జుట్టు రాలడం ఎక్కువవుతోంది. ఇటువంటి సమస్యలతో బాధపడే వారు ఆయా చెప్పిన సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. ఈ సప్లిమెంట్స్ ను వాడడం ద్వారా జుట్టు సమస్యలు తగ్గడంతో పాటు మొత్తం జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతమైన, ఒత్తైన, కాంతివంతమైన జుట్టును సొంతం చేసుకోవచ్చని వైద్యులు ు.

# ఈ పానీయాలు ఆల్కహాల్ కంటే హానికరం తెలుసా..?



చాలామంది ఆల్కహాలమాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. చాలామంది ఆల్కహాల్ ) మాత్రమే ఆరోగ్యానికి హాని చేస్తుందని అనుకుంటారు. కానీ మనం తీసుకునే పానీయాల్లో కొన్ని ఆల్కహాల్ కంటే ఎక్కువగా ఆరోగ్యానికి హాని తలపెడుతాయి. ముఖ్యంగా కిడ్నీల పనితీరును దెబ్బతీస్తాయి. అయితే ఏ పానీయం ఎక్కువ హాని చేస్తుందో.. మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..మన శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో మూత్రపిండాలు కూడా ఒక భాగం. కిడ్నీలు ఫిల్టర్లుగా పనిచేస్తాయి. అంతే కాదు శరీరం నుంచి వ్యర్థాలు, విషాన్ని తొలగించి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో తోడ్పడుతాయి. అందుకే మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు శరీరంలో విషపదార్థాలు పేరుకుపోయి అలసట, వాపు, వికారం, శ్వాసలోపం, రక్తహీనత, రక్తపోటు పెరుగుదల, నిద్రలేమి లాంటి లక్షణాలు కనిపిస్తాయి.ఎందుకంటే కిడ్నీలు శరీరంలోని దాదాపు ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తాయి. అందువల్ల మూత్రపిండాలు సరిగ్గా పనిచేయడం శరీర ఆరోగ్యానికి చాలా ముఖ్యం. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే దూరం పెట్టాల్సిన డ్రింక్స్ ఏవో ఇప్పుడు చూద్దాం.. ముఖ్యంగా ఎనర్జీ డ్రింక్స్ కిడ్నీలకు ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని, వాటికి దూరంగా ఉండటం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.ఇటీవలి కాలంలో ఎనర్జీ డ్రింక్స్ తాగేవారి సంఖ్య పెరుగుతోంది. తరచూ ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడంవల్ల కిడ్నీలు దెబ్బతింటాయి. అంతేకాదు ఈ డ్రింక్స్ కిడ్నీలపై అదనపు ఒత్తిడిని కలిగిస్తాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఎనర్జీ డ్రింక్స్ గురించి హెచ్చరించింది. ఇక మూత్రపిండాల సమస్యలు ఉన్నవాళ్లైతే ఆ ఎనర్జీ డ్రింక్స్ జోలికి అస్సలే వెళ్లకుండా ఉండటం మంచిదని నిపుణులు సలహా ఇస్తున్నారు.ఎనర్జీ డ్రింక్స్‌ను దూరం పెట్టడంతోపాటు రోజూ కావాల్సిన నీళ్లు తాగడం ద్వారా మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. నిమ్మరసం కూడా మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. అల్లం నీరు, హెర్బల్ టీ తాగడం ద్వారా కూడా మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు.

# నిమ్మ, నారింజ వంటి పండ్లలోని విత్తనాలను తినవచ్చా..? తింటే ఏమవుతుంది..?



చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి.

చాలా మంది సాధారణంగా నారింజ, నిమ్మ, ద్రాక్ష వంటి పండ్లను తీసుకుంటూ ఉంటారు. ఇవి పుల్లగా చాలా రుచిగా ఉంటాయి. అలాగే రుచి కోసం నిమ్మరసాన్ని ఇతర ఆహారాల మీద పిండుతూ ఉంటారు. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ పండ్లన్నీ గింజలను కలిగి ఉంటాయి. సాధారణంగా ఈ గింజలను పడేస్తూ ఉంటారు. కానీ కొన్నిసార్లు అనుకోకుండా ఈ గింజలను మింగేస్తూ ఉంటారు. ఈ గింజలను మింగిన తరువాత గింజలను మింగామే అని భయపడుతూ ఉంటారు. వీటి వల్ల ఏదైనా హాని కలుగుతుందో ఏమో అని భయపడుతూ ఉంటారు. అయితే ఈ గింజలను అనుకోకుండా మింగినా భయపడాల్సిన పని లేదని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ విత్తనాల పైన పొర హానికర సమ్మేళనాలు విడుదల అవ్వకుండా నిరోధిస్తుంది. కనుక వాటిని మింగినా భయపడాల్సిన పని లేదు. అవి జీర్ణం అవ్వకుండా అలాగే మన శరీరం గుండా మలం ద్వారా బయటకు వెళ్లిపోతాయి.

**పేగుల్లో ఇబ్బందులు..**

అలాగే కొందరికి ఈ గింజలను తీసుకోవడం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా అని సందేహం వస్తూ ఉంటుంది. అయితే వీటిని తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. సిట్రస్ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసినప్పటికీ వాటి గింజలు ఎటువంటి లాభాలను అందించవు కనుక వాటిని తీసుకోకుండా ఉండడమే మంచిది. ఇక ఈ సిట్రస్ గింజలను ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల పేగులకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. వాపుతో పాటు జీర్ణవ్యవస్థలో అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. ఈ గింజలకు బయటి పొర గట్టిగా ఉంటుంది కనుక ఇవి జీర్ణం అవ్వకుండా శరీరం గుండా అలాగే బయటకు వెళ్తాయి. ఒకవేళ వీటిని నమలినా, చూర్ణం చేసినా అవి తక్కువ మొత్తంలో హైడ్రోజన్ సైనైడ్ అనే రసాయనాన్ని ఉత్పత్తి చేస్తాయి. ఈ రసాయనం శరీరం ఆక్సిజన్ ను ఉపయోగించే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. వీటిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల ప్రమాదం కలిగే అవకాశం ఉంది. వికారం, తలనొప్పి, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలు తలెత్తుతాయి.

**పెద్దలకు ఎలాంటి ప్రమాదం లేదు..**

ఈ గింజలను ప్రమాదవశాత్తు తీసుకోవడం వల్ల పెద్దల్లో ఎటువంటి ప్రమాదం కలగదని వైద్యులు చెబుతున్నారు. ఇక సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. వీటిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, ప్లేవనాయిడ్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం ఇన్ఫెక్షన్ లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ పండ్లను తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన చర్మాన్ని పొందవచ్చు. కనుక రోజువారి ఆహారంలో భాగంగా సిట్రస్ పండ్లను తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# ఈ అనారోగ్య సమస్యలు ఉన్నవారు దానిమ్మ పండ్లను అసలు తినకూడదు..



మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. మనిషి ఆరోగ్యానికి మేలు చేసే వివిధ రకాల పండ్లల్లో దానిమ్మ పండ్లు కూడా ఒకటి. దానిమ్మ పండు చాలా రుచిగా ఉంటుంది. దీనిలో ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. దానిమ్మ పండును తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే దానిమ్మ అందరికీ ఒకేవిధమైన ప్రయోజనాలను అందించదని వైద్యులు చెబుతున్నారు. కొందరికి దీనిని తీసుకోవడం ద్వారా జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే కొందరు ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడుతూ ఉంటారు. దానిమ్మ గింజలు ఈ మందులతో కలిసి శరీరానికి ఎక్కువ హానిని కలిగించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ ఇవి అందరికీ సరిపడవని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మపండ్లకు ఎవరెవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.

హైపోటెన్షన్ ఉంటే..

దానిమ్మ పండ్లల్లో పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడంలో ప్రభావవంతంగా పని చేస్తాయి. రోజుకు 300 ఎమ్ఎల్ దానిమ్మరసాన్ని తీసుకోవడం వల్ల రెండు నెలల్లో దాదాపు 5 ఎఎంస్ర వరకు సిస్టొలిక్ రక్తపోటు, దాదాపు 3 ఎఎంస్ర డయాస్టొలిక్ రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఇప్పటికే హైపోటెన్షన్ తో బాధపడే వారు వీటిని తీసుకోవడం వల్ల రక్తపోటు మరింత తగ్గే అవకాశం ఉంది. కొన్నిసార్లు దృష్టి లో ప్ ం , మూర్ఛ, తీవ్రమైన సందర్భాల్లో షాక్ వచ్చే అవకాశం కూడా ఉందని వైద్యులు చెబుతున్నారు. దానిమ్మ ఏసీఈ ఇన్హిబిటర్లు, స్టాటిన్స్, బీటా బ్లాకర్స్, యాంటీకోగ్యులెంట్స్ వంటి మందులతో సంకర్షణ చెందుతుంది. దానిమ్మ పండులో ఉండే సమ్మేళనాలు ఈ మందులను కాలేయం ప్రాసెస్ చేసే విధానాన్ని నెమ్మదిస్తాయి. దీంతో మందులు శరీరంలో ఎక్కువ సమయం ఉండడం వల్ల శరీరంలో ఔషధ స్థాయిలు పెరుగుతాయి. వీటి వల్ల కలిగే దుష్ప్రభావాలు ఎక్కువవుతాయి. గుండె సమస్యలతో బాధపడే వారికి, దీర్ఘకాలిక మందులు తీసుకునే వారికి ఇది ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.

రక్తం గడ్డ కట్టే విధానంపై..

దానిమ్మపండ్లు రక్తం గడ్డకట్టే విధానాన్ని ప్రభావితం చేస్తాయి. కనుక శస్త్రచికిత్స జరగడానికి ముందు కనీసం రెండు వారాల పాటు దానిమ్మ పండ్లను తీసుకోకూడదని వైద్యులు చెబుతూ ఉంటారు. అంతేకాకుండా అనస్థీషియా మందులతో కూడా ఇవి సంకర్షణ చెందుతాయి. దీంతో శస్త్ర చికిత్స సమయంలో రక్తస్రావం ఎక్కువగా అయ్యే అవకాశం ఉంది. అలాగే దానిమ్మ పండ్లల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియుకు ఎంతో మేలు చేస్తుంది. కానీ సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారిపై ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ పండ్లలో టానిన్లు ఉంటాయి. ఇవి పేగు పొరలకు చికాకును కలిగిస్తాయి. ఉబ్బరం, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఇవి గట్టిగా ఉంటాయి. త్వరగా జీర్ణం కావు. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడి పడే అవకాశం ఉంది. అంతేకాకుండా దానిమ్మ పండ్లు కొందరిలో అలర్జీని కలిగించే అవకాశం ఉంది. దురద, ముఖం వాపు రావడం, దద్దుర్లు, తీవ్రమైన సందర్భాల్లో శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడం, అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆహార అలర్జీ ఉన్న వారిలో దానిమ్మతో క్రాస్ రియాక్షన్ లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ అందరికి ఇవి అనుకూలంగా ఉండవని వైద్యులు చెబుతున్నారు. అలర్జీ ఉన్న వారు, శస్త్రచికిత్స షెడ్యూల్ చేయబడిన వారు, సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్న వారు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడే వారు వీటిని తీసుకునే విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. దానిమ్మ పండ్లు

# భోజనానికి ముందు వీటిని తింటే బరువు ఇట్టే తగ్గుతారు..!

చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. చిన్నగా ఉన్నప్పటికీ చియా విత్తనాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. రక్తపోటును తగ్గించడంలో, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, బరువును అదుపులో ఉంచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. ఫైబర్, మొక్క ఆధారిత ప్రోటీన్ తో పాటు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీ ఆక్సిడెంట్లు వీటిలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. చక్కటి ఆరోగ్యం కోసం వీటిని చాలా మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. అలాగే చాలా మందికి వీటిని ఏ సమయంలో తీసుకోవాలి అనే సందేహం కూడా కలుగుతూ ఉంటుంది. గరిష్ట ఫైబర్ ప్రయోజనాల కోసం చియా విత్తనాలను ఏ సమయంలో తీసుకోవాలి.. ఎంత మోతాదులో తీసుకోవాలి.. వీటిని ఎలా తీసుకోవడం వల్ల మేలు కలుగుతుందో.. వైద్యుల మాటల్లో తెలుసుకుందాం.



**బరువు తగ్గేందుకు..**

ఒక టేబుల్ స్పూన్ చియా విత్తనాల్లో సుమారు 4 నుండి 5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిలో కరిగే, కరగని రెండు రకాల ఫైబర్ లు ఉంటాయి. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ప్రేగు కదలికలను

# పాటలు వింటూ పరుగు!



ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

**పాటలు వింటూ పరుగు!**

ఆరోగ్యం కోసం నిత్యం వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. వారిలో కొందరు పాటలు వింటూ.. వ్యాయామంలో మునిగిపోతుంటారు. ఇలా ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో వ్యాయామంతోపాటు సంగీతం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ఇవి రెండూ కలిస్తే.. ఫలితాలు మరింత మెరుగ్గా ఉంటాయి. కార్టిసాల్ స్థాయిలు తగ్గి, మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. పాటలు వినడం వల్ల.. శారీరక అలసట నుంచి మెదడు దృష్టి మళ్లుతుంది. దీనివల్ల కండరాల నొప్పి తక్కువగా అనిపిస్తుంది. ఫలితంగా, మరింత ఎక్కువ సమయం, ఎక్కువ శ్రమతో కూడిన వ్యాయామాలు చేసే అవకాశం ఉంటుంది. హెడ్‌ఫోన్స్ పెట్టుకొని పాటలు వినడం వల్ల.. బయటి శబ్దాలు మీ దృష్టికి రాకుండా ఉంటాయి.

దాంతో, మీ ఫోకస్ అంతా వ్యాయామంపైనే కేంద్రీకృతం అవుతుంది. పాటల్లోని బీట్స్ కూడా మీ కదలికలను నియంత్రిస్తుంటాయి. ఫాస్ట్‌బీట్ పాటలు వింటుంటే.. మీకు తెలియకుండానే మీ అడుగుల వేగం పెరుగుతుంది. ఉత్తేజపరిచే పాటలు వింటున్నప్పుడు శరీరంలో సహజంగానే డోపమైన్, సెరోటోనిన్ వంటి ఫీల్ గుడ్ హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి బద్ధకాన్ని వదిలిస్తాయి. వ్యాయామంపై ఆసక్తిని పెంచుతాయి. ఒంటరిగా, రాత్రి వేళల్లో వాకింగ్ చేసేటప్పుడు సంగీతం వినడం వల్ల.. భద్రతా భావం కలుగుతుంది.

## 2బీహెచ్‌కే ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలి : జిల్లా కలెక్టర్ శ్రీహర్ష



పెద్దపల్లి, 25 ఆగస్టు  జిల్లాలో నిర్మాణం పూర్తయి ఇంకా కేటాయించని 2బీహెచ్‌కే ఇళ్లను అర్హులైన లబ్ధిదారులకు వెంటనే కేటాయించేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. ఓదెల, కాల్వశ్రీరాంపూర్, రామగుండం, మంథని, పెద్దపల్లి ప్రాంతాల్లో నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లను పూర్తిస్థాయిలో కేటాయించాలని సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు, 2బీహెచ్‌కే ఇళ్ల కేటాయింపు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్మాణం పూర్తయిన ఇళ్లు ఖాళీగా ఉండకుండా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, కేటాయింపు ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియలను వేగవంతం చేసి అర్హులైన వారికి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు పొందేందుకు అవసరమైన లబ్ధిదారుల వివరాలను సెప్టెంబర్ 5, 2026లోగా ఎంఐఎస్ పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. డేటా నమోదు, అప్‌లోడ్ సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించి అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పథకాల పురోగతిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు త్వరగా అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పీడీ హౌసింగ్ పి.పవన్ కుమార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పిల్లి అడ్డొచ్చిందని సడన్ బ్రేక్ ఆటో బోల్తా నలుగురి తీవ్ర గాయాలు 6:మందికి స్వల్ప గాయాలు

**వెంటనే స్పందించిన 108 సిబ్బంది క్షతగాత్రులను సత్తుపల్లి ఆస్పత్రికి తరలింపు**



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 25 :మొక్కలు నాటేందుకు 10 మంది కూలీలతో వెళుతున్న ఆటో బోల్తా పడిన సంఘటన వేంసూరు మండలం ఎర్రగుంట పాడు గ్రామంలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం. వేంసూరు





మండలం వేంసూరు గ్రామం అంబేద్కర్ నగర్ కు చెందిన మహిళా కూలీలు రాయుడుపాలెం, కల్లూరు గూడెం గ్రామ శివారులో మెట్ట పొలంలో మొక్కలు నాటేందుకు10.మంది మహిళా కూలీలతో వేంసూరు అంబేద్కర్ నగర్ నుంచి వెళుతున్న ఆటో ఎర్రగుంటపాడు సమీపంలో పిల్లి అడ్డు వచ్చిందని ఆటో సడన్ బ్రేక్ వేయడంతో ఆటో పల్టీ కొట్టింది దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మహిళా కూలీలు .. పిల్లి లలితమ్మ ,ఎన్ సంతోషం, నక్క భాగ్యమ్మ, ప్రమీల పాలకుర్తి మరియమ్మ, కొక్కెర గడ్డ రజిని, తోట మణిమ్మ, తోట రాధమ్మ, రమణ, మరో మహిళకు గాయాలు కాగా నలుగురికి మహిళలకు తీవ్రంగా గాయపడగా 6మందికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు 108 కి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న వేంసూరు 108 సిబ్బంది ప్రమాదంలో గాయపడిన 10 మంది క్షతగాత్రులను సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి కి తరలించారు,6 మంది మహిళా కూలీలకు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. నలుగురు మహిళలకు పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ



మంథని, 25 ఆగస్టు : మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ తన సొంత ఖర్చులతో ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలకు అవసరమైన సామాగ్రిని అందించడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండేవేన సంధ్య బానేష్ మాట్లాడుతూ తమను సర్పంచ్‌గా గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి అల్పాహారం అందించే కార్యక్రమాన్ని చేపడుతున్న మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, చదువుపై దృష్టి పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. మంత్రి ప్రోత్సాహంతో గుంజపడుగు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని సర్పంచ్ సంధ్య బానేష్ తెలిపారు. గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ యాజమాన్యం అంగీకరించిన హామీలను అమలు చేయాలి

**ఉద్యోగ భద్రత, పెంచిన పని భారం తగ్గించాలి**

**టి ఎస్ ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు హెచ్ బసవయ్య డిమాండ్**

**ఆర్టీసీ కార్మికుల నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సి ఐటియు,రైతు సంఘం నాయకులు**



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 25 :ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యంతో అంగీకరించిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు హెచ్ బసవయ్య డిమాండ్ చేశారు.సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఎదుట డిపో కమిటీ సెక్రటరీ దొరబాబు అధ్యక్షతన నిర్వహించిన నిరాహార దీక్షలో సభ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ ఉద్యోగులకు అలివేన్స్ 80% పెంచి అమలు చేయాలని 2021 ప్లేస్కేల్ అరియర్స్ స్పష్టతనిచ్చి అమల పరచాలని కోరారు. అర్హత కలిగిన  కార్మికులకు జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు కల్పించాలని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత రెగ్యులరేషన్ చేపట్టాలని పేర్కొన్నారు.ఆర్టీసీలో పెంచిన పని భారం తగ్గించాలని రిటైర్డ్ ఐన కార్మికులకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐటి యు,జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, సిఐటియునాయకులు మోరంపూడి పాండురంగారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, ఆర్టీసీ ఉద్యోగుల నిరసన దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ,ఆర్టీసీ ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షలలో న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఆర్టీసీ ఈడీ కమిటీతో అంగీకరించిన అంశాలపై తగిన నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. నిరసన దీక్ష కార్యక్రమంలో డిపో సెక్రటరీ దొరబాబు, రీజన్ సహ కార్యదర్శి కృష్ణారెడ్డి, డిపో కమిటీ అధ్యక్షులు ఎస్ వి రావు, ఎన్ జాకబ్, జగన్నాథం, కృష్ణవేణి, మంజురాణి, ధనలక్ష్మి, పలువురు ఆర్టీసీ కార్మికులు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా యాప్‌ను రద్దు చేయాలి పాత పద్ధతిలోనే రైతులకు యూరియా అందించాలి:

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు  మెరుగు సత్యనారాయణ...**




సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 25  యూరియా కొరతను వెంటనే నివారించి, రైతులకు సకాలంలో ఎరువులు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గంగారం ప్రాథమిక సహకార సొసైటీ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సంతకాల సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రస్తుతం యూరియా పంపిణీకి అమలు చేస్తున్న యాప్ విధానం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. యాప్‌లో నమోదు, సాంకేతిక సమస్యలు, సర్వర్ సమస్యల కారణంగా రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో మాదిరిగానే పాత పద్ధతిలో రైతులకు అవసరమైనంత యూరియాను సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు సాగు విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా అందేలా అధికారులు చర్యలుతీసుకోవాలన్నారు.యూరియాను బ్లాక్ మార్కెట్‌కుతరలించకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, రైతులకు న్యాయమైన ధరకు ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పర్యవేక్షణ పెంచాలని కోరారు. రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి యూరియా కొరతను నివారించాలని, యూరియా యాప్‌ను రద్దు చేసి పాత పద్ధతిని కొనసాగించాలని సీపీఎం డిమాండ్ చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కువ్వారపు లక్ష్మణరావు, కావూరి వెంకటేశ్వరరావు, గుంట్రూ జయరాజు, పటాన్ తనిషా, బెజవాడ లక్ష్మీనారాయణ, బండారు వెంకటేశ్వరరావు, వేమాల బ్రహ్మారావు, గుండి సింగరాజు, వసంతరావు, ఈర్ల శ్రీను, చీపు సత్యనారాయణ, పాకనాటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతుల విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌లు

వేంసూరు మండలం మర్లపాడులో విద్యార్థులకు ప్రోత్సాహం..

ఐదుగురు రైతులకు కృషి సన్మాన పురస్కారాలు...



సత్తుపల్లి ఆర్సి / ఆగస్టు 25 :వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్  ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 9వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు బయోజైమ్ ప్రగతి స్కాలర్‌షిప్‌లను అందజేశారు. బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఒక్కో విద్యార్థికి రూ.3,000 చొప్పున స్కాలర్‌షిప్‌లను అందించారు. శ్రీ అరుణోదయఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు పాలా రామోహన్ రెడ్డి, బండి అనిల్ రెడ్డి సహకారంతో ఈకార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయోస్టాట్ ఇండియా లిమిటెడ్ కంపెనీ ప్రతినిధి ఆర్.ఎం. వేణుగోపాల్ రెడ్డి, ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ సతీష్, గ్రామ సర్పంచ్, పాలా రామోహన్ రెడ్డి, బండి అనిల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.అదేవిధంగా మర్లపాడు గ్రామంలో గత పదేళ్లుగా బయోస్టాట్ సంస్థకు చెందిన బయోజైమ్ గ్రాన్యూల్స్‌ను వినియోగిస్తూ మంచి దిగుబడులు సాధిస్తున్న రైతులను గుర్తించి, వారిలో ఐదుగురిని ఎంపిక చేసి లి“కృషి సన్మాన పురస్కారం”లితో ఘనంగా సత్కరించారు. దీర్ఘకాలంగా బయోజైమ్ గ్రాన్యూల్స్‌ను వినియోగిస్తూ సాధిస్తున్న మంచి ఫలితాలను రైతులు వివరించారు. విద్యార్థులను, రైతులను ప్రోత్సహించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్మిక నగర్ కంపు వాసనలో  పేదలతో పెట్టుబడి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి ఆగస్టు 25 కీసరసరికి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని  రామ్కీ డంపింగ్ యార్డ్కి  ఆనుకుని ఉన్న కార్మిక నగర్ ప్రజలు, ఈగలు, దోమలు, పురుగులు, కంపు వాసనతో తీవ్ర ఇబ్బందులకు అనారోగ్యాలకు గురవుతుంటే, వారి సమస్యలను పట్టించుకోకుండా. మాజీ ప్రజాప్రతినిధురాలు రసీదా బేగం  స్వార్థ ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూమిని నిరుపేదలకు రెండు మూడు లక్షలకే సొంత ఇంటి కల నెరవేరుతుందని, నమ్మ పలికి, అక్రమ నిర్మాణాలు చేపడుతుండగా, ప్రజలకు ప్రభుత్వంకి మధ్య వారధి గా పనిచేస్తున్న విలేకరులని  సిసి కెమెరాల ద్వారా గుర్తించి, ముందు వారితో మర్యాదగా మాట్లాడి , మళ్లీ అక్కడికి పిలిపించుకొని, దుర్భాషలాడుతూ, బెదిరింపులకు పాల్పడుతున్నటువంటి వారిపై చర్యలు తీసుకోనీ అక్రమ నిర్మాణాలను తొలగించాలని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు తదుపరి నివాసపు హక్కు జీవన హక్కులో భాగమే కాబట్టి స్థానికంగా ఉన్న ప్రజలకు ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందించాలని కోరుతున్నాము. ఇట్టి ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ యంత్రాంగం చూసి చూడనట్టు వ్యవహరించడంలో అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం కార్మిక నగర్ ?

## ప్రిలిమినరి మీటింగ్ చైర్మన్ గా హాజరైన నారాయణపేట ఎమ్మెల్యే.

-చిట్టెం  పర్ణికారెడ్డి...




నారాయణపేట జిల్లా ప్రతినిధి2 5 )తెలంగాణ అసెంబ్లీ లో మహిళాశిశు,వికలాంగుల,వృద్ధుల కమిటీ యొక్క ప్రిలిమినరీ మీటింగ్ కుచై ర్మన్ గా హాజరైన నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణికారెడ్డి.ఈ సమావేశంలో శాసన సభ స్పీ కర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండ లి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పా ల్గొని చైర్మన్ పర్ణి కారెడ్డి కి శుభా కాంక్షలు తెలియజేశారు

## గోరెంట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా వృక్షోత్సవం



తుంగతుర్తి నియోజకవర్గం: 25 ఆగస్టు 2026  గోరెంట్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వనమహోత్సవం వృక్షోత్సవం సందర్భంగా మొక్కలు నాటె కార్యక్రమంలో హై స్కూల్



ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి భావితరాలకు పర్యావరణ పరిరక్షణ పచ్చదనం అందించాలని మరియు అటవీ సంపదలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగింది.

## లలితపూర్ గ్రామంలో ‘ భూ భారతి’ రీ-సర్వే అవగాహన సదస్సు

**ప్రతిరోజూ 20 నుండి 30 ఎకరాల భూమి కొలతలు: తహశీల్దార్ విజయ్ కుమార్**





మానకొండూర్, ఆగస్టు 25ప్రతినిధి,గోపు మహిపాల్ రెడ్డి మానకొండూర్ మండలం లలితపూర్ గ్రామంలో మంగళవారం రోజున ‘భూ భారతి’ రీ-సర్వే అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహశీల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు ప్రకటించారు. రీ-సర్వే పనుల్లో భాగంగా ప్రతిరోజూ 20 నుండి 30 ఎకరాల వరకు భూములను కొలిచి, వాటి హద్దులను ఖచ్చితంగా నిర్ణయించడం జరుగుతుంది. సర్వే అధికారులు గ్రామాల్లోకి వచ్చినప్పుడు రైతులందరూ తమ భూముల వద్ద ఉండి, హద్దుల గుర్తింపు ప్రక్రియలో పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు.వివాదాలు లేని సర్వే: ఎలాంటి ఇబ్బందులు, తగాదాలు లేకుండా సర్వే సజావుగా సాగేలా రైతులందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ  కార్యక్రమంలో సర్వేయర్ జీవన్ రెడ్డి, లైసెన్స్ సర్వేయర్ వేణు, ఆర్ ఐ అశోక్,కార్యదర్శి జీవిత,జీపీఓ  రజిత,మర్రి ఓదెలు,లలితపూర్ గ్రామ సర్పంచ్ పుల్లూరి శారద-శ్రీనివాస్ ఉప సర్పంచ్ మర్రి కుమార స్వామి,వార్డు సభ్యులు :మార్క రాజయ్య, దాడి లక్ష్మి, సంద్ర మమత, తాళ్ల రవివర్మ,ఎల్కపెల్లి ప్రేమ్ కుమార్,బల్ల లక్ష్మి,కాల్వ  జ్యోతి,పాటు స్థానిక రైతులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి  కలెక్టర్ అనురాగ్ జయంతి



భువనగిరి ఆగస్టు 25 యాదాద్రి భువనగిరి జిల్లా: జిల్లాలోని ప్రమాదకర కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ మీటింగ్ హాల్‌లో  ఫ్యాక్టరీస్, కాలుష్య నియంత్రణ మండలి, కార్మిక శాఖ, ఫైర్ తదితర శాఖల అధికారులతో  నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ రసాయన, ఔషధ పరిశ్రమల్లో ఇటీవల చోటుచేసుకున్న ప్రమాదాల కారణంగా విలువైన మానవ ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమల యాజమాన్యాలు ముందస్తు భద్రతా చర్యలను కట్టుదిట్టంగా చేపట్టాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, భద్రతా ప్రమాణాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.జిల్లాలోని అన్ని ప్రమాదకర కర్మాగారాల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ కన్సల్టెంట్ ద్వారా భద్రతా ధృవీకరణ (సేఫ్టీ సర్టిఫికేషన్ ) పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత కర్మాగారాల యాజమాన్యాలు తమ పరిశ్రమల్లో గుర్తించిన భద్రతా లోపాలపై చేపట్టిన చర్యలకు సంబంధించిన కంప్లైయిన్స్ రిపోర్టర్ ను 10 రోజుల్లోగా సమర్పించేలా చూడాలని ఆదేశించారు.పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై తనిఖీలు నిర్వహించగా గుర్తించిన లోపాలను యాజమాన్యాలు తక్షణమే సరిచేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఫ్యాక్టరీల్లో డ్రైర్లు, రియాక్టర్లు, పేలుడు ఉపశమన ప్యానెల్స్, భద్రతా వాల్వులు తదితర భద్రతా పరికరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి, అవి సక్రమంగా పనిచేస్తున్నాయో నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని రసాయన పరిశ్రమల్లో వారం రోజుల్లోగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నమూనాలు (సాంపిల్స్ ) సేకరించి, సంబంధిత ప్రమాణాల ప్రకారం పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణ నిబంధనలు, కాలుష్య నియంత్రణ ప్రమాణాలు కచ్చితంగా అమలయ్యేలా పీసీబీ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.పరిశ్రమల యాజమాన్యాలు నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ కార్మికులు, పరిసర ప్రాంత ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు, కార్మికుల ప్రాణ రక్షణ విషయంలో ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడదని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా పరిశ్రమలు అధికారి రవీందర్,సంబంధిత శాఖల అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో తక్షణమే ప్రత్యేక ఎస్టీ. కమిషన్ ఏర్పాటు చేయాలి.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5 రాష్ట్రంలోని గిరిజనులసమస్యల ను సమర్ధవంత గా పరిష్కరిం చేందుకు తక్షణమే ప్రత్యేక ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ & మానిటరింగ్ కమిటీ సభ్యులు కిష్టా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గిరిజనులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, హక్కులు, సంక్షేమ పథకాలు, విద్య, ఉపాధి, మౌలిక వసతులు తదితర సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేందుకు ప్రత్యేక ఎస్టీ కమిషన్ అవసరమని ఆయ న పేర్కొన్నారు.అలాగే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన గ్రామపం చాయతీలను రెవెన్యూ పంచా యతీలుగా గుర్తించి, ఆయా గ్రా మాలకు అవసరమైన మౌలిక వ సతులు, అభివృద్ధి కార్యక్ర మాలు, ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయి లో అందుబాటులోకి తీసుకురా వాలని కోరారు. గ్రామాల అభివృ ద్ధికి అవసరమైన నిధులు,అధికా ర వ్యవస్థను బలోపేతంచేయాల ని విజ్ఞప్తి చేశారు. ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రతి గ్రామ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు గౌరవ వేతనం కల్పించాలని కిష్టా నా యక్ డిమాండ్ చేశారు. గ్రామస్థా యిలో ప్రజలకు నిరంతరం సేవ లందిస్తున్న ప్రజాప్రతినిధులకు గౌ రవ వేతనం అందించడం ద్వారా వారి సేవల కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని అన్నారు.గిరిజనులు, గ్రామీణ ప్రజలు గ్రా మస్థాయి ప్రజాప్రతినిధుల సమ స్యలను దృష్టిలో ఉంచుకుని ప్ర భుత్వం ఈ మూడు ప్రధాన డి మాండ్లపై తక్షణమే సానుకూల నిర్ణయం తీసు కోవాలని నారా యణపేట జిల్లా ఎస్సీ,ఎస్టీ విజి లెన్స్ & మానిటరింగ్ కమిటీ స భ్యులు కిష్టా నాయక్ కోరారు.

## గూడెం గ్రామంలో అంగరంగ వైభవంగా సుంకులమ్మ బోనాలు

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల సమర్పణ..

మార్మోగిన డప్పుల దరువు.. కిక్కిరిసిన గ్రామ వీధులు



చిన్నంబావి ఆగస్టు 25(-:వనపర్తి జిల్లాచిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో గ్రామ దేవత శ్రీ సుంకులమ్మ తల్లి బోనాల మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామం మొత్తం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, వేపాకులు, పూలతో బోనాలను సుందరంగా అలంకరించారు. అనంతరం మహిళలు బోనాలను తలపై ఎత్తుకుని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా సుంకులమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. డప్పుల దరువులు, వాయిద్యాలు, భక్తుల కీర్తనలు, యువత కేరింతలతో గూడెం పురవీధులు మార్మోగాయి. బోనాల ఊరేగింపులో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఆలయానికి చేరుకున్న భక్తులు సుంకులమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖ సంతోషాలతో ఉండాలని, గ్రామంలో శాంతి నెలకొనాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఏడాది సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తోన్న సుంకులమ్మ బోనాల మహోత్సవం గ్రామ ప్రజల ఐక్యతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగిస్తూ బోనాల పండుగను ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు.



## బైకును ఢీకొన్న కారు ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన సత్తుపల్లి పోలీసులు



సత్తుపల్లి అర్బ/ ఆగస్టు 25 ):బైకును కారు ఢీకొని ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన సత్తుపల్లి పట్టణ శివారు లో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శివారు డబల్ బెడ్ రూమ్ కాలనీకి చెందిన ఆకోజు రామకృష్ణ సెంట్రింగ్ రాడ్ బెండింగ్ వర్క్ పని చేస్తూ జీవిస్తుండగా మధ్యాహ్నం భోజనం అనంతరం సత్తుపల్లి సెంటర్ వైపు వస్తుండగా సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట వైపు వెళుతున్న కారు వేగంగా బలంగా ఢీకొట్టడంతో బైక్ పై ప్రయాణిస్తున్న ఆకోజు రామకృష్ణ కు తల కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రి కి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం సేవల కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై సత్తుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## సత్తుపల్లి ఏరియా ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ఉద్యోగులకు కన్వినెన్స్ వెహికల్ ఏర్పాటు చేయాలి.

ఐఎన్టియుసి ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్...



సత్తుపల్లి అర్బన్(స్థానిక సత్తుపల్లి పట్టణం సింగరేణిలో తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టియుసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి ఏరియా అవుట్ డోర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు కన్వినెన్స్ వెహికల్ ఏర్పాటు చేయాలని సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి నీ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టియుసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సత్తుపల్లి ఏరియా పరిధిలోని జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ డిస్పెన్సరీ , గెస్ట్ హౌస్ , ఇల్లందు బంగ్లాస్ మరియు పి.వి.ఎన్ ఆర్ కాలనీకి సంబంధించిన సబ్ స్టేషన్ మరియు ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించిన అవుట్ డోర్ పనులు నిరంతరం కొనసాగుతున్నందున ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు గనుల ప్రదేశాలకు మరియు కాలనీల సబ్ స్టేషన్ విద్యుత్ అంతరాయాల నివారణ , ఎలక్ట్రికల్ పరికరాల తనిఖీలు సమయానుకూలంగా పూర్తి చేయడానికి రవాణా సౌకర్యం ఎంతో అవసరమైనదని ప్రస్తుతం తగిన రవాణా సౌకర్యం లేక ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. సత్తుపల్లి ఏరియాలో అవుట్ డోర్ ఎలక్ట్రికల్ వర్క్ సక్రమంగా , వేగవంతంగా నిర్వహించేందుకు అవుట్ డోర్ ఎలక్ట్రికల్ విభాగానికి ప్రత్యేకంగా కన్వీనియన్స్ వెహికల్ ను ఏర్పాటు చేయాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ , ఐఎన్టియూసీ తరఫున జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి ని కోరారు. ఏరియా జనరల్ మేనేజర్ సరికొండ వెంకటాచారి సానుకూలంగా స్పందించి ఏరియా అవుట్ డోర్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు కన్వీనియన్స్ వెహికల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు పంపిస్తానని తెలిపారు అని తెలియజేశారు.

## పసుపుల గ్రామం లో ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

-ప్రజలకు దాదాపు 200 పై చిలు కు స్మార్ట్ రేషన్ కార్డులను అధికా రికంగా పంపిణీ చేశారు.



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5 (నారాయణ పేట జిల్లా, మరికల్ మండల పరిధిలో పస్తుల గ్రామ పంచాయతీ కార్యాలయము ఆ వరణలో ప్రజలకు అధికారికంగా స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ కార్య క్రమం చేసినవారు గ్రామ సర్పంచ్ జె. నర్సర రవికుమార్ గౌడ్, ఉప సర్పంచ్ మహేష్, ఆధ్వర్యం లో పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇ ట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా జి పి ఓ ఆనంద్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటర్ జి. శే ఖర్,వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జ రిగింది.

## వన మహోత్సవం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వన మహోత్సవం



చిన్నంబావి ఆగస్టు 25(-:వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పరిధిలో పెద్దమారూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కేశవన జయమ్మ గారి ఆధ్వర్యంలో వన మహోత్సవం కస్తూరిబా గాంధీ పాఠశాలలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా విస్తృతంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా కస్తూరిబా పాఠశాల ఆవరణంలో 40 మొక్కలు నాటారు.నాటిన మొక్కలను సంరక్షిస్తూ, క్రమం తప్పకుండా నీరు అందించి వాటి పెరుగుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. అదర్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు, ఉప సర్పంచ్, నరేష్ యాదవ్, పంచాయతీ కార్యదర్శి బి శ్రీనివాసులు, ఎస్ ఓ సుజాత, కస్తూరిబా సిబ్బంది, గ్రామస్తులు కృష్ణయ్య, బాలకృష్ణ, బాలస్వామి,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు-వాటి ని, సంరక్షించాలి.

---పర్యావరణ పరిరక్షణకు

ప్రతి ఒక్కరూ బాధ్యత గా మొక్కలు నాటాలి.....

---పేట లో వన మహోత్సవాన్ని

ప్రారంభించిన జిల్లా కలెక్టర్ శ్రీ యాంక.....





నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5)పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకర మైన వాతావరణాన్ని అందించేందు కు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నా టి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపు నిచ్చా రు. మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర బా ధ్యతగా భావించాలని సూచించా రు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్ర మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు గాయత్రి నగర్ లోని మున్సిపాలిటీ లే, అవుట్ ఖాళీ స్థలంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ తో కలిసి జిల్లా కలెక్టర్ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.. "పర్యావరణాన్ని కాపాడు కోవడం మనందరి బా ధ్యత. భవిష్యత్ తరాలకుస్వచ్ఛ మైన గాలి, పచ్చని వాతావరణం అందించాలంటే పెద్ద ఎత్తున మొ క్కలు నాటడంతో పాటు వాటిని బతికించే బాధ్యతను తీసుకోవా లి" అని అన్నారు. జిల్లాలోని అ న్ని మున్సిపాలిటీల పరిధిలో ఉ న్న లే అవుట్ ఖాళీ స్థలాలను గు ర్తించి, అందుబాటులో ఉన్న ప్రతి స్థలాన్ని పచ్చదనంతో నింపేలా చ ర్యలు తీసుకోవాలని అధికారుల ను ఆదేశించారు. పట్టణ ప్రాంతా ల్లో ఖాళీ స్థలాలు, రోడ్ల వెంట, ప్ర భుత్వ కార్యాలయాల ప్రాంగణా లు, పాఠశాలలు, కళాశాలలు, ఇ తర ప్రభుత్వ సంస్థల పరిధిలో వి స్తృతం గా మొక్కలు నాటాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో కూడా నిర్దేశించిన ప్రదేశాలను గు ర్తించి స్థానిక ప్రజలు,మహిళా సం ఘాలు,యువత,విద్యార్థులు, ప్ర జాప్రతినిధులను భాగస్వాములు ను చేసి మొక్కలు నాటే కార్యక్ర మాన్ని విజయవంతం చేయాల ని కలెక్టర్ తెలిపారు. ప్రతి మొక్క ను ఒక కుటుంబ సభ్యుడిలా భా వించి సంరక్షించే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు."మొక్క నాటిన తర్వాత దానికి నీరు అందుతున్నదా?రక్షణ కల్పి స్తున్నారా ? అది పెరుగుతున్న దా? అనే అంశాలను నిరంతరం పర్యవేక్షించాలి. మొక్కలు నాటి న సంఖ్య కంటే బతికిన మొక్కల సంఖ్యే మన విజయానికికొలమా నం కావాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.వర్షాకాలాన్ని సద్వినియో గం చేసుకొని జిల్లాలో నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని గడువు లోగా పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు.మొక్కలకు క్ర మం తప్పకుండా నీరు అందించ డం,పశువుల నుంచి రక్షణకల్పిం చడం, అవసరమైన చోట ట్రీ గా ర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలనిసూచించారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి శాఖ సమన్వయం తో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మ హిళా సమాఖ్యలు, స్వయంసహా యక సంఘాల సభ్యులు పెద్ద ఎ త్తున పాల్గొని మొక్కలు నాటే కా ర్యక్రమంలో భాగస్వాములు కా వాలని కోరారు.పాఠశాలలు,కళా శాల ల్లో విద్యార్థులకు మొక్కల ప్రాధాన్యతపై అవగాహన కల్పిం చి, వారు నాటిన మొక్కలు సంర క్షణ బాధ్యతను వారికి అప్పగిం చేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.పచ్చదనం పెరిగితే వాతావరణ సమతుల్యత మెరు గుపడటంతో పాటు భవిష్యత్ త రాలకు ఆరోగ్యకరమైన జీవనవా తావరణం అందుతుందని కలెక్ట ర్ పేర్కొన్నారు.వర్షపాతం, భూగ ర్భ జలాల పరి రక్షణ, జీవ వైవిధ్యం,గాలి నాణ్యత వంటి అంశా లపై చెట్లు ఎంతో ప్రభావం చూప తాయని తెలిపారు. అందువల్ల ప్రతి ఇంటి పరిసరాల్లో, ప్రతి గ్రా మంలో, ప్రతి పట్టణంలో వీలైనం త ఎక్కువగా మొక్కలు నాటేలా ప్రజలను ప్రోత్సహించాలని అధి కారులకు సూచించారు.ఈ సంద ర్భంగా పట్టణ మహిళా సమాఖ్య సభ్యులు మెప్మా ఆధ్వర్యం లో రై స్ మిల్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ను కోరా రు. దీని పై స్పందించిన కలెక్టర్ రైస్ మిల్లు నిర్మాణానికి అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ శంకర్‌ను ఆదేశించారు.మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, స్వయం ఉపాధిఅవకా శాలను పెంచేందు కు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వి నియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్ భరత్, డీ ఆర్డీవో వెంకట్ రాములు, జిల్లా అటవీ శాఖ అధికారి గణేశ్, రెం జ్ అధికారి కమాలుద్దీన్, కౌన్సి ర్లు కల్పన,నాగమ్మ, ప్రభాకర్, రా ము, డీ టీ సీ పీ వో కిరణ్, పర్యా వరణ ఇంజినీర్ భరత్, మున్సిప ల్ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నా రు.

## క్రీడలతో ఆరోగ్యం, క్రమ-శిక్షణ, ఆ త్మవిశ్వాసం పెంపొందుతాయి.

-చదువుతో పాటు క్రీడలకు సమా న ప్రాధాన్యత ఇవ్వాలి......

-- --నారాయణపేటజిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక....



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5 చదువుతో పాటు క్రీడలకు సమా న ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా క లెక్టర్ప్రియాంక విద్యార్థులకు సూ చించారు.క్రీడల ద్వారా ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆ త్మవిశ్వాసం పెంపొందుతాయని ఆమె పేర్కొన్నారు.జిల్లా మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆ ధ్వర్యంలో "బేటీ బచావో-- బేటీ పఢావో" కార్యక్రమంలో భాగంగా జిల్లా క్రీడల శాఖ సహకారం తో మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో కౌమార దశ బాలికల జిల్లా స్థాయి స్పోర్ట్స్ టోర్నమెంట్ ని ర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక సరస్వతి దేవి, హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ చి త్రపటాలకు పూలు నిర్వహించి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి ప్రా రంభించారు. అనంతరం క్రీడాకా రులు నిర్వహించిన క్రీడాపందా న్ని ఆమె స్వీకరించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..... విద్యార్థులను, ముఖ్యంగా బాలి కలను క్రీడ ల్లో ప్రోత్సహించడం ద్వారా వారి ఆరోగ్యం, శారీరక దారుఢ్యం, ఆత్మ విశ్వాసం పెం పొందుతాయని అన్నారు. క్రీడలు కేవలం గెలుపు, ఓటములకు మాత్రమే పరిమితం కావని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనే సామ ర్థ్యాన్ని క్రీడలు నేర్పిస్తాయని తె లిపారు. ఓటమిని స్వీకరించి, దాని నుంచిపాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగి విజయం సాధించడం క్రీడా స్ఫూర్తిలో భాగమని కలెక్టర్ పే ర్కొన్నారు.క్రీడా పోటీల్లో విజేతల తో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. పోటీల్లో పాల్గొనడం ఒక విజయం మేనని, విద్యార్థులు చురుగ్గా, ఉత్సాహం గా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనా లని సూచించారు.విద్యార్థులను క్రీడా పోటీలకు తీసుకువచ్చిన త ల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పీ ఈటీలను కలెక్టర్ అభి నందించా రుబాల్య వివాహాల నిర్మూలనకు అందరి సహకారం అవసరం.కార్యక్రమం ప్రధాన సందేశమైన "బేటీ బచావో--బేటీ పఢావో"ను కలెక్టర్ ప్రస్తావిస్తూ,ఆడపిల్లలను రక్షించడంతో పాటు వారికిపూర్తి స్థాయి విద్య అందించి అన్ని రంగా ల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.నారాయణపేట జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చి ద్దేందుకు ప్రభుత్వం, జిల్లా యం త్రాంగం ప్రత్యేకంగా కృషి చేస్తున్న ట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సం బంధిత అధికారుల దృష్టికి తీసు కురావాలని సూచించారు. క్రీడా కారులు క్రమశిక్షణ, పట్టుదల, ఆ త్మవిశ్వాసంతో పాటు సామాజిక బాధ్యతను కూడా కలిగి ఉండా ని, బాల్య వివాహాల వంటిసామా జిక సమస్యల నిర్మూలనలోతమ వంతు పాత్ర పోషించాలని కలెక్ట ర్ పిలుపు నిచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తో కలిసి ద్వారా కేజీబీవీ, మక్తల్ కేజీబీవి జట్ల మధ్య ప్రారంభ కబడ్డీ ఆట ను స్వయంగా కలెక్టర్ ఆడి ప్రా రంభించారు. అలాగే నర్వ కేజీబీ వి, జ్యోతిబా పూలే నర్వ కళాశా ల బాలికల జట్ల మధ్య ఖో ఖో ఆటను కూడా ఆమె ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా స త్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మ న్ సదాశివ రెడ్డి, డీడబ్ల్యూఓ రా జేందర్ గౌడ్, డీవైఎస్‌వో వెంకటే ష్ శెట్టి, సీ డబ్ల్యు సీ చైర్మన్ అశో క్ శ్యామల, డీసీపీవో కరిష్మా, ఆ వార్డు కౌన్సిలర్ కందేపల్లి సత్య మ్మ, కౌన్సిలర్లు నాగమ్మ, కల్పన, గొల్ల రవి తేజ యాదవ్, రాము, ప్రభాకర్, రాజేశ్ ఘట్, పీఈటీ లు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రు లు, జిల్లాలోని 25 జూనియర్ క ళాశాలలు, 4 డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 600 మంది బాలికలు ఈ క్రీడా పోటీల్లో పాల్గొ న్నారు.



అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
బుధవారం - 26- ఆగష్టు - 2026

## బీసీ మహిళలకు
## 'ఇంటింటా ఇం దిరమ్మ కుట్టు మిషన్' పథకం.

-జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక..



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5 బీసీ మహిళలకు స్వయంఉపాధి అవకాశాలు కల్పించి, వారి ఆర్థిక సాధికారతను పెంపొందించేందు కు తెలంగాణ ప్రభుత్వం 'ఇంటిం టా ఇందిరమ్మ కుట్టు మిషన్' ప థకాన్ని అమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక తెలిపా రు. ఈ పథకం ద్వారా అర్హులైన బీసీ మహిళలకు కుట్టు మిషన్లు అందించి, ఇంటి వద్దనే కుట్టుపని చేసు కుంటూ స్వయం ఉపాధి పొందేలా ప్రభుత్వంప్రోత్సహిస్తోం దని పేర్కొన్నారు. పథకానికి అర్హ త కలిగిన బీసీ మహిళల నుంచి ప్రస్తుతం ఆన్లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

### సెప్టెంబర్13 వరకు దరఖాస్తులు-

ఆన్లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రి య సెప్టెంబర్ 13, 2026 వరకు కొన సాగుతుందని కలెక్టర్ వెల్ల డించారు. అర్హు లైన బీసీ మహి ళలు ఎలాంటి ఆలస్యం చేయ కుండా నిర్ణీత గడువులోగా దర ఖాస్తు చేసుకోవాలని సూచించా రు. దరఖాస్తులను్స్త్రశీఎఎం. ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా న మోదు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు సమయంలో అవసర మైన వివరాలను తప్పులు లే కుండా నమోదు చేసి,నిర్దేశిత గ డువులోగా ప్రక్రియను పూర్తి చే యాలని సూచించారు.స్వయం ఉపాధికి అవకాశం:-- ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అ ర్హులైన బీసీ మహిళలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కుట్టు మిషన్ ద్వారా ఇంటి వద్ద నే ఉపాధి పొందడంతో పాటు కు టుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం లభిస్తుందని తెలిపా రు.

## ఆసుపత్రులు, క్లినిక్‌ల నిర్వహణ లో నిబంధనలు తప్పనిసరిగ పా టించాలి.

-- నారాయణపేట జిల్లా కలెక్టర్ సి హెచ్ ప్రియాంక.....



నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 5 సీ ఈ ఏ -2010, పీ సీ పీ ఎన్ డీ టీ చట్టాల అమలుపై జిల్లాస్థాయి బహుళ సభ్యుల అధికార కమిటీ సమావేశం మంగళవారంసాయం త్రం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రి యాంక అధ్యక్షతన నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదై న 151 క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేషన్, పునరుద్ధరణ, అను మతులు, తనిఖీలు, పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. కొత్తగా 15 సంస్థల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్త యిందని అధికారులు తెలిపారు.క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల రిజిస్ట్రేష న్, అనుమతులు, పునరుద్ధరణ దరఖాస్తులను ఇకపై ఆన్‌లైన్‌లో నే స్వీకరించి,నిర్ణీత సమయంలో ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గడువు ముగిసిన సంస్థల పున రుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారిం చాలని, నిబంధనలకు విరుద్ధం గా నిర్వహిస్తున్న ఆర్ఎంపీ క్లినిక్ లు, అనధికార వైద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని సూచిం చారు.



### రోగులకు నాణ్యమైన వైద్య సేవ లు అందించాలి.....

ఆసుపత్రులు, క్లినిక్‌ల లో వైద్య సిబ్బంది, పరికరాలు, రికార్డుల నిర్వహణ, రోగుల భద్రత, వైద్య సేవలను అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశిం చారు. రోగుల ఫిర్యాదులను నిర్ల క్ష్యం చేయకుండా నిబంధనల ప్ర కారం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సూచించారు.

### పీసీపీఎన్ డీటీ చట్టం కఠినంగా అమలు చేయాలి....

లింగ నిర్ధారణ పరీక్షలు, చట్టవి రుద్ధ కార్యకలాపాలకు ఎట్టి పరి స్థితుల్లోనూ అవకాశంఇవ్వకుం డ పీ సి పీ ఎన్ డీ టీ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్కానింగ్ కేంద్రాలను నిరంతరం తనిఖీ చే సి రికార్డులు, ఫారాలు, రిజిస్ట్రేష న్ వివరాలను పరిశీలించాలని సూచించారు.జిల్లాలో లింగ నిష్ప త్తి 1000:982 గా ఉందనిఅధికా రులు వివరించగా, బాలికల పట్ల వివక్ష నివారణకు విస్తృతఅవగా హన కార్యక్రమాలు చే పట్టాలని కలెక్టర్ సూచించారు. స్కానింగ్ కేంద్రాలు, ఆసుపత్రులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఉల్లం ఘనలపై సమాచారంఅందినవెం టనే విచారణ చేపట్టి అవసర మై న చర్యలు తీసుకోవాలనిఆదేశిం చారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరో గ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, డిప్యూటీ డీఎం హెచ్ఓ సిద్ధప్ప, ఐఎంఏ అధ్యక్షు డు డాక్టర్ మల్లికార్జున్, సఖీ కేం ద్రం ఇన్‌చార్జ్ క్రాంతిరేఖ, డీపీఓ బిక్షపతి, కమిటీ సభ్యులు, సం బంధిత శాఖల అధికారులు పా ల్గొన్నారు.

## పెద్ద సిద్దాపూర్‌లో పేరుకుపోతున్న బురద..
## అస్తవ్యస్తంగా మారిన రహదారులు.

గ్రామ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్తుల ఆరోపణ.




బెజ్జూర్: ఆగస్టు 25, ( ):కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలంలోని పెద్ద సిద్దాపూర్ గ్రామంలో రహదారులు బురదమయంగా మారడంతో గ్రామస్తులు, బాటచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదురొ్కంటున్నారు. వర్షాలు కురిసిన ప్రతిసారి గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపై పెద్దఎత్తున బురద పేరుకుపోతుండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .గ్రామంలో నెలకొన్న రహదారుల సమస్యను గ్రామ సర్పంచ్, కార్యదర్శికి పలుమార్లు తెలియజేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కనీసం రహదారులపై మొరం లేదా ఇసుక పోయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.రాకపోకలకు తీవ్ర ఇబ్బందులురహదారులపై బురద పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉందని, పాదచారులు సైతం నడవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వాహనాలు గ్రామంలోకి రావడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.గ్రామంలో అభివృద్ధి పనుల కోసం వచ్చే నిధులు ఏ విధంగా వినియోగిస్తున్నారో తమకు అర్థం కావడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలోని రహదారులు, మౌలిక వసతుల పరిస్థితి చూస్తే అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు స్పందించాలని డిమాండ్ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పెద్ద సిద్దాపూర్ గ్రామంలోని రహదారుల సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే రహదారులపై మొరం లేదా ఇసుక పోయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే గ్రామ అభివృద్ధి పనులపై సమగ్రంగా పరిశీలన చేసి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామ సర్పంచ్, కార్యదర్శిపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి కేటాయించే నిధులను సక్రమంగా వినియోగించి, మౌలిక వసతులను మెరుగుపరిచి గ్రామ అభివృద్ధికి అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బోనాల పండుగ సందర్భంగా విజేతలకు నగదు బహుమతులు బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య

చిన్నంబావి ఆగస్టు 25చిన్నంబావి మండలంలోని వెల్లటూర్ గ్రామంలో మంగళవారం గ్రామదేవతలకు బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ ప్రహర్షాదేవి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని క్రీడాకారులకు బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.పోటీల్లో నాయుడు టీం ప్రథమ బహుమతి, గంగాధర టీం ద్వితీయ బహుమతి సాధించాయి. విజేతలకు నిర్వాహకులు ప్రథమ బహుమతిగా రూ.2,000, ద్వితీయ బహుమతిగా రూ.1,000 నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను నిర్వాహకులు అభినందించారు.







## ఘనంగా రిజియన్ చైర్మన్ విజిట్ అమ్మపల్లి పాఠశాల లో 6800 విలువ తో

వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం
వడ్వాట్ పాఠశాల విద్యార్థులకు
జామెంట్రీ బాక్సు, పెన్సిల్ రబ్బర్లు పంపిణీ
ముఖ్యఅతిథిగా పాల్గొన్న రీజన్ చైర్మెన్ వి ఎన్ . ప్రతిభ సంకల్ప
కే సి జి ఎఫ్ శ్రీకర్ నాగ సావిత్రి గారు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 2 నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సేవ కార్యక్రమంలో భాగంగా నేదు మంగళవారం నాడు వాసవి క్లబ్ జిల్లా వి 108 ఏ రీజినల్ చైర్మన్ అధికార






పర్యటనలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వి ఎన్. ప్రతిభ సంకల్ప కేసీజి ఎఫ్ నాగ సావిత్రి రీజియన్ చైర్మన్ గారికి, వచ్చిన అతిథులకు స్వాగతం పలుకుతూ.. వాసవి మాత దేవాలయంలో



ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అతిథులచే వాసవి దేవాలయం లో బీదలకు బియ్యం పంపిణీ,బ్రాహ్మణులకు (అయ్య వారికి ) వస్త్రాదానంఅనంతరం మాగనూరు మండలం ప్రాథమిక పాఠశాల అమ్మపల్లి నందు కీ.శే .మన్నాని అంపయ్య గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం,అనంతరం శ్రీమతి ౘ శ్రీ ఆలంపల్లి పద్మావతి విజయ్ కుమార్ బాలాజీ జనరల్ స్టోర్ వారిచే అమ్మపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాల వేదిక గా విద్యార్థులకు రేన్ కోట్స్ పంపిణీరీజియన్ సెక్రటరీ నీలకాంత్ సార్ చే 2 చెస్ బోర్డు పాఠశాల వారికి అప్పగింత.. మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా పాఠశాల లో 10 వ తరగతి 2025-26 వ సం. రం లో పదవ తరగతి పూర్తి అయి ప్రతిభ కనపరిచిన ప్రథమ, ద్వితీయ,తృతీయ విద్యార్థిని విద్యార్థులకు దాత క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ మన్నాని నాగరాజ్ సహకారంతో సిల్వర్ మెడల్ మరియు మెమొంటో అందజేత అలాగే జోన్ చైర్మన్ సిల్వర్ స్టార్ కెపిజిఎఫ్ బెండే సత్యవతి మేడంమరియు నారాయణ పేట జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి కొత్త మీరాబాయి కొత్త జగదీష్ గుప్త సహకారం తో 7 వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు జామెంట్రీ బాక్స్,పెన్నులు,6 వ తరగతి విద్యార్థులకు పెన్సిల్స్, రబ్బర్లు పంపిణీఈ సందర్భంగా విచ్చేసినముఖ్య అతిథి జిల్లా వి 108 ఏ రీజినల్ చైర్మన్ శ్రీకర్ నాగ సావిత్రి గారు మాట్లాడుతూ..వాసవి క్లబ్ సేవ కార్యక్రమాలు కుల, మత బేధం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా బీద వారికి, పాఠశాల విద్యార్థులకు, అనాద పిల్లలకు మొదలగు వారికి సేవ చేస్తామని, ఇక్కడ ఏ అవకాశమున్న మాకు తెలియజేస్తే మా క్లబ్స్ దాదా సహాయ సహకారం ఉంటుందని,ఈ 2026 సం. మక్తల్ వాసవి క్లబ్ వారు క్లబ్ సేవలు చాలా బాగ చేస్తున్నారని, మా రీజియన్ పరిధిలో అన్ని క్లబ్స్ తో పాటు వీరు కూడ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ...రీజియన్ అధికారిక పర్యటనలో భాగంగా మారుమూల గ్రామాలలో మక్తల్ వాసవి క్లబ్ వారు దాత ల సహకారంతో పాఠశాల వాటర్ ట్యాంక్ పర్మినెంట్ గా ఉంటుందని, విద్యార్థులకు వర్షం దృష్ట్యా రేన్ కోర్టులు, రోజు రాయటానికి స్టేషనరీ తన చేతుల మీద ఇవ్వడం సంతోషంగా ఉందని, తన సహాయ,సహకారాలు వాసవి క్లబ్ కు ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.రీజియన్ సెక్రెటరీ నీలకాంత్ మాట్లాడుతూ..వాసవి క్లబ్ సేవలు అవసరం ఉన్నచోట ఇవ్వడం వలన అందరు భాగస్వాములు అవుతారని,సద్వినియోగం చేసుకోన్న వారు కూడ తలుచు కుంటారని, నేడు అమ్మపల్లి పాఠశాలకు రెండు చెస్ బోర్డులు కూడా ఇస్తానని ఈ సందర్భంగా తెలిపారు.జోన్ చైర్మన్ బెండే సత్యవతి మేడం మాట్లాడుతూ..ఈ సం. లో వాసవి క్లబ్ వారు సేవలు బాగా చేస్తు, ప్రజల్లోకి తీసుకెళ్లడం క్లబ్ పెద్దలు,ఆర్ సి శ్రీకార్ సార్ సహకారం ప్రతి క్లబ్ కు ఉండడం శుభపరిణామం అని, వడ్వాట్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జామెంట్రీ బాక్సులు పెన్సిల్ ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు తెలిపారు.జిల్లా జాయింట్ ట్రెజరర్ మనసాని నాగరాజు మాట్లాడుతూ.మా వాసవి క్లబ్, వనిత లు సేవ కార్యక్రమాలు చేయడం, అందులో తన తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ పర్మినెంట్ ప్రాజెక్టు ఇచ్చి సేవలో పాలు పంచుకున్నందుకు సంతోషంగా ఉందని,ప్రతి సం. సేవ కార్యక్రమాలు స్వతగ ఇస్తున్నానని ఈ సందర్భంగా వారు తెలిపారు. వాసవి క్లబ్ అధ్యక్షుడు మెడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ..కార్యక్రమనికి సహకరించిన దాతలకు, విచ్చేసిన అతిథులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరి కృష్ణ,కార్యదర్శి కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాళంపల్లి పవన్ కుమార్, వాసవి క్లబ్ సభ్యులు ఆలంపల్లి రంగనాథ్, అమ్మపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వడ్వాట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం,కొ్ట శ్రీనివాస్, భీమ్ రెడ్డి,డి హెచ్ జి అమ్మన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## డిజిపి కార్యాలయంలో ఆర్టీఐ ప్రకంపనలు
## పోలీసు శాఖ బండారం బయటపెట్టేలా బాధితుడి కొరడా!

మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల పొలిస్ అధికారుల
అక్రమాలపై నిగ్గు తేల్చేందుకు చట్టం అస్త్రం..
ఉచితంగా సమగ్ర సమాచారం ఇవ్వాల్సిందేనంటూ డిజిపి
ఆఫీసులోని పిఐఓ అధికారికి పదునైన దరఖాస్తు!




హైదరాబాద్: ఆగస్టు 25 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం డిజిపి ఆఫీస్ వేదికగా బ్యూరోక్రసీ వ్యవస్థను కదిలించేలా ఓ పౌరుడు సంధించిన సమాచార హక్కు చట్టం ఆర్టీఐ దరఖాస్తు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. పరిపాలనలో పారదర్శకత లోపించడం, కిందిస్థాయి అధికారుల ఏకపక్ష నిర్ణయాలు, బాధ్యతారహిత్య ధోరణిపై ఓ బాధితుడు చట్టపరంగా సంధించిన ప్రశ్నల పరంపర పోలీసు శాఖలో వణుకు పుట్టిస్తోంది. మంచిర్యాల మరియు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు చెందిన వివిధ అధికారుల అక్రమాలు, వారు చేస్తున్న తప్పులను నిగ్గుతేల్చే క్రమంలో డిజిపి కార్యాలయ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి ఏకంగా 28 పదునైన అంశాలతో కూడిన దరఖాస్తును సమర్పించడం ప్రస్తుతం ప్రింట్ మీడియా సర్కిళ్లలో హాట్ టాపిక్‌గా మారింది.భారత రాజ్యాంగం పౌరులకు ప్రసాదించిన భావప్రకటన స్వేచ్ఛ అధికరణ 19 జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ అధికరణ 21 అలాగే చట్టం ముందు సమానత్వపు హక్కు అధికరణ 14 నినాదాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ దరఖాస్తును రూపొందించారు. గత సంవత్సరం 2025 జనవరి మొదటి తేదీ నుండి ప్రస్తుత సంవత్సరం 2026 ఆగస్టు వరకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రధాన కార్యాలయంలో తాను సమర్పించిన ప్రతి దరఖాస్తు, ప్రతి ఫిర్యాదుకు సంబంధించిన సమగ్ర చిట్టాను బయటపెట్టాలని దరఖాస్తుదారుడు డిమాండ్ చేశారు. ఈ కాలవ్యవధిలో తాను సమర్పించిన దరఖాస్తులకు కేటాయించిన ప్రత్యేక సంఖ్యలు, నమోదు చేసిన తేదీలు, ఆయా దరఖాస్తులు ఏయే కిందిస్థాయి అధికారులకు బదిలీ అయ్యాయి అనే పూర్తి వివరాల పట్టికను కోరడం అధికారుల్లో గుబులు పుట్టిస్తోంది.ముఖ్యంగా మంచిర్యాల మరియు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించిన వివిధ అధికారులపై తాను గత సంవత్సరం నుంచి ఇప్పటివరకు అందజేసిన ఫిర్యాదుల సంఖ్య, వాటిపై జరిగిన విచారణ పురోగతికి సంబంధించిన పూర్తి ఫైల్ గమనికల నకలు ప్రతులను అందించాలని కోరారు. ప్రధాన కార్యాలయం నుండి బదిలీ చేయబడిన ఉత్తర్వులు ఆయా జిల్లాల్లోని ఏయే పోలీసు అధికారులకు చేరాయి? వాటికి సంబంధించిన హోదా, పేర్లు మరియు రశీదుల వివరాలు ఎక్కడని నిలదీశారు. నా ఫిర్యాదులపై విచారణ జరిపిన అధికారులు ఏ పోలీసు స్టేషన్ పరిధిలో దర్యాప్తు చేపట్టారు, ఆ సమయంలో రికార్డైన దృశ్యరూప సి.సి. పుటేజ్ సమాచారాన్ని నిబంధనల ప్రకారం కాంపాక్ట్ డిస్క్ సి.డి రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేయడం గమనార్హం.విచారణ పూర్తి చేసిన తర్వాత సంబంధిత అధికారులు హైదరాబాద్ పోలీసు శాఖ ప్రధాన కార్యాలయానికి పంపించిన తుది నివేదికలు, రాతపూర్వక నకళ్లు, ధృవీకరించిన ప్రతులను బహిర్గతం చేయాలని కోరారు. ఒకవేళ నా దరఖాస్తులపై సమాచారం ఇవ్వడంలో లేదా తదుపరి చర్యలు తీసుకోవడంలో సంబంధిత అధికారులు ఏవైనా సొంత నిర్ణయాలు తీసుకుని ఉంటే, ఆ నిర్ణయాలకు గల బలమైన కారణాలు మరియు అధికారిక ఉత్తర్వుల వివరాలు తెలపాలని స్పష్టం చేశారు. పోలీసు శాఖ ప్రధాన కార్యాలయం నుండి జారీ చేయబడిన అన్ని అంతర్గత జ్ఞాపికలు, లేఖల పూర్తి నకలు ప్రతులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆర్టీఐ రూల్స్ 2012 మరియు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 7.5 ప్రకారం.. దరఖాస్తుదారునికి తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి జిరాక్స్ ఖర్చులు, ఆర్టీఐ ఫీజుల నుండి పూర్తి మినహాయింపు ఉంటుందని దరఖాస్తుదారుడు గట్టిగా వాదించారు. సమాచారం చాలా పేజీలు ఉన్నాయనే సాకుతో బీపీఎల్ అభ్యర్థుల నుండి ఎటువంటి ఫీజులు వసూలు చేయడానికి వీలులేదని, జీవో నంబర్ 454 ఏమాత్రం చెల్లదని, ఏ ప్రభుత్వ జీవోలు కూడా కేంద్ర చట్టం కంటే ఎక్కువ కాదని తేల్చిచెప్పారు. యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ విశ్వాస్ బంబుర్కర్ కేసులో ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకిస్తూ, సమాచారం ఇవ్వకుండా తప్పించుకునే విధంగా సెక్షన్ 7..9ను ఉపయోగించరాదని హెచ్చరించారు.సమాచారం ఇవ్వడంలో విఫలమైనా, తప్పుడు లేదా అసంపూర్తి సమాచారం అందించినా చట్టంలోని సెక్షన్ 21.1 ప్రకారం బాధ్యులైన అధికారులకు రూ. 2,500 జరిమానా విధించబడుతుందని గుర్తుచేశారు. సెక్షన్ 6.2 ప్రకారం సమాచారం అడిగే హక్కు పౌరులదని, అది ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించే అధికారం అధికారులకు లేదని స్పష్టం చేశారు. నిర్దేశిత 30 రోజుల కాలపరిమితిలోగా తెలుగు భాషలో, ప్రతి పేజీని ధ్రువీకరించి సమస్త సమాచారాన్ని అందించాలని, లేనిపక్షంలో ఉన్నత వేదికలను ఆశ్రయించి చట్టపరమైన పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ దరఖాస్తు ద్వారా తేల్చిచెప్పారు. ఈ పరిణామంతో పోలీసు శాఖలోని సంబంధిత వర్గాల్లో తీవ్ర కలకలం రేగుతోంది.

## పత్తికొండ గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి... ఏఐటీయూసీ.




ఆగస్ట్ 25 : పత్తికొండ :పత్తికొండ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మిక సంఘం ఏఐటీయూసీ (అనుబధం) ఆద్వర్యంలో 25-08-2026న పత్తికొండ గ్రామ పంచాయతీ ఈవో గారికి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పత్తికొండ గ్రామ పంచాయతీ లో ప్రజల ఆరోగ్యం కోసం, ఊరి పరిశుభ్రత కోసం పగలు, రాత్రి ˆమిస్తున్నారు. గ్రామపంచాయతీ లో చాలా సంవత్సరాల నుండి ఎలక్ట్రిషన్ , వాటర్ మెన్, పారిశుధ్య కార్మికులుగా పని చేయుచున్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో నిత్యవసర ధరలు భారీగా పెరిగడం వల్ల కుటుంబాలు గడవక, పోషించుకోలేక ఆకలితో అలమటిస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

### డిమాండ్స్

1)గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలి. 2)పంచాయతీ కార్మికుల వేతనాలు ఒకే విడతలో చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు అందేలా శాశ్వత జీవో తీసుకురావాలి. 3)కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఉచిత భీమ సౌకరం కల్పించాలి. 4) కార్మికులకు నెలకు మూడు సెలవులు ఇవ్వాలి. 5)గ్రామపంచాయతీలో పని చేసే కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోవడానికి పక్క గృహాలను మంజూరు చేయాలి. ఈ డిమాండ్లను గ్రామపంచాయతీ పై అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పత్తికొండ గ్రామపంచాయతీ ఈవో సార్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్ కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి యు కారుమంచి ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష , కార్యదర్శులు జి.నెట్టికంఠయ్య హెచ్.రంగన్న ఏఐటియుసి తాలూకా గౌరవ అధ్యక్షులు బి.మాదన్న ఏఐటీయూసీ గ్రామపంచాయతీ కార్మికులు , వచ్చురప్ప నాగేష్ రామాంజిని,అంజి , నరసింహ, పెద్ద వీరన్న రామచంద్ర రంగస్వామి బాలకృష్ణ, నాగవేణి రంగమ్మ తదితరులు పాల్గొన్నారు

# పత్తికొండలోనే మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలి

కంబలపాడుకు తరలించాలనే ఎమ్మెల్యే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి....

సీపీఐ జిల్లా కార్యదర్శి

బి.గిడ్డయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబిర్ భాష....



పత్తికొండ ఆగస్టు..25 : పత్తికొండ:పత్తికొండకు కేటాయించిన మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను పత్తికొండ పట్టణంలోనే ఏర్పాటు చేయాలని, దానిని మారుమూల గ్రామమైన కంబలపాడుకు తరలించాలనే నిర్ణయాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షాబిర్ భాష డిమాండ్ చేశారు. మంగళవారం పత్తికొండ నాలుగు స్తంభాల కూడలిలో ఏఐఎస్ఎఫ్--ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను పత్తికొండలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సిద్ధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి బి. గిడ్డయ్య, షాబిర్ భాష ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 10 మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలలు మంజూరు కాగా, కర్నూలు జిల్లాకు రెండు పాఠశాలలు కేటాయించారని తెలిపారు. అందులో ఒకటి మంత్రాలయంలో బాలికల గురుకుల పాఠశాలకు, మరొకటి పత్తికొండకు బాలుర గురుకుల పాఠశాలకు కేటాయించారని చెప్పారు.అయితే పత్తికొండకు కేటాయించిన మహాత్మ జ్యోతిరావు గురుకుల పాఠశాలను పత్తికొండ పట్టణంలో ఏర్పాటు చేయకుండా ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తన సొంత గ్రామమైన కంబలపాడుకు తరలించేందుకు ప్రయత్నించడం అన్యాయమని వారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కూడా లేని మారుమూల ప్రాంతానికి గురుకుల పాఠశాలను తరలిస్తే పత్తికొండ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును, ప్రజల అవసరాలను పక్కన పెట్టి సొంత రాజకీయ ప్రయోజనాలు, వ్యక్తిగత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వడం ఎంతమాత్రం సమంజసం కాదని వారు మండిపడ్డారు. పత్తికొండకు కేటాయించిన పాఠశాలను పత్తికొండలోనే ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని హెచ్చరించారు. పత్తికొండ ప్రజల హక్కును హరిస్తే విద్యార్థి, యువజన సంఘాలు చూస్తూ ఊరుకోవని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం, ఎమ్మెల్యే స్పందించకపోతే ఈ అంశాన్ని రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని, దశలవారీగా ఆందోళనలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పత్తికొండకు కేటాయించిన గురుకుల పాఠశాల పత్తికొండలోనే ఏర్పాటు చేయాలి --- కంబలపాడుకు తరలించే నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజా సాహెబ్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి లు శరత్. రంగస్వామి. వీరేష్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య మండల సహాయ కార్యదర్శులు పెద్ద ఈరన్న. గిడ్డయ్య గౌడు రైతు సంఘం నాయకులు సురేంద్రకుమార్ ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య ఏ ఐ వై ఎఫ్ నాయకులు పెద్దయ్య ఉపేంద్ర ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ ప్రజా సంఘాల నాయకులు మాదన్న ఉరుకుంద నరసింహులు ఉచ్చన్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో క్షీణిస్తున్న పారిశుధ్యం చర్యలు చేపట్టని కార్యదర్శులు ప్రత్యేక అధికారులు



రేపల్లె రూరల్ మండలం ఆగస్టు 25 బాపట్ల జిల్లా ఇన్చార్జ్ గ్రామాల్లో సర్పంచ్ల పాలన ముగిసినప్పటినుండి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ఊరు చివర సరైన డంపింగ్ యార్డ్ లేకపోవడంతో గ్రామాల్లో సేకరించిన చెత్తను ఎక్కడపడితే అక్కడ ఊరు చివర గుట్ట గుట్టలుగా చెత్తాచెదారాన్ని పడవేశారు దీంతో పారిశుధ్యం క్షీణిస్తూ ఉన్నది పరిసరాలు పరిశుభ్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా గ్రామపంచాయతీలలో పారిశుధ్య మెరుగుపరచాలని ప్రకటనలు ఆదేశాలు జారీ చేసినప్పటికీ రేపల్లె నియోజకవర్గం లోని పలు గ్రామాలలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటమే కాకుండా సరి అయిన పర్యవేక్షణ ప్రత్యేక అధికారుల పాలనలో లేకపోవడం కొట్టవచ్చినట్టు కనపడుతుంది గతంలో పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ ఉండేవారు అయితే ఇటీవల కాలంలో సర్పంచ్ల పదవీకాలం ముగిసిన తర్వాత ఆయా గ్రామ పంచాయతీలకు ఎంపీడీవోలు పంచాయతీల విస్తరణ అధికారులు ఎమ్మార్వోలు డిప్యూటీ తాసిల్దారులు డిప్యూటీ గ్రామ విస్తరణ అధికారులు ప్రత్యేక అధికారులుగా నియమితులైనప్పటినుండి ఆయా గ్రామ పంచాయతీలలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాలలో పారిశుధ్యం క్షీణించి ప్రజలు వ్యాధుల బారిన పడే పరిస్థితులు గ్రామాల్లో కనిపిస్తున్నాయని ప్రజలు అంటున్నారు గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా గ్రామాలలో డంపింగ్ యార్డులు లేక రోడ్డు మార్జిన్లలో రోడ్లకు ఇరువైపులా చెత్తాచెదారాన్ని పడవేసి ఉండటంతో పారిశుధ్యం రోజురోజుకు క్షీణిస్తూ ఉన్నది దీనిపై ప్రత్యేక అధికారులు ఎలాంటి శ్రద్ధ చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో ఉండవలసిన విధంగా లేవని పారిశుధ్యం తో పాటు డ్రైనేజీ త్రాగునీరు ఇతర మౌలిక వసతులు కల్పించడంలో ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు శ్రద్ధ వహించటం లేదనేది గ్రామాల్లో క్షీణిస్తున్న పారిశుధ్యమే ఇందుకు నిదర్శనం ..

## హిందూ ధర్మ రక్షణకు కృషి చేయాలి గ్రామ ధార్మిక సమితులను బలోపేతం చేయాలి జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ

బాపట్ల జిల్లా ఇన్చార్జి బాపట్ల కర్లపాలెం ఆగస్టు 25 న్యూస్ ప్రతినిధి సమరసత సేవా ఫౌండేషన్




సత్సంగ కార్యక్రమం కర్లపాలెం మండలం గణపవరం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (శివాలయం) లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కన్వీనర్ పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ హిందూ ధర్మంపై అవగాహన పెంచుతూ ప్రతి గ్రామం లో గ్రామ ధార్మిక సమితి 22 మంది సభ్యులతో అర్చకులు కుల పెద్దలు పురోహితులు ధార్మిక రంగ ప్రముఖులు భజన గురువులు దేవాలయ కమిటీ సభ్యులు తో ఏర్పాటు చేసుకొని మన సంస్థ కార్యక్రమాలైనా సత్సంగం సామూహిక హారతులు వారం వారం భజనలు జరిగే విధంగా చూస్తూ హిందూ ధర్మ రక్షణకు పాటుపడాలని వారు సందేశం ఇచ్చారు సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక నిధులతో 820 దేవాలయాలు నిర్మాణాలు చేసి ఏ కులస్తుల కైతే దేవాలయాలు నిర్మించాము ఆ కులస్తులనే టీటీడీ ద్వారా అర్చక శిక్షణ ఇప్పించి వారిని అర్చకులుగా అప్పాయింట్ చేసి 5000 గౌరవ వేతనం ఇప్పించటం జరుగుతుందని తద్వారా ఆ కాలనీలో హిందూ ధర్మం చక్కగా వర్ధిల్లుతుందని అన్నారు. కావున హిందువులందరూ కులభేదాలు లేని హిందూ ధర్మం కోసం కృషి చేయాలి అన్నారు. ఈనెల 23వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు జరుగుతున్న ధర్మ రక్ష కంకణ ధారణ కార్యక్రమాన్ని కూడా ఈ దేవాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు, కర్లపాలెం మండల కన్వీనర్ నందిపాటి శివనాగమల్లేశ్వరావు గ్రామ ధార్మిక సమితి సభ్యులు తుమ్మల మురళీమోహన్ తుమ్మల బాపినీడు తదితరులు పాల్గొన్నారు

## జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం...

రేపల్లె బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ శ్రీనివాసరావు రోడ్డు ప్రమాదంలో మృతి.



రేపల్లె ఆగస్టు 25 పతినిధి బాపట్ల జిల్లా : గత 40 సంవత్సరాలుగా రేపల్లె జీవిత బీమా కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్ గా బొర్రా శ్రీనివాసరావు (57) మృతి చెందారు. శ్రీనివాసరావు విధులు నిర్వహిస్తూ బాపట్ల టు రేపల్లెకు మోటార్ సైకిల్ పై వస్తున్న సమయంలో (ఎన్ హెచ్ 216) పై నేషనల్ హైవే మీద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసి రేపల్లె ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. చికిత్స పొందుతూ వైద్యశాలలోనే శ్రీనివాసరావు తుది శ్వాస విడిచారు. ఈయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు . ఈయన మృతి జీవిత బీమాకు పాలసీదారులకు తీరనిలోటని ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ , కార్యాలయ సిబ్బంది ఎల్ఐసి ఏజెంట్లు తమ ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

## శరవేగంగా సాగుతున్న రేపల్లె రైల్వే స్టేషన్ ఆదర్శ అమృత్ అభివృద్ధి పనులు

ఫుడ్ బ్రిడ్జి పనులు వేగవంతం



రేపల్లె రైలు పేట ఆగస్టు 25 : ఆదర్శ అమృత 2.0 లో భాగంగా రేపల్లె రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 25 కోట్ల రూపాయలు నిధులతో ఆధునిక వసతులతో రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చక చకా సాగుతున్నాయి ఇప్పటికే రెండో నెంబర్ ప్లాట్ఫారం పనులు పూర్తికాగా దక్షిణం వైపు ఆర్టీసీ బస్టాండ్ వైపు నుండి స్టేషన్ లోపలికి వచ్చే విధంగా ప్రవేశ ద్వారాలను ఏర్పాటు చేశారు బ్రిటిష్ కాలం నాటి ప్రయాణికులు రాకపోకలు సాగించే రైల్వే ఫుట్ బ్రిడ్జిని తొలగించి దాని స్థానంలో ఆధునిక వసతులతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టారు అవి శరవేగంగా సాగుతున్నాయి ఇప్పటికే రైల్వే స్టేషన్ రిజర్వేషన్ కౌంటర్ బుకింగ్ కౌంటర్ ప్రయాణికులు వేచి ఉండే గదులు నిర్మాణం పూర్తికాగా స్టేషన్ ఆవరణలో ఉన్న పార్కింగ్ స్థలాన్ని ఆధునీకరించి నూతనంగా విశాలమైన వారికి షెడ్ నిర్మాణ పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం రైల్వేస్టేషన్లో ఒకటో నెంబర్ ప్లాట్ఫారం వద్ద ప్లాట్ఫారం పై కప్పు ఇనుప రాడ్లతో నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయి పాత భవనాలను తొలగించి కొత్త భవనాలను నిర్మిస్తూ ఉన్నారు ఇప్పటికే 50 శాతం పైగా పనులు పూర్తయ్యాయి దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు ఇంజనీరింగ్ అధికారులు ఇటీవల రేపల్లె రైల్వే స్టేషన్ ను సందర్శించి జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు వచ్చే సంవత్సరం మార్చి నెలాఖరు నాటికి స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు తెలిపారు ఇటీవల రేపల్లె ప్రాంత బిజెపి నాయకులు కూడా రేపల్లె రైల్వే స్టేషన్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రస్తుతం రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా ఆధునిక వసతులతో నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతూ ఉన్నాయి రేపల్లె డెల్టా ప్రాంతంలో తీర ప్రాంత వాసులకు అటు కృష్ణాజిల్లా ప్రజలకు అందుబాటులో ఉండే ఏకైక రైల్వే స్టేషన్ రేపల్లె రైల్వే స్టేషన్ ను ఆధునిక వసతులతో చేపట్టడం పట్ల తీర ప్రాంత ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేసి బ్యాంకు రుణాలు అందజేయాలి.

దళితులకు ఇళ్ల స్థలాలు

పంపిణీ చేసి. గృహ నిర్మాణాలు చేపట్టాలి.



రేపల్లె ఆగస్టు 25 ప్రతినిధి : కులవివక్ష, అంటరానితనం నుంచి పూర్తిగా నిర్మూలన కావాలని దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షుడు వాగోలు బాబురావు, కార్యదర్శి దాసి నాగేశ్వరరావు, జిల్లా సిపిఐ కార్యదర్శి సింగరకొండ అన్నారు. రేపల్లె ఆర్డీవో కార్యాలయంలో రేపల్లె ఆర్డీవో శ్రీదేవికి వినతి పత్రాని సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్డీవో కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి, గుర్రం జాషువా, పుచ్చలపల్లి సుందరయ్య వంటి ఎందరో మహానీయులు కులవివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం పోరాడి ప్రజలను సమీకరించారని కరపత్రంలో పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం కొంతమేర మార్పు వచ్చినా కులవివక్ష నేటికీ అనేక రూపాల్లో కొనసాగుతోందని, పలు ప్రాంతాల్లో పెత్తందారీతనం రాజ్యమేలుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళలను చిన్నచూపు చూడటం, ఉన్నత చదువులు చదివిన అధికారులు సైతం వివక్ష ఎదుర్కోవడం, విద్యాలయాల్లో పాలకులు, యజమానులే కులతత్వాన్ని పెంచిపోషించడం వంటివి ఇప్పటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. దళితులను పాలకపార్టీలు రాజకీయ సాధనాలుగా వాడుకుంటున్నాయని, ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ నిధుల కేటాయింపు, విడుదల, ఖర్చులో తీవ్ర వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. “కులం పునాదుల మీద ఒక జాతిని గానీ, ఒక నీతిని గానీ నిర్మించలేరు. ఎవరైనా ఆ విధంగా ప్రయత్నిస్తే అది విఫలం కాక తప్పదు” అన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలకు విరుద్ధంగా కొందరు కుల అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని, అంబేద్కర్కు నివాళులు అర్పిస్తూనే పాలకపార్టీలకు అనుకూలంగా మారుతున్నారని వారు మండి పడ్డారు పడ్డారు . అగ్రకులాల ఆధిపత్యానికి మూలమైన బీజేపీతో చేతులు కలపడం అన్యాయమని, రాష్ట్రంలో అగ్రకులాల వివక్షకు వ్యతిరేకంగా అందరినీ కలుపుకొని దళిత హక్కుల పోరాట సమితి కృషి చేస్తున్నట్టు వివరించారు. గుర్తుచేసింది. కమిషన్ పలు గ్రామాల్లో పర్యటించి, వివక్ష ఉన్నట్టు గుర్తించి నివారణ చర్యలు సూచించినా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని చిత్తశుద్ధితో అమలు చేయలేదని వారు ఆరోపించారు. నేటికీ దళిత కాలనీలలో మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, మరుగుదొడ్లు, సొంత ఇళ్ళు వంటి కనీస సదుపాయాలు లేవని, భూమి సమస్యపై కోనేరు రంగారావు కమిషన్ దళితులు సాగుచేసుకుంటున్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని సిఫారసు చేసినా అమలు కావడం లేదని పేర్కొన్నారు. దళితులు మరణిస్తే గౌరవంగా అంత్యక్రియలు చేసేందుకు స్మశానాలు లేని వాడలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం దళిత హక్కుల పోరాట సమితి ప్రభుత్వానికి ఈ కింది డిమాండ్లు పరిష్కరించాలని కలెక్టర్ వినోద్ కుమార్కు వినతి పత్రాన్ని సమర్పించారు. దళితుల స్మశాన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. భూమిలేని ప్రతి కుటుంబానికి రెండెకరాల భూమి ఇవ్వాలి. కులాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలి; మతం పేరుతో వేధింపులు ఆపాలి. ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో పోలీస్ శాఖ నిర్లక్ష్యం లేకుండా చూడాలని. దళిత వాడలలో మూతపడిన ప్రాథమిక పాఠశాలలను పునరుద్ధరించాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల స్కాలర్షిప్లు పెంచాలి. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి. దళిత మహిళలను కించపరుస్తూ మాట్లాడే అహంకార ధోరణిని అరికట్టాలి. ఎస్సీ, ఎస్టీ సబ్ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్స్‌ను పునరుద్ధరించాలి. పై సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలని, కులంతో నిమిత్తం లేకుండా అన్ని కులాల్లోని అభ్యుదయవాదులు ముందుకొచ్చి సహకరించాలని దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా అధ్యక్షుడు వాగోలు బాబురావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి బాపట్ల జిల్లా కార్యదర్శి దాసి నాగేశ్వరరావు, సిపిఐ రైతు సంగం నాయకులు చీరాల సూర్యనారాయణ రెడ్డి, దేవిశెట్టి. రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయిన దళితుల చిరకాల వాంఛ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్




రేపల్లె ఆగస్టు 25 ప్రతినిధి బాపట్ల జిల్లా : రేపల్లె తీర ప్రాంత దళితుల చిరకాల స్వప్నమైన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులు గత కొంతకాలంగా అసంపూర్తిగా మధ్యలోనే కాంట్రాక్టర్ నిలిపివేశారు గత వైసీపీ ప్రభుత్వంలో ప్రారంభమైన బిఆర్ అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణం పనులు దాదాపు నిరంతరాయంగా జరుగుతూ ఉన్న సమయంలో మారిన రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అప్పటివరకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న భవన నిర్మాణ పనులు ఇటీవల నిలిచిపోయాయి ముఖ్యంగా నిధులు కొరత కారణంగా ఈ ఏడాది ఏప్రిల్ లో ప్రారంభించవలసిన అంబేద్కర్ భవనం నిర్మాణం అర్థవంతరంగా అసంపూర్తిగా మధ్యలోనే నిలిచిపోయింది అప్పటి రాజ్యసభ సభ్యులు మాజీ మంత్రివర్యులు మోపిదేవి వెంకటరమణ రావు ఎంపీ పండు నుండి 45 లక్షల రూపాయలు అంచనాతో నిర్మాణ పనులు 2023 సంవత్సరంలో ప్రారంభమై 2025 వరకు వేగంగా జరుగుతూ ఉన్న అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణ పనులు గత కొంతకాలంగా నిలిచిపోవడంతో అంబేద్కర్ దళిత యువజన సంఘాలు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు ఇటీవల అంబేద్కర్ దళిత యువజన సంఘాల నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ ను రేపల్లెలో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నిలిచిపోయిన అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణ పనుల గురించి ఆయన దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది ఇందుకు స్పందించిన మంత్రి సత్య ప్రసాద్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి డిసెంబర్ నాటికి భవన నిర్మాణాన్ని పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఆ దిశగా త్వరలో నిధులు మంజూరై అంబేద్కర్ భవన నిర్మాణ పనులు తిరిగి ప్రారంభం అవుతాయని అంబేద్కర్ దళిత యువజన సంఘాలు ఆశిస్తున్నారు

## ముసాయిదా జాబితా నుంచి లక్షల ఓట్లు తొలగింపు



బాపట్ల జిల్లా ఇంచార్జ్ బాపట్ల గుంటూరు ఆగస్టు 25 ప్రతినిధి ఉమ్మడి గుంటూరు జిల్లాలో బోగ స్ ఓట్లు ఏరు వేత జరిగింది పల్నాడు జిల్లాలో సుమారు 1.91 లక్షల ఓట్ల తొలగించగా ప్రస్తుతం 15.49 లక్షల ఓటర్లు ఉన్నారు బాపట్ల జిల్లాలో 1.10 లక్షల ఓట్లు తొలగించగా 9.40 లక్షల మంది మిగిలారు ఇక గుంటూరు జిల్లాలో అత్యధికంగా రెండు లక్షల 37 వేల ఓట్లను అధికారులు జాబితా నుంచి తొలగించారు దీంతో ఇక్కడ ఓటర్ల సంఖ్య 15.6 లక్షలు మంది. మాత్రమే ఓటర్ల గా ఉన్నట్లు అధికారులు తెలిపారు

## స్వచ్ఛ ఆంధ్ర అవార్డులలో బీచ్ లు ఎకో టూరిజశీలను చేర్చండి జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె బాపట్ల ఆగస్టు 25 : స్వచ్ఛ ఆంధ్ర అవార్డు కోసం ఈనెల 26 నుంచి 31వ తేదీ వరకు నామినేషన్లు సేకరిస్తున్నట్లు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ మీడియా కాన్ఫరెన్స్లో తెలిపారు 21 విభాగాల్లో అవార్డులు అందించనున్నామని సత్యత గత ఎనిమిది నెలల ప్రగతిని పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు . స్వచ్ఛ బీచ్ లు ఏ కో టూరిజం వంటి విభాగాలను చేర్చాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు

## ఈనెల 31న వేమూరులో జాబ్ మేళా--ఎండిఓ ఎస్. వెంకటరమణ



బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె వేమూరు ఆగస్టు 25 .. ప్రతినిధి : నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో ఈ నెల 31వ తేదీన జాబ్ మేళా జరుగుతుందని భట్టిప్రోలు ఎంపీడీవో ఎస్ వెంకటరమణ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు సూచనల మేర ప్రభుత్వ జూనియర్ కళాశాల వేమూరు నందు ఈ జాబ్ మేళా జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళాకు18 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ జాబ్ మేళాకు విచ్చేయవలసిందిగా ఎండిఓ ఎస్ వెంకటరమణ తెలిపారు.

## హఫీజ్‌పేట్ లోని అర్బన్ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖా డాక్టర్ స్వర్ణకుమారి.



రంగారెడ్డి జిల్లా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. స్వర్ణ కుమారి హఫీజ్‌పేట్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది హాజరు, ఓపీ సేవలు, మందుల లభ్యత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు, అవసరమైన మందులు ఆరోగ్య సలహాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్ఓ అధికారులను ఆదేశించారు..ప్రజారోగ్య పరిరక్షణలో అర్బన్ హెల్త్ సెంటర్ల పాత్ర కీలకమని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రధాన లక్ష్యమని డా. స్వర్ణ కుమారి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్ నేషనల్ హెల్త్ మిషన్ అధికారిణి డాక్టర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బీపీ మండల్ 109వ జయంతి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .బీపీ మండల్ 109వ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణ కేంద్రంలో విగ్రహానికి ఘనంగా బీసీ సంక్షేమ సంఘం కుల సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు .బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిరియాల యాదగిరి, కార్పొరేటర్ అల్లి సుభాష్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల పితామహుడు బీహార్ ముఖ్యమంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ బిపి మండల్ చైర్మన్గా వ్యవహరిస్తూ 42 సూత్రాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి నా గొప్ప నాయకుడు 27% రిజర్వేషన్లను సాధించిన ఘనుడు మిగతా సూత్రాలు అమలు చేసేంతవరకు బహుజనులేకమై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు. బక్కతట్ల వెంకన్న యాదవ్.పట్టణ అధ్యక్షులు బిసి పుట్టా వెంకన్న గౌడ్ . ముప్పిడి మల్లికార్జున్ యాదవ్.గజ్జి అజయ్ కుమార్ .సుంకరబోయిన శివ యాదవ్ మల్లబోయిన సతీష్ యాదవ్. పున్న వీరేశం .లకటాపురం వెంకన్న. నారా బోయిన వేణు యాదవ్ గొట్టే సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

## మొక్కలతోనే స్వచ్ఛమైన వాతావరణం: ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ ఆగస్టుపర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. మంగళవారం 'వన మహోత్సవం' కార్యక్రమంలో భాగంగా నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామ సమీపంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన మొక్కలను నాటి నీరు పోసి పచ్చదనం ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం 'వికసిత్ భారత్ -2047 లక్ష్యం సాధన ధ్యేయంగా "మొక్కలు నాటుదాం -- పర్యావరణాన్ని కాపాడుదాం -- పచ్చని భవిష్యత్తును నిర్మిద్దాం" అని పిలుపునిస్తూ, ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మొక్కల పెంపకం ఎంతగానో దోహదపడుతుందని స్పష్టం చేశారు. వన మహోత్సవం కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారానే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి అధికారి విశ్వనాథ్ బుస రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతోనే ఉజ్వల భవిష్యత్తు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్గస్టుపుస్తకాలను ఇష్టంగా చదివినవారే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. మంగళవారం నేరడిగొండ మండలం వాగ్ధారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పుస్తక పఠనం వల్ల సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని, ప్రతి ఒక్కరిలో మంచి ఆలోచనలు పెంపొంది గ్రామాలు ఆదర్శంగా మారుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సెంట్రల్ లైబ్రరీ తరహాలోనే రాబోయే రోజుల్లో వివిధ ప్రాంతాల్లో పబ్లిక్ రీడింగ్ రూమ్‌లను సైతం అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. చదువు ప్రతి ఒక్కరికీ కీలకమని, యువత తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించిన వాగ్ధారిలోని సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని చెప్పారు. ప్రతి ఇంటా తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామాన్ని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో 4 వేర్వేరు విభాగాలుగా చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ట్రాక్టర్‌ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డీఎల్‌పీఓ ఫణిందర్, సర్పంచ్ విజయ్ కుమార్, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ గస్టునేరడిగొండ మండలంలోని జలపాతానికి సమీపంలో రూ. 3.5 కోట్ల వ్యయంతో చేపట్టిన కుంటాల రిసార్ట్స్ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం పరిశీలించారు. ఈ పర్యటనలో పనుల ప్రగతిని సమీక్షించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, రిసార్ట్స్ ప్రాంగణంలో పర్యాటకులకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు, అదనపు సౌకర్యాలపై తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. బోటింగ్ పాయింట్ వద్ద పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, భద్రతా ప్రమాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం



చేశారు. అనంతరం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రిసార్ట్ ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు. ఈ పర్యటనలో టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ ఇంజనీర్ ఆంజనేయులు, జిల్లా టూరిజం అధికారి రవి కుమార్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి తానాజీ, డిఆర్డీఓ రవీందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యకు జోగు రామన్న అభినందనలు



ఆదిలాబాద్ ఆగస్టు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వర్ష, కిరణ్ దంపతుల కుమార్తె దివ్య టైక్వాండోలో గోల్డ్ మెడల్ సాధించడం పట్ల మాజీ మంత్రి జోగు రామన్న హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం దివ్య నివాసానికి చేరుకున్న జోగు రామన్న ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ, చిన్న వయసులోనే టైక్వాండోలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. దివ్య సాధించిన విజయం ఆదిలాబాద్ పట్టణానికి, తల్లిదండ్రులకు, కోచ్‌లకు గర్వకారణమని పేర్కొన్నారు. దివ్య ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఆదిలాబాద్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ చూపుతున్న యువత, విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జోగు రామన్న పిలుపునిచ్చారు..మాజీ కౌన్సిలర్ రామేశ్వర్, నల్ల మహేందర్, సంజయ్, విట్టల్, ప్రకాష్, అంబదాస్,వికాస్, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన

### సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రాధాన్యతా క్రమంలో సివిల్ పనులు చేపట్టాలి

### వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

### వైద్య ఆరోగ్య శాఖలో మౌలిక వసతులు, సివిల్ పనులు, పరికరాలపై వైద్య అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు- 25: :జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మౌలిక వసతులు, సివిల్ పనులు, వైద్య పరికరాలు, ల్యాబొరేటరీలు, డయాగ్నస్టిక్ హబ్‌ల పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం



చేపడుతున్న సివిల్ పనులు భవిష్యత్ అవసరాలకు కూడా ఉపయోగపడేలా దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేపట్టాల్సిన సివిల్ పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించాలని అన్నారు. ప్రస్తుతం రోగుల సేవలకు అత్యవసరంగా అవసరమైన సౌకర్యాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరం లేని పనులకు నిధులు ఖర్చు చేయవద్దని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను అత్యంత సమర్థవంతంగా, పొదుపుగా వినియోగించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సివిల్ పనులకు సంబంధించి సుమారు రూ. 5.20 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసినందున వాటిని వేగంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏరియా ఆసుపత్రులకు పరికరాల కొనుగోలుకు నిధులుసత్తుపల్లి, మధిర ఏరియా ఆసుపత్రులకు అవసరమైన వైద్య పరికరాల కోసం మొదటి దశలో రూ. 30 లక్షల చొప్పున, కల్లూరు సి.హెచ్.సి. కి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వైద్య పరికరాల ఎంపికలో ఒకే పరికరంతో ఎక్కువ సంఖ్యలో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండేలా చూడాలని అన్నారు. పరికరాలకు గ్యారెంటీతో పాటు ప్రాథమిక నిర్వహణ, సర్వీసింగ్‌కు సంబంధించి హామీ ఉండేలా కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. కెనరా బ్యాంకు ద్వారా 10 ఆర్ఓ ప్లాంట్లు అందించేందుకు ముందుకు వచ్చినందున వాటిని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు అవసరమైన ఇతర ఆసుపత్రుల్లో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సివిల్ మౌలిక వసతుల అవసరం ఉన్న ఆసుపత్రుల్లో తక్కువ వ్యయంతో, వేగంగా ఏర్పాటు చేయగల ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ నిర్మాణా లను అవసరమైన చోట వినియోగించాలని అన్నారు. సివిల్ పనుల్లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలిఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో లేరని, వైద్యుల కుర్చీలు ఖాళీగా ఉన్నాయని ఫిర్యాదులు రావడం నివారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వైద్యుడు సమయానికి విధులకు హాజరై, ప్రత్యామ్నాయ షిఫ్ట్ వైద్యుడు వచ్చే వరకు విధుల్లో ఉండాలని సూచించారు. ప్రజలకు వైద్యుడు అందుబాటులో లేరనే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని అన్నారు. అవసరం లేని డిప్యూటేషన్లను నివారించాలని, రోగుల అవసరాలు ఉన్నప్పుడు మాత్రమే డిప్యూటేషన్లు ప్రతిపాదించాలని అన్నారు. డిప్యూటేషన్ల విషయంలో పరిపాలనా అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి సిఫార్సులకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. కొత్త పెన్షన్ల మంజూరుకు అర్హుల వివరాలను వెంటనే పంపాలిప్రభుత్వం కొత్తగా పెన్షన్లు మంజూరు చేస్తున్నందున, జిల్లాలోని అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరయ్యేలా అవసరమైన సమాచారాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి వెంటనే పంపించాలని సూచించారు. అర్హతల పరిశీలన, అవసరమైన ధృవీకరణ ప్రక్రియను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, ఒక్క అర్హుడూ ప్రభుత్వ సంక్షేమ పథకం ప్రయోజనం నుంచి మినహాయించ బడకుండా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల సమస్యలను వెంటనే నివేదించాలిఆసుపత్రుల్లో ఏ సమస్య తలెత్తినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పత్రికల్లో వార్తలు వచ్చిన తర్వాత లేదా ఇతర మార్గాల ద్వారా సమస్యలు తనకు తెలిసే పరిస్థితి ఉండకూడదని, క్షేత్రస్థాయి అధికారులు సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక సంస్థలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి స్థానిక సంస్థల ద్వారా ఆసుపత్రులను శుభ్రపరిచేలా షెడ్యూల్ రూపొందించాలని సూచించారు. ఒక వారం ఆసుపత్రులు, మరో వారం గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలను శుభ్రపరిచే విధంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు నమోదు చేయాలిఅన్ని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఏర్పాటు చేసి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ల్యాబ్ టెక్నీషియన్ల నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించాలని సూచించారు. అవసరమైన చోట తాత్కాలికంగా ఔట్‌సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ప్రాతిపదికన సిబ్బందిని నియమించేందుకు అనుమతి పొందేలా ప్రతిపాదనలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. క్షేత్ర స్థాయిలోని సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. 24 పి.హెచ్.సి. ల్లో రూ. 520.18 లక్షలతో సివిల్ పనులుఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని 24 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులను చేపట్టేందుకు సుమారు రూ. 520.18 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలను అధికారులు రూపొందించినట్లు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే 2 పి.హెచ్.సిలు, ఒక యు.పి.హెచ్.సి., 7 ఏఏఎం కేంద్రాల్లో ఎన్క్వాస్ ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన పనులను చేపట్టేందుకు రూ. 9.918 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఆయా కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని పి.హెచ్.సిలకు అవసరమైన వైద్య పరికరాల కోసం రూ. 46.57 లక్షలు, సబ్ సెంటర్లకు అవసరమైన పరికరాల కోసం రూ. 9.42 లక్షల అంచనా వ్యయంతో అధికారులు ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు. 197 సబ్ సెంటర్ కేంద్రాల్లో అవసరమైన సివిల్ పనులకు రూ. 2.165 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలపగా, ప్రతి కేంద్రంలో ప్రజలకు అవసరమైన కనీస మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా పనులను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ డి. రామారావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. రాజశేఖర్, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్, వైద్య ఆరోగ్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్ శాఖ, స్థానిక సంస్థలు, సంబంధిత విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com



## సాయిబాబా ఆలయంలో శివ పంచాయత, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన



ఆదిలాబాద్ ఆగస్టుఆదిలాబాద్: పట్టణంలోని శాంతినగర్‌లో గల సాయిబాబా ఆలయంలో శివ పంచాయత సహిత నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం మాజీ మంత్రి జోగు రామన్న ఆలయానికి చేరుకుని ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాజీ మంత్రి జోగు రామన్నను శాలువాతో ఘనంగా సత్కరించి, మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందజేశారు. బుధవారం విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సంతోష్, ధారవేణి రాము, సలేంద్ర రాజు, దార్ల ప్రభాకర్, సంజు, అన్నదానం జగదీశ్వర్. బండారి దేవన్న, రవీందర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మలక్పేట్ యశోదా హాస్పిటల్ లో ఆర్థోస్కోపిక్ రొటేటర్ కఫ్ రిపేర్ సర్ అక్రోమియల్ డీకంప్రెషన్ ఎంజీహెచ్ఎల్ ఐజిహెచ్ఎల్ క్యాప్సులర్ రిలీజ్తో డబుల్ రో రిపేర్ విజయవంతం




ఖమ్మం, ఆగస్టు, 25:: ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ , స్పోర్ట్స్ ఇంజ్యూరీస్ ఓ ఆర్థోస్కోపీ సర్జన్ డాక్టర్ కృష్ణ సుబ్రహ్మణ్యం , డాక్టర్ జు నరేష్ మాట్లాడుతూ భుజంలో నొప్పి వస్తే వయసు ప్రభావమో , ఎక్కువగా పనిచేయడం వల్లనో లేదా సాధారణ కండరాల నొప్పిగానో భావించి చాలామంది నిర్లక్ష్యం చేస్తుంటారు . అయితే నొప్పి తగ్గకుండా కొనసాగుతూ చెయ్యి పైకి ఎత్తడం లేదా కదిలించడం కష్టంగా మారితే అది రొటేటర్ కఫ్ టియర్ కావచ్చు . భుజం కీలును స్థిరంగా ఉంచడంతో పాటు చెయ్యి కదలికలకు సహాయపడే టెండన్లు చీలిపోవడాన్ని రొటేటర్ కఫ్ టియర్ అంటారు . దీనికి సకాలంలో చికిత్స అందించకపోతే చీలిక మరింత పెరిగి నొప్పి , బలహీనత , భుజం కదలికలు తగ్గిపోవడంతో పాటు రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టంగా మారవచ్చు . సకాలంలో ఆర్థోపెడిక్ నిపుణులను సంప్రదించి అత్యాధునిక ఆర్థోస్కోపిక్ చికిత్స తీసుకోవడం ద్వారా దెబ్బతిన్న టెండన్ను సరిచేసి భుజం పనితీరును పునరుద్ధరించవచ్చు . ఇటువంటి సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన 57 ఏళ్ల పులిచింతల బాశమ్మకు మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యబృందం విజయవంతంగా చికిత్స అందించింది . ఆమె కొంతకాలంగా కుడి భుజంలో నిరంతర నొప్పితో పాటు చెయ్యి కదలికలు తగ్గిపోవడంతో బాధపడుతున్నారు . సమగ్ర వైద్య పరీక్షలు , అవసరమైన పరిశోధనల అనంతరం ఆమె కుడి భుజంలో రొటేటర్ ఆఫ్ టియర్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు . టెండన్ చీలిక స్వభావంతో పాటు భుజం కదలికలు పరిమితం కావడాన్ని పరిగణనలోకి తీసుకుని , దెబ్బతిన్న రొటేటర్ కఫ్ను సరిచేసి భుజం కదలికలను మెరుగుపరిచేందుకు అత్యాధునిక ఆర్థోస్కోపిక్ రిపేర్ చేయాలని వైద్యబృందం నిర్ణయించింది . రొటేటర్ కఫ్ రిపేర్ తర్వాత విజయవంతంగా కోలుకోవడం . ప్రణాళికాబద్ధమైన పునరావాసం కూడా అంతే కీలకం . ప్రారంభ దశలో భుజాన్ని తగిన విధంగా స్థిరంగా ఉంచడం , ఆ తర్వాత నిపుణుల పర్యవేక్షణలో క్రమంగా కదలికల వ్యాయామాలు , ఫిజియోథెరపీ చేయడం ద్వారా భుజం కదలికలు , పనితీరును తిరిగి పొందవచ్చు అని అన్నారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ సందీప్ , నాగార్జున , జాన్ బాబు , అసిస్టెంట్ మేనేజర్ రాజేష్ యశోద మెడికల్ సెంటర్ మరియు పేషెంట్ భాషమ్మ , అటెండర్ బిందు పాల్గొన్నారు .

## నిజామాబాద్ లో గవర్నర్ కు ఘన స్వాగతం

నిజామాబాదు కు ఒక పర్యటనకు రాష్ట్ర గవర్నర్ సి. శివ్ ప్రతాప్ శుక్లా కు ఘన స్వాగతం లభించింది.



మంగళవారం ఉదయం 10.30 గంటలకు హెలికాప్టర్ ద్వారా నిజామాబాద్ కు చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్ హాజరయ్యారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని హెలిప్యాడ్ వద్ద గవర్నర్ కు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ సురేష్ తదితరులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అక్కడి నుండి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ కాన్వాయ్ ద్వారా గవర్నర్ రోడ్లు భవనాల శాఖ అతిథి గృహానికి చేరుకోగా, పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. అనంతతం జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకున్నారు. జాతీయ, రాష్ట్ర గేయాలపన అనంతరం, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పసుపు రైతులతో భేటీ అయ్యారు. ఎం.పీ అరవింద్, ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేష్ రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, కలెక్టర్ భవేష్ మిశ్రా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, పసుపు బోర్డు చైర్మన్ పి.గంగారెడ్డి, సెక్రటరీ ఎన్.భవానీశ్రీ, డిప్యూటీ డైరెక్టర్ ప్రత్యూష్ తదితరులతో కలిసి సునేహరి మిట్టి అభియాన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.

## కెపాసిటర్ బ్యాంకులతో వోల్టేజ్ మెరుగుదల.

విద్యుత్ నష్టాల తగ్గింపుఅదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు అవసరాన్ని తగ్గిస్తున్న కెపాసిటర్ బ్యాంక్స్

టిజిఎన్పిడీసీఎల్ ఎస్ఈ వెల్లడి

**ఖమ్మం, ఆగస్టు,25: వ్యవసాయ ఆధారిత ప్రాంతాల్లో మోటర్ల కారణంగా ఏర్పడే రియాక్టివ్ పవర్ డిమాండ్‌ను నియంత్రించేందుకు 33/11 కేవీ సబ్‌స్టేషన్లలో 2 ఎం వి ఆర్కెపాసిటర్ బ్యాంకులు-62, 1 ఎంఈఏఆర్కెపాసిటర్ బ్యాంకులు-62, సబ్‌స్టేషన్లలో , 11 కేవీ ఫీడర్ల వద్ద కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేశామని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి చెప్పారు. గ్రామీణ విద్యుత్ ఫీడర్లపై ఇండక్షన్ లోడ్ అధికంగా ఉండటం వలన పవర్ ఫ్యాక్టర్ తగ్గి, విద్యుత్ ప్రవాహం మరింత మెరుగుపడుతుందని అన్నారు. సర్కిల్ పరిధిలో గత రెండున్నర సంవత్సరాల కాలంలో ఏర్పాటు చేశామని వివరించారు. రైతాంగానికి నాణ్యమైన, స్థిరమైన వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరా అందించడంతో పాటు సాంకేతిక విద్యుత్ నష్టాలను గణనీయంగా తగ్గాయని చెప్పారు. కెపాసిటర్ బ్యాంకుల ద్వారా పిటిఆర్ సామర్థ్యం ఉపశమనం అవుతోంది అన్నారు. దీంతో అనేక ప్రాంతాల్లో వెంటనే అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు. ముఖ్యంగా ఫీడర్ చివరి ప్రాంతాల్లో వోల్టేజ్ ప్రొఫైల్ మెరుగుపడుతుందని ఎస్ఈ వివరించారు. ఫలితంగా వ్యవసాయ పంపుసెట్లతో పాటు ఇతర వినియోగదారులకు కూడా మరింత స్థిరమైన వోల్టేజ్ అందుతుందని అన్నారు. ముఖ్యంగా అగ్రికల్చర్ ఫీడర్లలో సమస్య రాకుండా కెపాసిటర్ బ్యాంకులు, వోల్టేజ్ బూస్టర్లు పెట్టడం వలన రైతాంగానికి మెరుగైన విద్యుత్ అందుతుందన్నారు .**

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాలంటూ బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్



ఆగస్టు 25 బయ్యారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో నిధుల కేటాయింపుపై బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నలు29 గ్రామ పంచాయతీలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలి: బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ మాట్లాడుతూ బయ్యారం మండలంలోని 29 గ్రామ పంచాయతీల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయించాలంటూ బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ ప్రశ్నించారు. కొత్తపేట, గంధంపల్లి గ్రామాలకు సుమారు రూ.4 కోట్ల మేర నిధులు వచ్చినట్లు పేర్కొంటూ, మిగతా గ్రామ పంచాయతీలకు నిధుల కేటాయింపులో ఎందుకు వివక్ష చూపుతున్నారని ఆయన ప్రశ్నించారు. "ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రతి గ్రామ ప్రజల పట్ల సమాన బాధ్యత ఉండాలి. ఓటు వేసిన గ్రామమా, వేయని గ్రామమా అనే తేడా లేకుండా అన్ని గ్రామాలకు అభివృద్ధి నిధులు అందాలి. 29 గ్రామాల ప్రజలు కూడా ప్రభుత్వానికి సమానమే. రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల కోసం ప్రతి గ్రామానికి న్యాయమైన వాటా దక్కాలి" అని ఆయన అన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలను సమానంగా చూడాలని, నిధుల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ యువ నాయకుడు భాను ప్రకాష్ నాయక్ డిమాండ్ చేశారు.

## ఏళ్లు గడుస్తున్నా డ్రైనేజీ సమస్య తీరదా...? డ్రైనేజీ సమస్యలతో ఎన్నాళ్ళు ఇబ్బందులు పడాలి...

దీర్ఘకాలికంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను

పరిష్కరించాలని జోనల్ కమిషనర్ కు విన్నవించిన స్థానికులు మహేశ్వరం,



: జలపల్లి సర్కిల్లోని (గ్రామంలో) పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధుల్లో మురుగునీరు ఏరులై పారుతుండటంతో ముక్కుపూటలదిరే దుర్వాసన, దోమల విజృంభణతో నానా యాతన పడుతున్నామని పలువురు విచారణ వ్యక్తం చేస్తున్నారు. ఇక సాయంత్రం అయితే చాలు దోమల దండయాత్రతో తలుపులు కిటికీలు మూసుకోవాల్సిన దుస్థితి నెలకొందంటున్నారు. ఒకప్పుడు బాలాపూర్ మండలం జెల్ పల్లి గ్రామం గ్రామంగా ఉన్నప్పటి పరిస్థితిలే జిహెచ్ఎంసిలో విలీనమై అదే పరిస్థితి ఉందని నాయకులు, అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై ఆయా కాలనీలో వాసులు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా సరే చూస్తాం... చేస్తాం అనే మాటలు తప్ప ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించిన దాఖలాలే లేవని ఆరోపిస్తున్నారు. చాలా కాలంగా వేంకటేశ్వర కాలనీ, వాదేహీ ముస్తఫా, గ్రీన్ హోమ్స్ కాలనీల్లో డ్రైనేజీ సమస్య మరింత తీవ్రంగా ఉందని ఆయా కాలనీల వాసులు వాపోయారు. జల్ పల్లి సార్లు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక పోవడంతో శంషాబాద్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించిన్నట్లు ఆయా కాలనీల వాసులు తెలిపారు . దీనికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సాధ్యమైనంత త్వరలో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.



# నశాముక్త సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కీలకం

నిజామాబాద్‌లో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 25: నశాముక్త సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం అత్యంత కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. మాదకద్రవ్యాల ప్రభావానికి యువత దూరంగా ఉండి, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, నవకల్పన, దేశసేవ వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం నిజామాబాద్ లోని భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్‌లోనషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగానిర్వహించిన 'యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమానికి' గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నశాముక్త భారత్ అభియాన్' విస్తృత ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటోందన్నారు. మాదకద్రవ్యాలపై చట్టపరమైన చర్యలతోపాటు యువతలో అవగాహన, చైతన్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడం కూడా ఈ ఉద్యమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణకు చేపట్టిన జూూ+హాజు కార్యక్రమంతోపాటు పోలీసుశాఖ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీలు, ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు ద్వారా విద్యార్థులను చైతన్యవంతం చేయడం మంచి ప్రయత్నమని అన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో మాదక, హానికర పదార్థాల లభ్యతను నియంత్రించడంతో పాటు చికిత్స, కౌన్సెలింగ్, పునరావాస సేవలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. నశాముక్త సమాజం కోసం పోలీసు, యంత్రాంగం, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని గవర్నర్ సూచించారు. నిజామాబాద్ పోలీసులు చేపడుతున్న



విస్తృత అవగాహన కార్యక్రమాలు, సమర్థవంతమైన అమలు చర్యలు ప్రశంసనీయమన్నారు. యువతే దేశానికి బలం "యువతలోని శక్తి, ప్రతిభ, కలలే దేశానికి అతిపెద్ద సంపద. వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బలి చేయొద్దు" అని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. స్వామి వివేకానంద పిలుపైన 'లేచి నిలబడండి.. మేల్కొనండి.. లక్ష్యాన్ని చేరుకునే వరకు ఆగకండి' అనే సందేశాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. లోహంలాంటి కండరాలు, ఉక్కులాంటి నరాలు, వజ్రంలాంటి సంకల్పం కలిగిన యువత దేశానికి అవసరమన్నారు. అటువంటి అంకితభావం కలిగిన కొద్దిమంది యువకులు కూడా దేశంలో, ప్రపంచంలో గొప్ప మార్పు తీసుకురాగలరని పేర్కొన్నారు. ఆసక్తి, క్షణిక ఆకర్షణ కారణంగా యువత జీవితం తప్పుదారి పట్టే అవకాశం ఉందని గవర్నర్ హెచ్చరించారు. ప్రతి యువకుడు విచక్షణ, ఆత్మనియంత్రణను జీవితానికి మార్గదర్శకంగా చేసుకోవాలని సూచించారు. మిత్రుల్లో ఎవరైనా నశా వైపు వెళ్తున్నట్లు గుర్తిస్తే వారిని ఒంటరిగా వదిలేయకుండా మార్గదర్శనంతో సరైన దారిలోకి తీసుకురావాలని అన్నారు. 'నశాకు నో.. జీవితానికి ఎస్' అనే నినాదం కేవలం నినాదంగా కాకుండా ప్రతి యువకుడి జీవిత సంకల్పంగా మారాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదే కీలక పాత్రపిల్లలతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం సంభాషిస్తూ నమ్మకం, ఆప్యాయతతో వ్యవహరించాలని గవర్నర్ సూచించారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్‌గా తాను పనిచేసిన సమయంలో నశా వ్యతిరేక కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని స్వయంగా చూశానని తెలిపారు. యువత, కుటుంబాలు, విద్యాసంస్థలు, స్థానిక సమాజం కలసికట్టుగా పనిచేస్తే సామాజిక సమస్యలను సమర్థంగా ఎదుర్కోవచ్చున్నారు. తెలంగాణలోనూ లి'నశాముక్త భారత్ జన ఆందోళన్'లిలో భాగంగా జూన్ 19న హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యుల సమక్షంలో విద్యార్థులతో నశాముక్త జీవితం కోసం ప్రతిజ్ఞ చేయించిన విషయాన్ని గవర్నర్ గుర్తుచేశారు. నిజామాబాద్ మరింత అభివృద్ధి చెందాలి, నిజామాబాద్ గొప్ప చరిత్ర, సంస్కృతి, సాహిత్య వారసత్వానికి ప్రతీక అని గవర్నర్ అన్నారు. నిజామాబాద్ వ్యవసాయం, విద్య, పరిశ్రమలు, సమగ్ర అభివృద్ధి రంగాల్లో మరింత ముందుకు సాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. ప్రతి పాఠశాల సురక్షితంగా.. ప్రతి యువత చైతన్యవంతంగా.. ప్రతి కుటుంబం నశా దుష్ప్రభావాల నుంచి రక్షితంగా ఉండేలా సమాజం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని, బలమైన సమాజమే వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాకారం చేస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. నశాముక్త తెలంగాణ.. నశాముక్త భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎంపీ శ్రీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ...నషా తో సర్వం వినాశన మే అని పేర్కొంటూ యువత , విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. అంతకుముందు రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లాలక్ష మంది సంతకాలు చేసిన యాంటీ డ్రగ్ అవేర్నెస్‌ఫ్లెక్సీ నీ ఆవిష్కరించారు. విద్యార్థులు, యువకులతో నషా ముక్త్ ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ కింద నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు గవర్నర్ మెమెంటో లు అందించి అభినందించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు హాజరయ్యారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం దాన కిషోర్, నగర మేయర్ ఉమారాణి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ఆర్మూర్ ఎమ్మెల్యే శ్రీ పి. రాకేష్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ భవేష్ మిశ్రా, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య లు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణం లో ఘనంగా వనమహోత్సవం

వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటిన డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భావితరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించడమే లక్ష్యంగా అందరూ శ్రమించాలని డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని 33వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖాళీ స్థలాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడానికి, సకాలంలో వర్షాలు కురవడానికి చెట్లే ప్రధాన ఆధారం అన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించి వృక్షాలుగా మార్చే బాధ్యతను కూడా స్థానిక ప్రజలు, యువత తీసుకోవాలని కోరారు. సంగారెడ్డి నియోజకవర్గాన్ని పచ్చదనంతో నింపేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజులు లేదా శుభకార్యాల సందర్భాల్లో కనీసం ఒక్క మొక్కనైనా నాటి పర్యావరణ ప్రేమికులుగా మారాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్ ,కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కౌన్సిలర్ లు శ్రీకాంత్ గౌడ్, వంశీ, సంగీత మహేష్, రమేష్, అశ్విన్ , కాంగ్రెస్ నాయకులు శివుడు, గడ్డం రాజు, ప్రవీణ్, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యాదవుల మధ్య ఐకమత్యం లేదనే భావనను తీసివేసి మేమంతా ఒకటే అనే భావన ను ఆచరణలో నిరూపించాలి.



ఆగస్టు 25 మహబూబాబాద్ మహబూబాబాద్ జిల్లా తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజు యాదవ్ మాట్లాడుతూ యాదవులు అన్ని శాఖలు కలిసి ఒకే భావంతో యాదవ్ గా కొనసాగాలి. యాదవులు వివిధ శాఖలుగా విడిపోవడం వలన బలహీన పడతారు. యాదవులు పార్టీ విభేదాలు వదలి కలిసిమెలిసి సోదర భావంతో జీవించాలి. యాదవులు సమిష్టి నిర్ణయం, సమిష్టి ఆలోచన, సమిష్టి ప్రయోజనం దిశగా అడుగులు వేయాలి. యాదవుల మధ్య ఐకమత్యం లేదనే భావనను తీసివేసి మేమంతా ఒకటే అనే భావన ను ఆచరణలో నిరూపించాలి. రాష్ట్రంలో ఉన్నటువంటి యాదవ సంఘాలన్నీ కలిసి ఒకే వేదికగా యాదవ జాతి ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితి కొరకు రాజీలేని పోరాటం చేయాలి. యాదవులు వివిధ రాజకీయ పార్టీల విభేదాల కారణంగా గొడవలు పడి నష్టపోతున్నారు. యాదవులు వివిధ సంఘాలుగా విడిపోయి ఐకమత్యంగా లేకపోవడం వలన నష్టపోతున్నారు. యాదవులు వ్యక్తిగత ఎజెండాల కోసం కాకుండా, యాదవ జాతి ఎజెండా కోసం పని చేస్తే యాదవ జాతి కోల్పోయిన పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది. కావున యాదవ జాతి ముందున్న ఏకైక లక్ష్యం ఒక్కటేఅందరం కలిసి మెలిసి ఉండి ఐకమత్యంతో అధికారాన్ని పొందడం. యాదవులు శాకలకతీతంగా పార్టీలకతీతంగా గ్రూపుల కతీతంగాఐకమత్యంతో అవగాహనతోఅన్ని రంగాలలో నూటికి నూరు శాతం అభివృద్ధి చెందాలి. యాదవులు విద్యా, ఉద్యోగ, ఉపాధి, సామాజిక, సాంస్కృతిక, పారిశ్రామిక, రాజకీయ, వైద్య, వ్యాపార, సినీ, మీడియా, ఆధ్యాత్మిక, సేవా రంగాలలో అభివృద్ధి చెందాలి. యాదవుడా మేలుకో! నీ రాజ్యం నీవే ఏలుకో. జనం మనది బలం మనది ఏకమైతే రాజ్యాధికారం మనదే. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప. అడుక్కుంటే అధికారం రాదు, హక్కుగా పోరాడి సాధించుకుందాం రండి. ఎక్కే సింహాసనం మొక్కితే రాదు గుద్ది గుంజుకుందాం రండి. అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమే, రాజ్యాధికారాన్ని పోరాడి సాధించుకుందాం రండి. రాజ్యం వీర భోజ్యం వీరుని వరిస్తుంది. యాదవ సోదరీ, సోదరులుయాదవ జాతి హక్కుల కోసం, అభివృద్ధి కోసం, అధికారం కోసం పులులు, సింహాలై గర్జించాలి. యాదవ విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, కవులు ,కళాకారులు, ఉద్యమకారులు, రాజకీయ నాయకులు, మహిళలు, సమస్త యాదవ జాతి ఉద్యమ బాట పట్టాలి తెలంగాణ యాదవ మహాసభ సూత్రపు రాజు యాదవ్ జిల్లా అధ్యక్షుడు ఆయన తెలిపారు

# ఏఐ మిమ్మల్ని ఏం చేయలేదు! కోర్టు తీర్పులు




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆగమనంతో ప్రపంచవ్యాప్తంగా ఉపాధి రంగంలో అనిశ్చితి నెలకొంది. సాంకేతికతను సాకుగా చూపి కంపెనీలు ఉద్యోగులను తొలగించడం సర్వసాధారణమైపోయింది. అయితే, ఈ ధోరణికి చైనా న్యాయస్థానాలు గట్టి అడ్డుకట్ట వేశాయి. ఏఐ నేతృత్వంలోని ఉద్యోగ తొలగింపులు ఇకపై కష్టతరమని, ఆటోమేషన్ సాకుతో కార్మిక హక్కులను కాలరాయలేమని స్పష్టం చేస్తూ వెలువరించిన వరుస తీర్పులు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.

## నిర్వహణ కార్మిక బాధ్యత

డిసెంబర్ 2025 నుంచి ఏప్రిల్ 2026 మధ్య కాలంలో హాంగ్‌జౌ, బీజింగ్ కోర్టులు ఇచ్చిన తీర్పులు ఏఐని కేవలం ఒక సాంకేతిక మార్పుగా మాత్రమే కాకుండా, కార్మిక చట్టాల పరిధిలోకి వచ్చే ఒక కీలక వ్యాపార అంశంగా పరిగణించాయి. చాలా సంస్థలు ఏఐని స్వీకరించడాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో భారీ మార్పుగా పేర్కొంటూ ఉద్యోగులను తొలగిస్తుంటాయి. కానీ, ఈ న్యాయస్థానాలు ఆ వాదనను తోసిపుచ్చాయి. ఆటోమేషన్ అనేది కంపెనీ తీసుకునే ఒక స్వచ్ఛంద, ప్రణాళికాబద్ధమైన నిర్ణయం తప్ప, అనివార్య పరిస్థితి కాదని కోర్టులు తేల్చిచెప్పాయి. దానివల్ల కలిగే నష్టభారాన్ని మొత్తం ఉద్యోగులపైనే వేయడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశాయి.

## హాంగ్‌జౌ, బీజింగ్ తీర్పుల సారాంశం

హాంగ్‌జౌ.. టెక్నాలజీ మెరుగుపడిందనే నెపంతో హ్యూమన్-ఏఐ ఇంటర్ఫేస్‌పై పనిచేసే ఒక ఉద్యోగికి 40% వేతన కోతతో తక్కువ హోదా కలిగిన పదవిని ఆఫర్ చేశారు. అతను నిరాకరించడంతో ఉద్యోగం నుంచి తొలగించారు. దీన్ని సవాలు చేసిన సదరు ఉద్యోగికి అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చింది. పాక్షికంగా ఆటోమేషన్ జరిగినంత మాత్రాన ఒక ఉద్యోగి పాత్ర పూర్తిగా అప్రస్తుతం కాదని కోర్టు స్పష్టం చేసింది. బీజింగ్ 'లియు' కేసు: మ్యాప్ డేటా సేకరణలో ఆటోమేషన్ రావడంతో లేఆఫ్‌కు గురైన వ్యక్తికి కోర్టు ఉపశమనం కల్పించింది. కార్మిక రక్షణ చట్టాలను దాటవేసేందుకు ఆటోమేషన్‌ను ఆయుధంగా వాడుకోవద్దని కంపెనీలను హెచ్చరించింది. ఈ తీర్పుల ప్రకారం, ఒక ఉద్యోగిని బాధ్యతల నుంచి తొలగించాలంటే ఆ పాత్ర పూర్తిగా అసాధ్యమని కంపెనీలు నిరూపించాలి. కేవలం 'పని మరింత సమర్ధవంతంగా జరుగుతుంది' అనే కారణంతో ఉద్యోగులను తొలగించడం ఇక చెల్లదు. కంపెనీలు తప్పనిసరిగా ఉద్యోగులకు రీస్కిల్లింగ్ ఇవ్వడం, ఉద్యోగితో చర్చలు జరపడం వంటి బాధ్యతలను నెరవేర్చాలి.

## మన చట్టాలు ఏమి చెబుతున్నాయి?

ప్రస్తుతం భారతదేశంలో ఏఐపై నిర్దిష్ట కార్మిక చట్టాలు లేనప్పటికీ ఉన్నత న్యాయస్థానాలు ఇప్పటికే స్పష్టమైన సంకేతాలు పంపాయి. 2026లో మద్రాస్ హైకోర్టు ఏఐ ఆధారిత తొలగింపును పక్కన పెట్టింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టు కూడా ఆటోమేటెడ్ సిస్టమ్స్‌పై అతిగా ఆధారపడవద్దని సంస్థలను హెచ్చరించింది. పారిశ్రామిక వివాదాల చట్టం (ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్) ప్రకారం ఆటోమేషన్ వల్ల జరిగే ఉద్యోగ నష్టాన్ని తొలగింపుగా పరిగణిస్తారు. దీనికి నోటీసులు, పరిహారం తప్పనిసరి. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్, 2023 ఉద్యోగుల డేటా వినియోగంపై ఆంక్షలు విధించింది. అలాగే, చర్చల దశలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎథిక్స్ అండ్ అకౌంటబిలిటీ) బిల్లు, 2025 మానవ పర్యవేక్షణ, అప్‌స్కిల్లింగ్‌ను తప్పనిసరి చేయనుంది. సాంకేతికత ఎంత వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ న్యాయస్థానాలు న్యాయం, మానవీయ విలువలు, యజమాని బాధ్యతలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఏఐ ఆఫీస్ వర్క్‌ను పునర్నిర్మించవచ్చు. కానీ ఆ మార్పులో ఉద్యోగుల హక్కులను కాలరాసే హక్కు కంపెనీలకు లేదు. చైనా తీర్పులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న న్యాయవ్యవస్థలకు ఒక దిక్సూచిలా పనిచేస్తున్నాయని కొందరు అభిప్రాయపడుతున్నారు.

# రాత్రి పూట కాఫీ తాగితే నిద్రకే కాదు.. ఈ విషయాల్లోనూ సమస్యలే వస్తాయి..



చాలా మంది కాఫీని ఇష్టంగా తాగుతూ ఉంటారు. పగటి పూట మాత్రమే కాకుండా రాత్రి కూడా కాఫీని తాగుతూ ఉంటారు. ఇలా రాత్రి సమయంలో కాఫీ తాగడం వల్ల నిద్ర భంగం అవుతుందన్న సంగతి అందరికీ చాలాకాలంగా తెలిసిందే. అయితే తాజా పరిశోధన ప్రకారం, ఇది కేవలం నిద్రపై ప్రభావం చూపడమే కాకుండా ప్రవర్తనపై కూడా ప్రభావం చూపిస్తుందని వెల్లడైంది. ముఖ్యంగా మహిళల్లో ఆత్రుత (అఎజూబశ్రీంఅజఓఎ), ప్రమాదకర నిర్ణయాల వైపు మొగ్గు చూపే అవకాశముందని అధ్యయనం చెబుతోంది. కాఫీలో ఉండే కెఫీన్ శక్తివంతమైన ఉద్దీపక పదార్థం. ఇది మెదడులో నిద్రను ప్రోత్సహించే అడెనోసిన్ అనే రసాయనాన్ని నిరోధించి మేల్కొలుపును పెంచుతుంది. అందుకే రాత్రివేళ కాఫీ తాగితే నిద్రపోవడం కష్టమవుతుంది.

## ఆలోచించకుండా స్పందించే అవకాశం..

కానీ తాజా పరిశోధనలు ఈ ప్రభావం నిద్రకే పరిమితం కాదని సూచిస్తున్నాయి. ఈ అధ్యయనం ప్రకారం, రాత్రి సమయంలో కెఫీన్ తీసుకున్నప్పుడు ప్రవర్తన నియంత్రణ తగ్గే అవకాశం ఉంటుందని తేలింది. పరిశోధకులు ఫ్రూట్ ఫ్లైస్‌పై చేసిన పరీక్షల్లో, రాత్రివేళ కెఫీన్ తీసుకున్న వాటిలో ఆలోచించకుండా స్పందించే స్వభావం ఎక్కువగా కనిపించినట్లు గుర్తించారు. అవి ప్రతికూల పరిస్థితుల్లో కూడా తమ చర్యలను నియంత్రించలేకపోయినట్లు గమనించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఇదే ప్రభావం పగటిపూట కెఫీన్ తీసుకున్నప్పుడు కనిపించలేదు. అంటే కాఫీ తాగే సమయం చాలా కీలకమని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. మహిళల్లో ఈ ప్రభావం మరింతగా ఉంటుందని పరిశోధన సూచిస్తోంది.

## మహిళల్లో వేరుగా..


హార్మోన్లు, మెటబాలిజం, మెదడు రసాయనాల వ్యత్యాసాల కారణంగా కెఫీన్ ప్రభావం మహిళల్లో వేరుగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇదే కారణంగా మహిళల్లో ఆత్రుత, ఆందోళన, నిద్రలేమి వంటి సమస్యలు ఎక్కువగా కనిపించే అవకాశం ఉంటుంది. కెఫీన్ మెదడులో డోపమైన్, నోరెపినెఫ్రిన్ వంటి న్యూరోట్రాన్స్‌మిటర్లను ఉత్తేజితం చేస్తుంది. ఇది దృష్టి కేంద్రీకరణకు సహాయపడినా, అధిక స్థాయిలో ఉంటే మెదడును అతిగా ఉత్తేజితం చేస్తుంది. ముఖ్యంగా రాత్రి సమయంలో శరీరం విశ్రాంతికి సిద్ధమవుతున్నప్పుడు ఇది సహజ రిథమ్‌ను దెబ్బతీస్తుంది. నిద్రలేమి వల్ల నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, భావోద్వేగ నియంత్రణ తగ్గిపోతాయి. ఈ పరిస్థితిలో కెఫీన్ కూడా తోడైతే, ఆలోచించకుండా నిర్ణయాలు తీసుకునే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఆర్థిక నిర్ణయాలు, డ్రైవింగ్, ఇతర ప్రవర్తనలపై కూడా ప్రభావం చూపిస్తుంది.

## దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం..

అయితే ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో, రాత్రివేళ పని చేయడానికి చాలా మంది కాఫీపై ఆధారపడుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, నైట్ షిఫ్ట్ వర్కర్లు ఎక్కువగా కెఫీన్ తీసుకుంటున్నారు. ఇది తాత్కాలికంగా మెళకువను ఇచ్చినా, దీర్ఘకాలంలో నిద్ర, ప్రవర్తనపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. కాఫీ తాగడంలో పరిమితి మాత్రమే కాకుండా సమయం కూడా ముఖ్యమని ఈ అధ్యయనం చెబుతోంది. రాత్రివేళ కాఫీ తాగడం తగ్గించి, పగటిపూట మాత్రమే తీసుకోవడం ద్వారా నిద్ర నాణ్యతతోపాటు మెదడు పనితీరు, నిర్ణయ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు



# డిగ్రీ ఉంటే సరిపోదు.. స్కిల్ ఉంటేనే జాబ్



ముంబై: నేటి తరం విద్యార్థుల వేతన అంచనాలకు, మార్కెట్లోని వాస్తవ పరిస్థితులకు మధ్య భారీ వ్యత్యాసం నెలకొంది. పట్టభద్రులవుతున్న విద్యార్థుల్లో దాదాపు 73 శాతం మంది రూ.5 లక్షలకు మించి వార్షిక వేతనాన్ని (ఎల్‌పీఏ) ఆశిస్తుండగా.. కేవలం 40 శాతం మంది మాత్రమే ఆ లక్ష్యాన్ని సాధిస్తున్నారని 'అన్‌స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' వెల్లడించింది. దేశవ్యాప్తంగా 37 వేలకు పైగా విద్యార్థులు, 500 మందికి పైగా హెచ్‌ఆర్ ప్రతినిధుల నుంచి సేకరించిన అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. డిగ్రీ 'ప్రీమియం' కనుమరుగు: ఒకప్పుడు పెద్ద కోర్సులు చదివిన వారికి మాత్రమే దక్కే 'అదనపు వేతన ప్రాధాన్యం' క్రమంగా తగ్గుతోంది. ఎంబీఏ పూర్తి చేసిన వారిలో 30 శాతం మంది రూ. 10 లక్షల కంటే తక్కువ వార్షిక వేతనం పొందుతుండగా, ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లలో 39 శాతం మంది రూ. 7 లక్షల లోపు వేతనాలకే పరిమితమవుతున్నారు. దీనిని బట్టి వివిధ కోర్సుల మధ్య ఉన్న 'వేతన అంతరం' తగ్గుముఖం పడుతోందని స్పష్టమవుతోంది.

విద్యార్థుల ఆలోచనా ధోరణిలో మార్పు: పెరుగుతున్న పోటీ, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులు సైతం వాస్తవిక దృక్పథంతో ఆలోచిస్తున్నారు. మెరుగైన అభ్యాస అవకాశాలు, కెరీర్ వృద్ధి ఉంటే 90 శాతం మందికి పైగా విద్యార్థులు తక్కువ జీతానికైనా పనిచేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అలాగే 82 శాతం మంది విద్యార్థులు తక్షణ ఆర్థిక స్థిరత్వం కోసం అదనపు ప్రయోజనాల (పెర్క్స్) కంటే చేతికి వచ్చే జీతానికే (ఇన్--హ్యాండ్ శాలరీ) ప్రాధాన్యత ఇస్తున్నారు.

నైపుణ్యమే అసలైన 'గేట్‌కీపర్': ప్రస్తుత పోటీ ప్రపంచంలో నియామక ప్రమాణాలు పూర్తిగా మారిపోయాయి. ఒకప్పుడు కేవలం డిగ్రీ సర్టిఫికేట్లు చూసి ఉద్యోగాలిచ్చిన కంపెనీలు, ఇప్పుడు అభ్యర్థుల్లోని నైపుణ్యాలు (స్కిల్స్), కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాన్నే ప్రాతిపదికగా తీసుకుంటున్నాయి. సుమారు 64 శాతం మంది హెచ్‌ఆర్ ప్రతినిధులు ఏఐ/ఎంఎల్, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సాంకేతికతలపై పట్టున్న వారినే 'ప్రీమియం టాలెంట్'గా గుర్తిస్తున్నారు. భవిష్యత్తులో ప్రాబ్లమ్ సాల్వింగ్ (49%), ఏఐ పరిజ్ఞానం (39%), ఎమోషనల్ ఇంటెలిజెన్స్ (30%) వంటి సామర్థ్యాలు ఉన్నవారికే అత్యధిక డిమాండ్ ఉంటుందని ఈ నివేదిక స్పష్టం చేస్తోంది.

ఎంపిక ప్రమాణాలు మారాయి: భారత ఉద్యోగ విపణిలో అవకాశాలు తగ్గలేదు, కానీ ఒక నిర్మాణాత్మక మార్పు జరుగుతోంది. నైపుణ్యం, ఏఐ పరిజ్ఞానం ఉన్నవారికి మాత్రమే అవకాశాలు దక్కుతున్నాయి. బలమైన పునాదులతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలు, ఏఐ ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులే ఈ పోటీలో నిలబడతారు" అని అన్‌స్టాప్ వ్యవస్థాపకుడు, సీఈఓ అంకిత్ అగర్వాల్ విశ్లేషించారు.

# మరికొద్ది గంటల్లో ఫోన్లకు అలర్ట్!




ఈరోజు కొన్ని ప్రాంతాల్లో మీ మొబైల్ ఫోన్ ఒక్కసారిగా రింగ్ అయి, స్క్రీన్‌పై వింతైన మెసేజ్ కనిపించే అవకాశం ఉంది. భయాందోళన చెందకండి. ఇది ప్రకృతి వైపరీత్యాలు లేదా అత్యవసర పరిస్థితులు సంభవించినప్పుడు మనల్ని అప్రమత్తం చేయడానికి భారత ప్రభుత్వం చేపట్టిన అత్యాధునిక 'సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్' అయి ఉండవచ్చు. అది ఈ వ్యవస్థలో భాగంగా వస్తున్న టెస్టింగ్ సందేశం మాత్రమే.

అసలేం ఏం జరుగుతోంది?

నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్‌డీఎంఏ), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్) సహకారంతో దేశవ్యాప్తంగా విపత్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోంది. దీన్ని 'సాచెట్' (ూాజునజు) అని పిలుస్తారు. ఈ వ్యవస్థ పనితీరును, మొబైల్ నెట్‌వర్క్‌ల సామర్థ్యాన్ని పరీక్షించడానికి ప్రభుత్వం ప్రస్తుతం దేశవ్యాప్తంగా పరీక్షలను నిర్వహిస్తోంది. అందుకే, మీరు అందుకున్న ఆ ఫ్లాష్ ఎస్ఎంఎస్ ఒక డ్రిల్ మాత్రమే.

సందేశం వస్తే ఏం చేయాలి?

మీరు ఆ సందేశాన్ని చూసినప్పుడు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దానికి మీరు బదులివ్వాల్సిన లేదా ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిన పని లేదు. ఇవి కేవలం టెస్టింగ్ మేసేజ్‌లు మాత్రమే. ఒకవేళ మీరు ఈ అలర్ట్‌లను నియంత్రించాలనుకుంటే మీ ఫోన్ సెట్టింగ్స్‌లోని 'ఘుటవ్ఎ ఉ జుఎవతీస్త్రవఅఓఎ' లేదా 'ఔఙతీవశ్రీవంం జుఎవతీస్త్రవఅఓఎ ూాశ్రీవతీం' విభాగంలోకి వెళ్లి మార్చుకునే అవకాశం ఉంటుంది.

ఈ వ్యవస్థ ప్రత్యేకతలేంటి?

సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ వ్యవస్థ అనేది సీడాట్ అభివృద్ధి చేసిన స్వదేశీ సాంకేతికత. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయూ) సిఫార్సు చేసిన కామన్ అలర్టింగ్ ప్రోటోకాల్ (సీఏపీ) ఆధారంగా ఇది పనిచేస్తుంది. భూకంపాలు, సునామీలు, వరదలు, మెరుపులు వంటి ప్రకృతి వైపరీత్యాలే కాకుండా గ్యాస్ లీకేజీలు లేదా రసాయన ప్రమాదాల వంటి మానవ నిర్మిత అత్యవసర పరిస్థితుల్లోనూ ఇది పనిచేస్తుంది. విపత్తు సంభవించే అవకాశం ఉన్న నిర్దిష్ట ప్రాంతంలోని వినియోగదారులకు మాత్రమే ఈ సందేశాలు పంపిస్తారు. తద్వారా అనవసర గందరగోళం తగ్గుతుంది.

భవిష్యత్తు ప్రణాళిక

ప్రస్తుతం జరుగుతున్నవి ప్రాథమిక పరీక్షలు మాత్రమే. ఈ పరీక్షల తర్వాత భవిష్యత్తులో ఈ వ్యవస్థ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. అప్పుడు ఇది టెస్ట్ ఛానెల్ సెట్టింగులతో సంబంధం లేకుండా అన్ని రకాల మొబైల్ ఫోన్లలోనూ, అన్ని భారతీయ భాషల్లోనూ హెచ్చరికలను పంపగలదు. అంటే, ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడికి ముందస్తు సమాచారం చేరవేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం. కాబట్టి, తదుపరిసారి మీ ఫోన్ సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్‌తో మోగితే అది మీ భద్రత కోసం ప్రభుత్వం చేస్తున్న ఏర్పాటు అని గుర్తుంచుకోండి. అప్రమత్తంగా ఉండండి.

# సరైన ప్రశ్నలు అడగండి.. రాత్రికి రాత్రే యాప్ రెడీ



సాఫ్ట్‌వేర్ అభివృద్ధి అంటేనే ఒకప్పుడు కంప్యూటర్ సైన్స్ ఇంజినీర్లు, వేల గంటల శ్రమ, సంక్లిష్టమైన కోడింగ్‌తో కూడిన సుదీర్ఘ ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది.

సరైన ప్రశ్న అడగడం తెలిస్తే చాలు సాంకేతిక పరిజ్ఞానం లేకపోయినా అద్భుతాలు సృష్టించవచ్చని తాజాగా జరిగిన ఒక ఉదంతం నిరూపించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాఫ్ట్‌వేర్ తయారీ రంగాన్ని ఎలా మారుస్తుందో చెప్పే ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది.

## రాత్రికి రాత్రే ఫంక్షనల్ యాప్

ప్రముఖ వ్యవస్థాపకుడు సందీప్ మాల్ ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా పంచుకున్న ఒక పోస్ట్ టెక్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అందులోని వివరాల ప్రకారం.. తన కుమారుడు అసలు ప్రోగ్రామింగ్ నేపథ్యమే లేని మార్కెటింగ్ గ్రాడ్యుయేట్ 'క్లాడ్' అనే ఏఐ సాధనాన్ని ఉపయోగించి కేవలం ఒక్క రాత్రిలో పూర్తి స్థాయి వెండర్ మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించాడని ఆయన వెల్లడించారు. ఈ యాప్‌లో కెపాసిటీ ట్రాకింగ్, క్వాలిటీ మానిటరింగ్, వర్క్ లోడ్ మేనేజ్‌మెంట్ వంటి కీలక ఫీచర్లు ఉన్నాయని, ఒక ప్రొఫెషనల్ యాప్‌కు ఉండాల్సిన అన్ని అర్హతలు ఇందులో ఉన్నాయని పేర్కొన్నారు. సాంప్రదాయకంగా సాఫ్ట్‌వేర్ తయారీలో ప్రోగ్రామింగ్ భాషల వాక్యనిర్మాణం (సింట్యాక్స్) తెలుసుకోవడం అత్యంత కీలకం. అయితే, ఈ ఘటన తర్వాత జరుగుతున్న చర్చలో నెటిజన్లు ఆసక్తికరమైన విషయాలను ప్రస్తావిస్తున్నారు. ఏఐ యుగంలో కోడింగ్ నేర్చుకోవడం కంటే, సమస్యను ఎలా ఫ్రేమ్ చేయాలి? ఏ ప్రశ్న అడిగితే సరైన పరిష్కారం వస్తుంది? అనే జడ్జిమెంట్ (నిర్ణయాత్మక సామర్థ్యం)కు ప్రాధాన్యత పెరిగిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఒకప్పుడు ఒక సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మొదలుపెట్టాలంటే టీమ్, భారీ పెట్టుబడి అవసరమయ్యేవి. ఇప్పుడు ఆ ప్రవేశ అడ్డంకులు కనుమరుగవుతున్నాయి.

## సవాళ్లు లేకపోలేదు

ఈ పరిణామాన్ని అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ వాస్తవిక దృక్పథాన్ని కోల్పోవద్దని కొందరు నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒక ప్రోటోటైప్‌ను తయారు చేయడం వేరు. దాన్ని యాప్ స్టోర్‌లోకి తీసుకురావడం, భద్రతా ప్రమాణాలను పాటించడం, దీర్ఘకాలంలో నిర్వహించడం వంటివి చాలా క్లిష్టమని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, ఏఐ సృష్టించిన కోడ్‌లో వచ్చే బగ్‌లను గుర్తించి డీబగ్ చేయడం ఇప్పటికీ ఒక సవాలుతో కూడిన నైపుణ్యమేనని అభిప్రాయపడుతున్నారు.

## భవిష్యత్తు దిశగా..

సాంకేతిక నైపుణ్యం కంటే ఆలోచన, దాన్ని అమలు చేసే స్పష్టతకు విలువ పెరుగుతోంది. సాఫ్ట్‌వేర్ తయారీ అనేది ఇప్పుడు కేవలం ఇంజినీర్లకే పరిమితం కాదు, సృజనాత్మకత ఉన్న ఎవరైనా సరే ఏఐతో తమ సొంత పరిష్కారాలను నిర్మించుకునే యుగం మొదలైంది.

# రూ.10 వేల లోపు ఫోన్లలో నెం.1గా ఊహించని బ్రాండ్



బడ్జెట్ ధరలో స్మార్ట్‌ఫోన్లు, గాడ్జెట్లను అందిస్తున్న ప్రముఖ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'ఐటెల్' భారత స్మార్ట్ ఫోన్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయతలో అగ్రస్థానంలో నిలిచింది. సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) తాజాగా విడుదల చేసిన 'భారతదేశ డివైజ్ మార్కెట్లో మన్నిక, విశ్వసనీయత, అందుబాటు ధరల ప్రాధాన్యత' అనే నివేదికలో ఐటెల్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. దేశవ్యాప్తంగా 13 నగరాల్లో 18 నుంచి 35 ఏళ్ల వయస్సు గల 2,086 మంది వినియోగదారుల అభిప్రాయాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు.

## డ్యూరబులిటీ ఇండెక్సులో అగ్రస్థానం

రూ.10,000 లోపు ధర కలిగిన మొబైల్ విభాగంలో 0.86 మన్నిక(డ్యూరబులిటీ) సూచికతో ఐటెల్ మొదటి స్థానంలో నిలిచింది. దీని తర్వాత శాంసంగ్ (0.79), వివో (0.72) తర్వాతి స్థానాల్లో నిలిచాయి. ముఖ్యంగా ఫీచర్ ఫోన్ విభాగంలో 91% మంది వినియోగదారులు ఐటెల్ మన్నికైన బ్రాండ్ అని వెల్లడించారు. స్మార్ట్‌ఫోన్ విభాగంలోనూ 85% స్కోరుతో ఐటెల్ రెండో స్థానంలో నిలిచింది.

## నివేదికలో మరిన్ని అంశాలు

దాదాపు 81% మంది వినియోగదారులు ఐటెల్‌ను బలమైన, మన్నికకు మారుపేరుగా భావిస్తున్నారు. 79% మంది దీని డిజైన్ సౌకర్యవంతంగా ఉందని ప్రశంసించారు. 74% మంది ఈ బ్రాండ్‌ను అత్యంత నమ్మదగినదిగా గుర్తించారు. 85% మంది తాము చెల్లించే ధరకు తగిన గొప్ప విలువ (వాల్యూ ఆఫ్ మనీ) లభిస్తుందని నమ్ముతున్నారు. సర్వేలో పాల్గొన్న వారిలో 51% మంది భవిష్యత్తులో ఐటెల్ ఫీచర్ ఫోన్‌ను, 30% మంది ఐటెల్ స్మార్ట్‌ఫోన్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY



# రాకా: బన్నీ ప్లానే వేరు.. అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..




కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెష్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి



బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫోటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం.



'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా '×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్.. మిరాయ్2 పై భారీ ప్లాన్!

టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×బీజూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను

కేవలం

కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి. ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తిక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన

మునుపటి కంటే రెట్టింపు అయినట్లు

న క్సె న్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా మరోసారి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ

లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు



గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళు_ందో అనేది ఆసక్తికరంగా మారింది.

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!



ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే.

అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు అటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామా ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

# నెట్‌ఫ్లిక్స్‌తో నిఖిల్ 'స్వయంభు' డీల్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్!




టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కార్తికేయ 2 తో పాన్ ఇండియా హీరోగా మారిపోయారు. ఇప్పుడు 'స్వయంభు' అనే భారీ పీరియాడిక్ డ్రామాతో మన ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ విషయంలో నెట్‌ఫ్లిక్స్ ఒక మైండ్ బ్లోయింగ్ ఆఫర్ ఇచ్చింది. థియేటర్ కలెక్షన్లను బట్టి ఓటీటీ రేటును నిర్ణయించే ఈ సరికొత్త ఒప్పందం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ డీల్ వల్ల నిర్మాతలకు లాభమా లేక నష్టమా? అసలు ఈ కొత్త ట్రెండ్ వెనుక ఉన్న మర్మమేంటో ఇప్పుడు చూద్దాం. బాక్సాఫీస్ వసూళ్లే ఓటీటీ ధర:

నిఖిల్ హీరోగా భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న 'స్వయంభు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సాధారణంగా ఒక సినిమా రిలీజ్‌కు ముందే ఓటీటీ హక్కులు భారీ ధరలకు అమ్ముడవుతుంటాయి. కానీ, ఈ సినిమా కోసం నెట్‌ఫ్లిక్స్ ఒక వినూత్నమైన ఆఫర్‌ను నిర్మాతలకు ఇచ్చిందట. ఇక ఈ చిత్రం థియేటర్లలో ఎంత 'నెట్ కలెక్షన్' సాధిస్తుందో, అందులో సరిగ్గా 50 శాతం మొత్తాన్ని డిజిటల్ రైట్స్ కింద చెల్లిస్తారట. అంటే బాక్సాఫీస్ వద్ద సినిమా ఎంత పెద్ద హిట్ అయితే, ఓటీటీ సంస్థ నుండి అంత ఎక్కువ సొమ్ము నిర్మాతలకు అందుతుందన్నమాట ఓటీటీల రూటు మార్చిన నష్టాలు: గతంలో హీరో క్రేజ్‌ను బట్టి కళ్లు మూసుకుని కోట్ల రూపాయలు కుమ్మరించిన ఓటీటీ సంస్థలు, ఇప్పుడు రూటు మార్చాయి. భారీ రేట్లకు కొన్న సినిమాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఆశించిన స్థాయిలో వ్యూస్‌ను రాబట్టలేకపోవడంతో ఓటీటీ దిగ్గజాలు నష్టాల్లో కూరుకుపోయాయి. అందుకే ఇప్పుడు 'పర్ఫార్మెన్స్ క్లాజ్' అనే పద్ధతిని తీసుకొచ్చాయి. ఇక థియేటర్లలో ఏ సినిమాకైతే జనం బ్రహ్మరథం పడతారో, అదే సినిమాకు ఓటీటీలోనూ మంచి ఆదరణ ఉంటుందని నెట్‌ఫ్లిక్స్ గట్టిగా నమ్ముతోంది. అందుకే ఈ 'సగం కలెక్షన్ల' ఆఫర్ తెరపైకి వచ్చింది. ూశ్రీంశీ =ముగ - నిజమే అయితే అది ప్రభంజనమే! టాలీవుడ్‌లో కొత్త మార్పుకు శ్రీకారం: ఈ సరికొత్త ఒప్పందం టాలీవుడ్‌లో ఒక కొత్త ట్రెండ్‌కు దారితీసేలా కనిపిస్తోంది. ఇది నిర్మాతలకు ఒక రకమైన రిస్క్ అయినప్పటికీ, సినిమా కంటెంట్‌పై గట్టి నమ్మకం ఉంటే మాత్రం జాక్‌పాట్ కొట్టినట్లే. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద సినిమా 100 కోట్లు వసూలు చేస్తే, ఓటీటీ నుండి అదనంగా మరో 50 కోట్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఈ మోడల్ సక్సెస్ అయితే భవిష్యత్తులో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి సినిమాకు 'థియేట్రికల్ హిట్' అనేది ఓటీటీ బిజినెస్‌ను శాసించే ప్రధాన అంశంగా మారుతుంది.




'స్వయంభు' పై పెరుగుతున్న అంచనాలు: సంయుక్త మీనన్, నభా నటేష్ వంటి ముద్దుగుమ్మలు నటిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే చిత్ర యూనిట్ రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ ఎలాగూ ఆదరిస్తారు, తద్వారా ఓటీటీ రేటు కూడా పెరుగుతుందనే ధీమాతో చిత్ర యూనిట్ ఉన్నట్లు తెలుస్తోంది. మరి నిఖిల్ తన 'స్వయంభు'తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో, నెట్‌ఫ్లిక్స్‌ను ఎంత మేరకు లాభాల్లోకి నెడతాడో వేచి చూడాలి. ఇక మొత్తానికి ఈ డీల్ మాత్రం ఇండస్ట్రీలో ఒక పెద్ద సెన్సేషన్!

# అంతరిక్ష సంక్షేమం కోసం స్టార్‌గేజ్

**ఉపగ్రహాలు ఢీకొట్టకుండా అప్రమత్తం చేయనున్న వ్యవస్థ**

**వేల ఉపగ్రహాల తాజా లొకేషన్ ఉచితంగా షేరింగ్**

**కొత్తగా అందుబాటులోకి తెచ్చిన స్పేస్‌ఎక్స్**



ఇతరుల బాగు కోరే వారే మంచి మనిషి అని శతాబ్దాలుగా వింటున్నాం. ఇప్పుడీ మంచి పనిని అంతరిక్ష వేదిగా ఆచరించి చూపుతా మని ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన 'స్పేస్‌ఎక్స్' సంస్థ శనివారం ప్రకటించింది. అంతరిక్షంలో వందల కిలోమీటర్ల ఎత్తులో వేర్వేరు కక్ష్యల్లో తిరిగే కృత్రిమ ఉపగ్రహాలు హఠాత్తుగా స్థానచలనం చెందిన విపత్కర సందర్భాల్లో సమీప ఉపగ్రహాల ఆపరేటర్లను అప్రమత్తంచేసే అత్యాధునిక ఆన్‌లైన్ టూల్ 'స్టార్‌గేజ్'ను అందుబాటులోకి తెచ్చినట్లుస్పేస్‌ఎక్స్ ప్రకటించింది. దీనిని స్పేస్ సిట్యూవేషనల్ అవేర్‌నెస్ సిస్టమ్ అని కూడా పిలుస్తున్నారు.

## ఏమిటీ స్టార్‌గేజ్?

ఇదొక అప్రమత్త వ్యవస్థ. ఉపగ్రహాల ఇంధనం ఖాళీ అవడం, లేదా ఉపగ్రహం విఫలమై దిగువ కక్ష్యలోకి జారిపోవడం లేదా స్వేచ్ఛగా ఇష్టమొచ్చినట్లు తిరిగే సందర్భాల్లో అవి అంతరిక్ష బాంబుల్లా మారిపోతాయి. సమీప ఉపగ్రహాలకు ఢీకొట్టి సర్వనాశనం చేస్తాయి. తర్వాత ఇది శృంఖల చర్యలా విశృంఖలంగా జరిగి వందల ఉపగ్రహాలు ధ్వంసమయ్యే పెను ప్రమాదముంది. ఈ అంతరిక్ష ప్రమాదాన్ని మొగ్గదశలోనే తుంచేసే శక్తి ఈ స్టార్‌గేజ్‌కు ఉంది. అస్తవ్యస్తంగా కదులుతున్న ఉపగ్రహాల జాడ, లొకేషన్‌ను ఇతర ఆపరేటర్లకు ఉచితంగా స్పేస్‌ఎక్స్ అందిస్తుంది. దాంతో తమ ఉపగ్రహాలను ఆ ప్రమాదకర ఉపగ్రహం నుంచి దూరంగా తీసుకెళ్లడమో, దిగువ కక్ష్యలోకి సురక్షితంగా మార్చడమో సాధ్యమవుతుంది. దీంతో ఉపగ్రహాల యాక్సిడెంట్‌ను నివారించవచ్చు. కేవలం ఉపగ్రహాలు మాత్రమేకాకుండా హఠాత్తుగా దూసుకొచ్చిన చిన్నపాటి గ్రహశకలాల లొకేషన్‌నూ ఆపరేటర్లకు స్టార్‌గేజ్ అందిస్తుంది. అత్యంత ఖచ్చితత్వంతో కూడిన సమాచారం ఇవ్వడం స్టార్‌గేజ్ ప్రత్యేకత. అత్యాధుని సెన్సార్లు, సంక్లిష్టమైన సాఫ్ట్‌వేర్ సాయంతో పాత ఉపగ్రహాల శకలాలనూ స్టార్‌గేజ్ గుర్తించి వాటి జాడను ఆపరేటర్లకు అందజేస్తుంది. ఒకచోట పోగుబడిన శకలాల ప్రాంతాలను గుర్తించి అప్రమత్తంచేస్తుంది. ఉపగ్రహాలు ఢీకొట్టే అవకాశాలు గణనీయంగా తగ్గించి తద్వారా అంతరిక్ష చెత్త పోగుబడకుండా, ఆ ప్రాంతంలో మరో కొత్త ఉపగ్రహం వచ్చి చేరేందుకు మార్గం సుగమం చేస్తుంది. పౌర, సౌనిక, నిఘా, వాతావరణ ఉపగ్రహాల ప్రయోగాలతో దిగువ భూకక్ష్యల్లో కొత్త ఉపగ్రహాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. దీనికితోడు వేలాది ఉపగ్రహాల కూటమి స్టార్‌లింక్‌తో ఉపగ్రహాల సంఖ్య వేలాదిగా ఎక్కువైంది. ఈ తరుణంలో అంతరిక్షం సైతం ఒక రద్దీ అయిన రహదారిలో మారింది. రోడ్డుపై వాహనాలను క్రమబద్ధీకరించే ట్రాఫిక్ కానిస్టేబుల్ తరహా వ్యవస్థ తక్షణావసరమైంది. ఈ అవసరాన్ని స్టార్‌గేజ్ తీర్చనుంది.

## అదనంగా కంజంక్షన్ స్క్రీనింగ్ సర్వీస్..

ఇప్పుడున్న ఉపగ్రహాలు కొన్ని గంటల తర్వాత ఏ దిశగా ఎంత దూరం కదులుతాయి అనే వివరాలను స్టార్‌గేజ్ ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉపగ్రహాల ఆపరేటర్లకు ఉచితంగా అందివ్వనుంది. దీంతో తోటి ఉపగ్రహాలతోపాటు ఖగోళ వస్తువులు, స్పేస్ చెత్త ఎక్కడున్నాయో ఇట్టే తెల్సిపోతుంది. వీటికి అనుగు ణంగా ఆపరేటర్లు తమ భవిష్యత్ ఉ పగ్రహాల ప్రయోగాల తేదీలను సవరించుకోవ చ్చు. దీని వల్ల అత్యంత విలువైన సమయం, ప్రయోగాల ఖర్చు కలిసివస్తాయి. స్టార్‌గేజ్ అందించనున్న అత్యంత విలువైన డేటా షేరింగ్ సమాచారాన్ని నాసా, ఇతర అంతర్జాతీయ ఉపగ్రహ ఆపరేటర్లు ఎప్పట్నుంచో కోరుతుండగా ఇన్నేళ్లకు ఇది సాకారమైంది. గత ఏడాది డిసెంబర్‌లో స్టార్‌లింక్ ఉపగ్రహ కూటమికి అత్యంత సమీపంగా చైనా ఉపగ్రహం దూసుకొచ్చింది. అవి ఢీకొట్టే పెనువినాశనం సంభవించేది. దీంతో భయపడిన స్టార్‌లింక్ ఏకంగా తమ 4,400 ఉపగ్రహాలను వెనువెంటనే 480 కిలోమీటర్ల దిగువ కక్ష్యలోకి తీసుకురావాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దనే సదుద్దేశంతో ఉచితంగా ఈ సేవలను స్టార్‌లింక్ అంతర్జాతీయంగా అన్ని దేశాలకు అందుబాటులోకి తెచ్చింది. కంజంక్షన్ డేటా మెసేజెస్(సీడీఎం)లను ఎప్పటికప్పుడు స్టార్‌గేజ్ పంపనుంది. కంజంక్షన్ స్క్రీనింగ్ సర్వీస్ ద్వారా గంటల తర్వాత రావాల్సిన డేటాను కేవలం నిమిషాల్లోనే సీడీఎంల రూపంలో ఆపరేటర్లు పొందొచ్చు.

# ఇండియా టీచింగ్..వరల్డ్ లెర్నింగ్

**దేశీ ఎడ్‌టెక్ ఎక్స్‌పోర్ట్ స్టోరీ స్టార్ట్**

**థాయ్, వియత్నాం టార్గెట్**

**బెంగళూరు నుంచి బ్యాంకాక్ వరకు ఎడ్‌టెక్ దూకుడు**

**యూఏఈ నుంచి ఇండోనేసియా వరకు మన కంపెనీల హవా**

**క్యూలో అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్**

**అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 25 శాతం వరకు ఆదాయం**



దేశీ ఎడ్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా అవకాశాలను అందిపుచ్చుకునే క్రమంలో విదేశాల బాట పడుతున్నాయి. పశ్చిమాసియా, ఆగ్నేయాసియా దేశాలకు విద్యా వ్యాపారాన్ని దూకుడుగా విస్తరిస్తున్నాయి. అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్ మొదలైనవి ఈ లిస్టులో ఉన్నాయి. మన ఎడ్‌టెక్ కంపెనీలు ప్రధానంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియాపై దృష్టి పెడుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, వియత్నాం, థాయ్‌ల్యాండ్, ఇండొనేసియా, ఫిలిప్పీన్స్‌లాంటి మార్కెట్లలో విస్తరిస్తున్నాయి. ఆయా మార్కెట్లలో వినియోగదారుల ప్రొఫైల్ దాదాపు మన దేశం తరహాలోనే ఉండటం ఇందుకు కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

థాయ్, వియత్నాంలో అప్‌గ్రాడ్: టీమ్‌లీజ్ గణాంకాల ప్రకారం ఆగ్నేయాసియా, ఆఫ్రికా తదితర మార్కెట్లలో 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు 2 కోట్ల మంది పైగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాలపై మన సంస్థలు దృష్టి పెడుతున్నాయి. బెంగళూరుకు చెందిన అప్‌గ్రాడ్ సంస్థ థాయ్‌ల్యాండ్, వియత్నాంలో కార్యకలాపాలు విస్తరించింది. అలాగే యూఏఈ, మేనా ప్రాంతంలో (మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా) వర్క్‌ఫోర్స్ శిక్షణకు సంబంధించి వివిధ సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంది. నైపుణ్యాల్లో శిక్షణనిచ్చే సింప్లీలెర్న్ కంపెనీ వివిధ సంస్థలు, ప్రభుత్వాల భాగస్వామ్యాలతో అమెరికా, బ్రిటన్, పశ్చిమాసియావ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇక కిడ్స్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం అయిన బ్రైట్‌ఛాంప్స్ సంస్థ ఏకంగా 30 పైగా దేశాల్లో విస్తరించింది. యూఏఈ, సౌదీ అరేబియా, వియత్నాం మొదలైనవి వీటిలో ఉన్నాయి.

ఆకర్షణీయంగా ఆగ్నేయాసియా: వియత్నాం, థాయ్‌ల్యాండ్ లాంటి ఆగ్నేయాసియా దేశాలు వేగంగా డిజిటల్ ఎకానమీలుగా వృద్ధి చెందుతున్నాయి. దీంతో కెరియర్ పురోగతికి సంబంధించిన కోర్సులను నేర్చుకోవడంపై పెరుగుతున్న ఆసక్తిని అవకాశంగా మల్చుకోవడంపై ఎడ్‌టెక్ కంపెనీలు దృష్టి పెడుతున్నాయి. 2024--25లో అప్‌గ్రాడ్ ఆదాయంలో అంతర్జాతీయ మార్కెట్ల వాటా 20--25 శాతంగా నమోదైంది. అటు సింప్లీలెర్న్ అంతర్జాతీయ యూజర్లలో 11 శాతం మంది బ్రిటన్, పశ్చిమాసియాలో ఉన్నారు. ఇక తమ గ్లోబల్ యూజర్లలో 30 శాతం మంది ఆగ్నేయాసియా, దక్షిణాసియా వారు ఉన్నారని బ్రైట్‌ఛాంప్స్ పేర్కొంది.

అంతర్జాతీయంగా పోటీ: మన కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఎదుగుతున్నప్పటికీ అంతర్జాతీయ దిగ్గజాల నుంచి పోటీ ఎదుర్కొనాల్సి వస్తోంది. యుడెమి, ఎరుడైటస్, యుడాసిటీ, కోర్సెరాలాంటి గ్లోబల్ సంస్థలు కూడా ఈ ప్రాంతాల్లో దూకుడుగా విస్తరిస్తున్నాయి. తమకు విదేశీ మార్కెట్లలో కోర్సెరా, ఎరుడైటస్ నుంచి పోటీ ఉంటోందని అప్‌గ్రేడ్ వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో ఎమెరిటస్, కోర్సెరా, యుడాసిటీలను సింప్లీలెర్న్ ఢీకొంటోంది. మిగతా సంస్థలతో పోలిస్తే తక్కువ వ్యయాలతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా, నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశీ కంపెనీలు.. ఆయా మార్కెట్లలో పటిష్టపడేందుకు ప్రయతి?నస్తున్నాయి. లీడ్ గ్రూప్ ఈ ఏడాది 1,200 పాఠశాలలతో భాగస్వామ్యాలను లక్ష్యంగా పెట్టుకుంది.

# 'సేవా' కుటుంబం

**పిల్లలతో కలిసి సేవా కార్యక్రమాలు**

**కుటుంబ బంధాలకు సూపర్ పవర్**

**పేరెంటింగ్‌తో పాటు వాలంటీరింగ్**



కుటుంబం అంతా కలిసి పాల్గొనే సేవా కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వాన్ని చక్కగా రూపుదిద్దటమే కాకుండా, వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దుతాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, ఒక మంచి పని కోసం కుటుంబం అంతా కలిసికట్టుగా శ్రమించటం వల్ల, పిల్లలు పెరిగి పెద్దయ్యాక అవి తీపి జ్ఞాపకాలుగామిగిలిపోతాయని మనోవికాస నిపుణలు చెబుతున్నారు. ఇతరులకు సహాయం చేయడంలోని గొప్పతనం, ఔన్నత్యం 'వాలంటీరింగ్' ద్వారా పిల్లలకు అర్థం అవుతుంది. దీనివల్ల వారిలో జాలి, దయ, కరుణ, ఓర్పు, కృతజ్ఞతా భావం వంటి మంచి గుణాలు ఏర్పడతాయి. మనం చేసే చిన్న సాయమైనా ఒకరి జీవితంలో ఎంత పెద్ద మార్పును తీసుకురాగలదో పిల్లలు స్వయంగా తెలుసుకుంటారు.

## ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

తల్లిదండ్రులు పిల్లల్ని తరచూ సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవటానికి తీసుకెళ్లటం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇతరుల పట్ల ప్రేమతో మెలుగుతారు. నలుగురితో కలిసి పని చేయటం నేర్చుకుంటారు. సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలను అలవరచుకుంటారు.

## కుటుంబ బంధం బలపడుతుంది

ఇంట్లో అందరూ కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల, రోజూవారీ పనుల ఒత్తిడి లేకుండా కుటుంబ సభ్యులందరూ ఆహ్లాదకరమైన సమయాన్ని గడపవచ్చు. ఫోన్లకు, టీవీలకు లేదా ఇంటి పనులకే పరిమితం అయిపోకుండా.. ఒక మంచి లక్ష్యం కోసం అందరూ కలిసి పనిచేసినట్లవుతుంది. ఇది కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను బలపరుస్తుంది.

## ఎలాంటి సేవల్ని ఎంచుకోవాలి?

పిల్లల వయసును బట్టి, వారికి ఆసక్తి ఉన్న పనులు ఎంచుకోవడం ముఖ్యం. చిన్న పిల్లలైతే చేతులతో చేసే చిన్న చిన్న పనులను ఇష్టపడతారు, అదే కొంచెం పెద్ద పిల్లలైతే బాధ్యత తీసుకునే పనులను లేదా నాయకత్వం వహించే పనులకు చొరవ చూపుతారు. ఏమైనా, అది వారికి సరదాగా అనిపించాలి. ఆ పని తప్పక చేయాలనే ఉత్సాహం వారిలో కలగాలి. పనుల ఎంపికకు ఇవే గీటురాళ్లు. నెలకు ఒక్కసారి.. కుదరకపోతే రెండునెలలకు ఒక్కసారైనా వాలంటీరింగ్ చేసినా చాలు, అది పిల్లల జీవితాల్లో గొప్ప మార్పు తెస్తుంది.

## నివేదికలు..అధ్యయనాలు

'పాయింట్స్ ఆఫ్ లైట్' అనే స్వచ్ఛంద సంస్థ ఏటా 'ఫ్యామిలీ వాలంటీర్ డే' ని నిర్వహిస్తుంది. కుటుంబంతో కలిసి సేవ చేయడం వల్ల పిల్లల్లో సహానుభూతి పెరుగుతుందని, సామాజిక బాధ్యత అలవడుతుందని వారి అధ్యయనాలు చెబుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సర్వే ప్రకారం, స్వచ్ఛంద సేవల్లో పాల్గొనే పిల్లల్లో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు 18 నుంచి 35 శాతం వరకు తక్కువగా ఉంటున్నాయి. ఇండియానా యూనివర్సిటీ జరిపిన సర్వేలో టీనేజర్లు, బాలలు సేవా కార్యక్రమాలలో పాల్గొనటం ద్వారా సమాజం తీరును గ్రహిస్తున్నారు. సానుకూల దృక్పథాన్ని ఏర్పరచుకుంటున్నారు. చిన్నప్పటి నుండి సేవ చేసే అలవాటు ఉన్న పిల్లలు, పెద్దయ్యాక కూడా సమాజానికి సేవ చేసే అవకాశం 50 శాతం ఎక్కువగా ఉంటుందని 'కార్పొరేషన్ ఫర్ నేషనల్ అండ్ కమ్యూనిటీ సర్వీస్' గణాంకాలు చెబుతున్నాయి.












CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889